




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 30 జనవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 96
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్యమి మాసం బహుల తదియ తె.4.07, మఖ మ.2.37 వర్జ్యం రా.11.34 నుండి 1.20 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం సా.4.12 నుంచి 4.56 వరకు

# మీతో మీరే పోటీ

● ఇతరులతో కాదు ● పరీక్షా పే చర్చ కార్యక్రమంలో విద్యార్థులకు మోడీ సలహా ● రోజుకు 15 గంటలు చదవాలని ఒత్తిడి చేయడం మంచిది కాదు ● పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని తల్లిదండ్రులకు సూచన ● విద్యార్థులపై మూడు రకాల ఒత్తిడులుంటాయి ● ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని ఉపాధ్యాయులకు పిలుపు

పరీక్షల సమయంలో విద్యార్థులపై తల్లిదండ్రులు ఒత్తిడి పెంచకూడదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టును వారి విజిటింగ్ కార్డులుగా తల్లిదండ్రులు పరిగణించకూడదని పేర్కొన్నారు. వివిధ పరీక్షలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు మోదీ. విద్యార్థులు తమతో తామే పోటీ పడాలని, ఎదుటివారితో కాదని స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులు చూడాలని పిలుపునిచ్చారు.



6లో

## మూడో ప్రపంచయుద్ధం అంచున ఉన్నాం

● అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
● బైడెన్ విదేశీ విధానంపై తీవ్ర విమర్శలు

జోర్డాన్‌లోని తమ దేశ సైనిక స్థావరంపై డ్రోన్ దాడుల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోవడాన్ని అమెరికా తీవ్రంగా పరిగణించింది. వీటికి దీటుగా స్పందిస్తామని అధ్యక్షుడు జో బైడెన్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ పరిణామాలపై స్పందించిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్రరాజ్యానికి ఇదో భయంకరమైన రోజు అన్నారు.



6లో

## ఏం చేసుకుంటారో చేసుకోండి

● జగన్ మారారు..చేసిన మేలు మరిచారు ● వైసీపీ కోసం నిస్వార్థంగా పని చేస్తే ఇప్పుడు నాపైనే వ్యక్తి గత దాడులు ● ఎన్ని అవరోధాలు కల్పించినా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాటం ● ఆ పత్రికలో జగన్‌కు ఎంత భాగస్వామ్యం ఉందో నాకూ అంతే ఉంది ● ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



2లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



● దూసుకుపోయిన స్టాక్ మార్కెట్లు
● 1,241 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
● మార్కెట్లను ముందుండి నడిపించిన రిలయన్స్, ● 385 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

5లో

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● బీసీలకు మంత్రివర్గంలో 50% వాటా కల్పించాలి
● డిప్యూటీ సీఎంతో పాటు 5గురికి మంత్రి పదవులు ఇవ్వాలి



3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బడ్జెట్‌పై భారీ కసరత్తు

ఫిబ్రవరి రెండో వారంలో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు?




కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో బడ్జెట్ ను పెట్టనున్నది. ఆ దిశగానే భారీ స్థాయిలో ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలకు సంబంధించి పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నది. ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖలను అంచనాలను పంపించాల్సిందిగా ఆదేశించారు. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్ని శాఖల మంత్రులతో మరియు ఆయా శాఖల అధిపతులతో వరరుస సమావేశం నిర్వహిస్తున్నారు.

## ఐఆర్ఆర్ కేసులో బాబుకు ఊరట



2లో

● సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ
● హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం

## టీటీడీ వార్షిక బడ్జెట్ 5141.75 కోట్లు




2లో

తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్‌కు పాలకమండలి సోమవారం ఆమోదం తెలిపింది. రూ. 5141.75 కోట్లతో 2024-25 సంవత్సరానికి వార్షిక బడ్జెట్ రూపొందించారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో సభ్యులు వార్షిక బడ్జెట్ కు ఆమోదం తెలిపారు.

## అంతా ఇంతే!




అప్పటివరకు ఎవరుంటారో లేదోనని భయమేమో

## అందరికీ ఆరోగ్యమే లక్ష్యం

● డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు అనివార్యం ● ఆరోగ్య శ్రీ బిల్లుల చెల్లింపులు వేగవంతం ● బీబీ నగర్ ఎయిమ్స్ పూర్తి సేవలందించేలా దృష్టి ● వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ఒక యూనిక్ నంబర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించే వీలుంటుందని అన్నారు.



3లో

## వైసీపీ గేమ్ ఓవర్



2లో

● టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ! ● జగన్ పాలనా బాధితులంతా నాకు స్టార్ క్యాంపెయినర్లు ● సామాజిక న్యాయం అంటాడు.. జగన్ రెడ్డి తన సామంతులతో పాలన చేస్తాడు ● రాజమహేంద్ర వరం 'రా కదలి రా' సభలో చంద్రబాబు నాయుడు

## విపక్షాల కూటమి అప్పుడే విచ్ఛిన్నం

● కాంగ్రెస్ హయాంలో అన్నీ కుంభకోణాలే
● బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోదు
● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

విపక్షాలు పెట్టుకున్న ఇండియా కూటమి అప్పుడే విచ్ఛిన్నం అవుతోందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నాడు శక్తి వందన్ వర్క్ షాప్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మహిళా రుణాలు, ముద్రా యోజన లోన్లపై అవగాహన కల్పించారు.



3లో

# టీటీడీ వార్షిక బడ్జెట్ 2024- 25కు పాలకమండలి ఆమోదం

తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్ కు పాలకమండలి సోమవారం ఆమోదం తెలిపింది. రూ. 5141.75 కోట్లతో 2024-25 సంవత్సరానికి వార్షిక బడ్జెట్ రూపొందించారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో సభ్యులు వార్షిక బడ్జెట్ కు ఆమోదం తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం, బ్రేక్ దర్శనాల ద్వారా 338 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని టీటీడీ అంచనా వేసింది.

సాధారణంగా టీటీడీ వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి లేదా మార్చి నెలలో ఆమోదిస్తుంటారు. అయితే ఈసారి జనవరిలోనే వార్షిక బడ్జెట్‌ను టీటీడీ పాలకమండలి ఆమోదించింది. త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావొచ్చన్న అంచనాలతో ముందుగానే వార్షిక బడ్జెట్‌ను రూపొందించారు.

టీటీడీ వార్షిక బడ్జెట్ ఆదాయం అంచనాలు
హుండీ ఆదాయం రూ.1611 కోట్లుగా అంచనా
వివిధ బ్యాంకుల్లో డిపాజిట్ల ద్వారా రూ.1167 కోట్ల వడ్డీ రాబడి
ఇతర పెట్టుబడిల ద్వారా రూ.129 కోట్లు ఆదాయం
ప్రత్యేక ప్రవేశ దర్శనం, బ్రేక్ దర్శనాల ద్వారా రూ.338 కోట్లు ఆదాయం

టీటీడీ వార్షిక బడ్జెట్ కేటాయింపులు
ఉద్యోగుల జీతభత్యాలకు రూ.1733 కోట్లు
నిత్యవసరాలు కొనుగోళ్లకు రూ.751 కోట్ల కార్పస్ ఫండ్
ఇతర పెట్టుబడులకు రూ.750 కోట్లు
ఇంజనీరింగ్ పనులకు రూ.350 కోట్లు
శ్రీనివాస సేతు పై ఓవర్ కు రూ. 53 కోట్లు
స్విమ్స్ ఆస్పత్రి అభివృద్ధి పనులకు రూ.60 కోట్లు
ఇంజనీరింగ్ మెయిన్టెనెన్స్ పనులకు రూ.190 కోట్లు

# వైసీపీ గేమ్ ఓవర్

● టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ! ● జగన్ పాలనా బాధితులంతా నాకు స్టార్ క్యాంపెయినర్లు ● సామాజిక న్యాయం అంటాడు.. జగన్ రెడ్డి తన సామంతులతో పాలన చేస్తాడు ● అమర్నాథ్‌ను చంపిన వాళ్లు బయట తిరగడమే సామాజిక న్యాయమా ● కోడికత్తి శ్రీను జైల్లో.. బాబాయి హంతకులు బయట ఉండడమే సామాజిక న్యాయమా ● ఓటు అనే వజ్రాయుధంతో కలియుగ భస్మాసురుడిని తరిమికొట్టండి ● రాజమహేంద్ర వరం 'రా కదలి రా' సభలో చంద్రబాబు నాయుడు



రాజమహేంద్రవరం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ గేమ్ ఓవర్..టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ పాలనలో నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు అని ఆయన ప్రకటించారు. జగన్ సామాజిక న్యాయం అంటాడు. మళ్లీ రాష్ట్రం అంతా తన వర్గానికి చెందిన సామంతులతో పాలన చేస్తాడని ముఖ్యమంత్రిపై చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. 10వ తరగతి విద్యార్థి బిసి బిడ్డ అమర్నాథ్ ను చంపిన వాళ్లు బయట తిరగడమే సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. కోడికత్తి శ్రీను జైల్లో బాబాయి హంతకులు బయట ఉండడమే సామాజిక న్యాయమా అని జగన్ ను ప్రశ్నించారు. రాజమండ్ర రూరల్ లో జరిగిన రా కదలి రా సభలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై చంద్రబాబు మండి పడ్డారు. పలు ప్రశ్నలతో జగన్ ను నిలదీశారు. ఈ రోజు రాజమండ్ర రంకేసింది. రాజమహేంద్రవరం దద్దరిల్లింది. త్వరలో మంచిరోజులు వస్తాయి . టీడీపీ-జనసేన గెలుపును ఎవరూ ఆపలేరు. రాజమండ్రికి రాజమహేంద్రవరం అని పేరు పెట్టింది నేనే. కందుకూరి వీరేశలింగం ఈ గడ్డపై నుంచే సంస్కరణలు ప్రారంభించారు. సైకో జగన్ రెడ్డి నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. ఆనాడు నేను దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధి చేశాను. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉందంటే అందుకు తెలుగుదేశం పార్టీ వేసిన పునాదులే కారణం. నేనిచ్చిన ఐటీ ఆయుధంతో తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా బ్రహ్మాండంగా స్థిరపడ్డారు. ఈ వైసీపీ పేటీఎం బ్యాచ్ కు ఏమైనా అనుమానం ఉంటే మీ పిల్లలను అడగండి. వారు కూడా నా లబ్ధిదారులే అని చంద్రబాబు అన్నారు.

**సైకో రెడ్డిని తరిమికొట్టండి :** రాష్ట్రంలో సైకో పాలన జరుగుతోంది. మానసిక రోగి రాష్ట్రాన్ని పాలించడం బాధాకరం. ఈ ముఖ్యమంత్రి విశాఖలో మీటింగ్ పెట్టాడు. రాజకీయ విమర్శలకు నేను బాధపడను. కానీ నాది, పవన్ ది ఫోటో పెట్టి బూటు కాలితో తన్నించాడు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని ఏమనాలి? ఇలాంటి చర్యలను నాగరిక ప్రపంచం అనుమతిస్తుందా? ప్రజల కోసమే మిమ్మల్ని భరిస్తున్నాం. మీ సంగతి తేల్చడం....నాకు ఒక్క నిమిషం పని. దుర్మార్గుడి చేతి నుంచి ప్రజలను కాపాడాలనే నేను తపిస్తున్నానన్నారు.

ఆడబిడ్డల జోలికొస్తే తోలు తీస్తా: నిన్ననే మాచర్లలో దుర్గారావు అనే వ్యక్తిని పోలీసులు వేధించారు.కొట్టారు. పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారు. ఆ బాధలు తాళలేక అతను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సైకో పాలనలో బలవంతపు మరణాలు లెక్కలేనన్ని జరిగాయి. ఉన్మాది పాలనలో అందరం బాధితులమే. నీ దగ్గర అధికారం ఉందని తప్పుడు కేసులు పెట్టించి వేధిస్తున్నావ్. ఇలాంటి వారిని చాలామందిని చూశాను. కాలగర్భంలో కలిసిపోవడం గ్యారంటీ. జగన్ పెద్ద సైకో అయితే మాచర్ల ఎమ్మెల్యే చిన్న సైకో. అనంతపురంలో ఒక మహిళను వైసీపీ నేత నటరాజ్ కోరిక తీర్చమని వేధించాడు. అందుకు ఒప్పుకోలేదని నడిరోడ్డుపై కొట్టాడు. మరో వైసీపీ నేతల సంక్షేమ పథకాలు ఇవ్వమంటే..పడుకుంటావా అని అడిగాడు. ఆంబోతుల మాదిరిగా వైసీపీ నేతలు ఊరిమీద పడ్డారు. నా ఆడబిడ్డల జోలికొస్తే ఖబద్దార్ జగన్ రెడ్డీ అని హెచ్చరించారు.

ఆంబోతు రాంబాబూ..నీకు కళ్లెం వేస్తా: కన్నా లక్ష్మీ నారాయణ సత్తెనపల్లి నియోజకవర్గానికి పోతే ఆంబోతు రాంబాబు ఆయనపై దాడ చేశాడు. ఆంబోతూ నీకు కళ్లెం వేస్తా. వదలిపెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తా. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోం. అవినీతి డబ్బుతో, అధికార మదంతో ప్రవర్తిస్తే తగిన శాస్తి చేస్తాను. వదిలిపెట్టను ఎవర్నీ. ఖబద్దార్ జాగ్రత్తగా ఉండు అని అన్నారు.

**తెలుగుదేశం గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ :** వైసీపీలో తిరుగుబాటు మొదలైంది. ఆ పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కూడా నేతలు భయపడి పారిపోతున్నారు. 68 మందిని తీసేశారు. అందులో 29 మందికి సీట్లు గల్లంతు. బదిలీలు చేసేస్తున్నారు నేతలను. నా రాజకీయ జీవితంలో నేతల బదిలీ ఎప్పుడూ చూడలేదు. ఒక ఊరి చెత్త ఇంకో ఊరిలో వేస్తే బంగారం అవుతుందా ? 49 మంది బడుగు, బలహీన వర్గాల నేతలను, 11 మంది దళితులు, నలుగురు బీసీలను దూరం పెట్టారు. మీ సీటుకో దండమని నలుగురు ఎంపీలు పారిపోయారు. మనం గేట్లు ఓపెన్ చేస్తే వైసీపీ ఖాళీ. ఇద్దరు ఎమ్మెల్యేలు రాజనామా చేశారు. తానేటి వనిత, చెల్లని వేణుగోపాల్ , ఆదిమూలపు, మేరుగ, గుమ్మనూరు, జోగి, ఉష్రశీ చరణ్ సహా 10మంది మంత్రులు అవుటయ్యారు. గేమ్ ఈజ్ ఓవర్ తమ్ముళ్లూ. గుడివాడ 10 మంది మంత్రులు అవుట్. గేమ్ ఈజ్ ఓవర్. టీడీపీ- జనసేన పొత్తు అనగానే ప్యాంటులు తడిచాయి. డైపర్లు వేసుకుని తిరుగుతున్నారు. రేపో, ఎల్లుండో వైసీపీ వెంటిలేటర్ పైకి వెళ్లబోతోంది. నో డౌట్.

దళితులు సైకో జగన్ రెడ్డి ఎదుట నిలబడకూడదంట. మాట్లాడకూడదంట. నాలుగున్నరేళ్లలో దళితులపై 6 వేల దాడులు చేశారు. 188 మందిని పొట్టన పెట్టుకున్నారు. మాస్క్ అడిగిన సుధాకర్ ను చంపేశారు. కోత్తి కొత్తి శ్రీను జైల్లో మగ్గుతున్నాడు. బాబాయ్ ని చంపిన అవినాష్ దర్జాగా బయట తిరుగుతున్నాడు. ఊరికో దళితుడిని బలిచేశావ్.. సామాజిక న్యాయం గురించి మాట్లాడే జగన్ రెడ్డి సామంత రాజులతో పాలన చేస్తున్నాడు. రాష్ట్రమంతా వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి , పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిదే పెత్తనం.

**ఎన్నికలకు ముందే వైసీపీ ఓడిపోయింది :** వైసీపీ ఎమ్మెల్యే ఆదిమూలంకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా ఎంపీ ఇస్తామన్నారు. ఎందుకో చెప్పమంటే నీ గ్రాఫ్ బాలేదు. అందుకే ఎంపీగా వెళ్ళమన్నాడు ముఖ్యమంత్రి. ఒక దళితుడునైన తనకు సీటు రాకపోవడానికి మంత్రి పెద్దిరెడ్డి కారణమని డైరెక్టుగానే ఆదిమూలం ముఖ్యమంత్రికి చెప్పాడు. అయినా న్యాయం జరగలేదు. పెద్దిరెడ్డి ఏది దొరికితే అది తినేసే రకం అతనిపై చర్యలు తీసుకోగలవా జగన్ రెడ్డీ? పెద్దిరెడ్డికి ఒక న్యాయం ...ఆదిమూలంకు ఒక న్యాయమా? కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్యేకు సర్వేలో వ్యతిరేకత వచ్చిందని ముఖ్యమంత్రి చెబితే అతను ఖరాఖండీగా చెప్పేశాడు. నేను నిత్యం ప్రజల్లోనే ఉన్నాను. మర్డర్లు చేయలేదు. చేసినవారికి సపోర్ట్ చేయలేదన్నాడు. రాష్ట్రంలో అవినీతి కేంద్రీకృతమైందని దేశమంతా చెప్పుకుంటున్నారని ఆ ఎమ్మెల్యే సీఎం మొహానే చెప్పి బయటకు వచ్చేశాడు. ఎన్నికలకు ముందే వైసీపీ ఓడిపోయింది. రాష్ట్రాన్ని కాపాడుకోవడడం మనందరి బాధ్యత.నిన్న ఒక్కరోజే నాలుగు సంఘటనలు. ఒక ఆడబిడ్డకు రక్షణ లేదు. ఒక ఎస్సీ నేతకు న్యాయం జరగలేదు. ఒక స్త్రీపై దాడి చేస్తే అడిగే నాథుడు లేడు. రా కదిలిరా పిలుపునిచ్చా.

## నాది విజన్ అయితే జగన్‌ది పాయిజన్



పొన్నూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో పొన్నూరు ప్రజలు తమ పౌరుషాన్ని చూపించాలని, టీడీపీని తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. పిల్లలు, తెలుగుజాతి భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రజలపై ఉందన్నారు. పల్నాడు జిల్లా పొన్నూరులో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జగన్ మార్క్ అంటూ కొత్త నాటకాలకు సీఎం తెరలేపారు. విద్యుత్ బిల్లులు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచడం, రాష్ట్రంలో 24 శాతం నిరుద్యోగం, రివర్స్ నిర్ణయాలతో రివర్స్ పాలన.. ఇదీ సీఎం జగన్ మార్క్. గంజాయి సరఫరాలో ఏపీని నంబర్ వన్ చేశారు. ఈ ఘనతా ఆయనకే దక్కుతుంది. డ్వాక్రా మహిళలతో పొదుపు చేయించడం, పేద పిల్లల కోసం విదేశీ విద్య అందించడం, దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం, రైతు బిడ్డలను లక్షాధికారులను చేయడం తెలుగుదేశం పార్టీ మార్క్. నాది విజన్ అయితే జగన్‌ది పాయిజన్.

**టీడీపీ తోనే అమరావతికి పూర్వ వైభవం**

అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి అయిఉంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందేది. దేశంలోని టాప్-10 వర్సిటీలు, స్కూళ్లు రాష్ట్రానికి తీసుకురావాలని అనుకున్నాం. అమరావతి రాజధానిని జగన్ నాశనం చేశారు. టీడీపీ కట్టిన ఇళ్లకు మాత్రం వైసీపీ రంగులు వేసుకున్నారు. అమరావతికి పూర్వ వైభవం కేవలం తెదేపాతోనే సాధ్యపడుతుంది. యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించడమే నా లక్ష్యం.

## వైసీపీ ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ వాయిదా



అమరావతి: వైకాపా ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ వాయిదా వేసింది. శాసనసభ సభ్యత్వం ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలంటూ అసెంబ్లీ స్పీకర్ జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, ఆనం రామనారాయణ, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మండలి ఛైర్మన్ జారీ చేసిన నోటీసులను ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. వీటిపై సోమవారం వాదనలు కొనసాగాయి. ధర్మాసనం స్పందిస్తూ.. ఈ దశలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు ఆనం రాంనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిలు, ఎమ్మెల్సీ రామచంద్రయ్య ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తమ అనర్హత విచారణ నోటీసులు రద్దు చేయాలని కోర్టును కోరారు. రెబల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల లంచ్ మోషన్ పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. తమ వాదన వినడానికి సైతం సమయం ఇవ్వలేదని, ఉద్దేశపూర్వకంగా నోటీసులు ఇచ్చారని వారు కోర్టుకు తెలిపారు. దాంతో నోటీసులు ఇవ్వడం సహజ న్యాయసూత్రానికి విరుద్ధమని రెబల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తరఫు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు.

**స్పీకర్ తమ్మినేనిని కలిసిన రెబల్ ఎమ్మెల్యేలు**

కాగా, వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు ఆనం రాంనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి సోమవారం స్పీకర్ తమ్మినేని సీతారాంను కలిశారు. తాము ఇది వరకే లేఖలో రాసిన విధంగా 4 వారాల సమయం కోరినట్లు ఎమ్మెల్యేలు తెలిపారు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం తాము కోరిన వెసులుబాటు కల్పించాలని స్పీకర్ కు విన్నవించినట్లు చెప్పారు. తాము పార్టీ నియమాలు ఉల్లంఘించినట్లు వైసీపీ చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపాల్సిందిగా సభాపతిని, అసెంబ్లీ కార్యదర్శిని కోరామని అన్నారు. సీఎం జగన్ ఒత్తిడి మేరకే స్పీకర్ పని చేస్తున్నారని వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చినా రశీదు అడిగితే మాత్రం ఇవ్వలేదని వైసీపీ సీనియర్ ఎమ్మెల్యే ఆనం రాంనారాయణరెడ్డి ఆరోపించారు. స్పీకర్ తీరు చూస్తుంటే చట్టాలపై గౌరవం పోతోందని మండిపడ్డారు. రాజ్యసభ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కావాలనే తమపై అనర్హత వేటు వేయాలని ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలపై ఉన్న గౌరవంతోనే ఆయన్ను కలిసి సమయం కావాలని నేరుగా కోరామని, కానీ ఆయన దీనికి అంగీకరించకపోవడం వల్ల ఇప్పుడు కోర్టును ఆశ్రయించక తప్పదన్నారు. కోర్టులు, ప్రజా కోర్టుల్లోనే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఏం చేసుకుంటారో చేసుకోండి



● జగన్ మారారు..చేసిన మేలు మరిచారు ● వైసీపీ కోసం నిస్వార్థంగా పని చేస్తే ఇప్పుడు నా పైనే వ్యక్తి గత దాడులు ● ఎన్ని అవరోధాలు కల్పించినా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాటం ● ఆ పత్రికలో జగన్‌కు ఎంత భాగస్వామ్యం ఉందో నాకూ అంతే ఉంది ● ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల

కడప నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పూర్తిగా మారిపోయారని ఏపీసీసీ అధ్యక్షురాలు, ఆయన సోదరి వైఎస్ షర్మిల ఆరోపించారు. వైసీపీ కోసం నిస్వార్థంగా పని చేస్తే ఇప్పుడు తనపైనే వ్యక్తిగత దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడపలో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. తనకు ఎప్పుడూ పదవీ కాంక్ష లేదని, ఎన్ని అవరోధాలు కల్పించినా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాటం సాగిస్తానని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా తన మార్క్ రాజకీయం, సంక్షేమ పాలన అందించారు. అదిప్పుడు జగనన్న పాలనలో ఎక్కడ ఉంది. వైసీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు 3,200 కి.మీ పాదయాత్ర చేశా. అలాంటిది ఇప్పుడు నాపైన మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. రోజుకొకరితో నాపై వ్యక్తిగతంగా దూషణలు చేయిస్తున్నారు. ప్రణబ్ ముఖర్జీతో నా భర్త అనిల్ కలిసి రాజకీయం చేశారని మాట్లాడుతున్నారు. జగన్‌ను జైల్లో పెట్టి నేను ముఖ్యమంత్రి కావాలని బ్రదర్ అనిల్ కోరినట్లు విష ప్రచారం చేస్తున్నారు. అదంతా అబద్ధం. సోనియా గాంధీ దగ్గరికి అనిల్.. భారతి రెడ్డితో కలిసే వెళ్లేవారు. వైసీపీ నేతలకు దమ్ముంటే ప్రణబ్ ముఖర్జీ కుమారుడిని అడిగి తెలుసుకోండి. జగన్ పత్రికలో నా పైన వ్యక్తిగతంగా వార్తలు రాయిస్తున్నారు. ఆ పత్రికలో జగన్‌కు ఎంత భాగస్వామ్యం ఉందో నాకూ అంతే ఉంది. ఆ విషయం మరిచి ఆ పత్రిక ఇష్టానుసారం వార్తలు రాస్తోంది. వైసీపీ నాయకులు ఏం రాసినా, ఏం చేసినా భయపడే ప్రసక్తే లేదు. ఏం చేసుకుంటారో చేసుకోండని షర్మిల తీవ్రంగా మండిపడ్డారు.

# చంద్రబాబు బెయిల్ తిరస్కరించాలన్న పిటిషన్ కొట్టివేత

● సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ ● ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇచ్చిన హైకోర్టు ● హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం ● చంద్రబాబుకు నోటీసులు ఇచ్చేందుకు కూడా సుప్రీం నిరాకరణ



న్యూ ఢిల్లీ , సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను విచారించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఏపీ ప్రభుత్వ పిటిషన్ ను తిరస్కరించింది. ఇదే కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకు కూడా వర్తిస్తాయని ధర్మాసనం స్పష్టం చేసింది. 2022లో ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలయిందని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసులోని ఇతర నిందితులంతా ముందస్తు బెయిల్ పై ఉన్నారని, చంద్రబాబు బెయిల్ మాత్రమే రద్దు చేయాలని ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించింది. ఒకే ఎఫ్ఐఆర్ లో ఉన్న నిందితులంతా బెయిల్ పై ఉన్నప్పుడు అవే నిబంధనలు చంద్రబాబుకు కూడా వర్తిస్తాయని తెలిపింది. చంద్రబాబుకు నోటీసులు ఇవ్వడానికి కూడా సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసులో కూడా 17ఏ నిబంధన వర్తిస్తే ఏం చేస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, సెక్షన్ 420 కింద కూడా దర్యాప్తు జరుగుతుందని సుప్రీంకోర్టుకు ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. పలు ఐపీసీ సెక్షన్లు కూడా దీనికి ఉన్నాయని చెప్పారు. దీనిపై సుప్రీంకోర్టు స్పందిస్తూ... ఈ కేసుకు సెక్షన్ 420 ఎలా వర్తిస్తుందని ప్రశ్నించింది. ప్రస్తుత దశలో ఈ కేసులో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వ పిటిషన్ ను తోసివుచ్చింది. చంద్రబాబుపై సుప్రీంకోర్టులో ఉన్న కేసుల వివరాలన్నింటినీ సుప్రీంకోర్టు తీసుకుంది. చంద్రబాబు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా పలు ధర్మాసనాల ముందు ఉన్న చంద్రబాబు కేసుల వివరాలను సుప్రీంకోర్టుకు అందించారు.

# మహిళల జీవన పరిస్థితులు మార్చడమే లక్ష్యం



విజయనగరం(చీపురుపల్లి), సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని మహిళల జీవన స్థితిగతులు మార్చేందుకు, వారి ఆరోగ్య సంరక్షణ, వారి పిల్లల విద్యకోసమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మహిళలకు తమ కుటుంబాల్లో గౌరవం పెంచేందుకే ప్రతి పథకాన్ని మహిళల పేరుతో అందించేలా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చినమాట నిలబెట్టుకుంటూ వై.ఎస్.ఆర్.ఆసరా కార్యక్రమం ద్వారా స్వయంశక్తి మహిళలకు రుణమాఫీ కోసం నిధులు నాలుగు విడతల్లో విడుదల చేయడం జరిగిందన్నారు. చీపురుపల్లి మండల స్థాయిలో వై.ఎస్.ఆర్.ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమం స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ మైదానంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ తొలుత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ ఎటువంటి అవినీతికి, రాజకీయ పక్షపాతానికి తావులేకుండా అందిస్తున్నామని పేర్కొన్నారు. చీపురుపల్లిలో త్వరలోనే వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నామని, ఈ ఆసుపత్రి ఏర్పాటుతో యీ ప్రాంత వాసులు ప్రతి వైద్య అవసరం కోసం విజయనగరం వెళ్లాల్సిన అవసరం వుండదన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, వారిలో మనోధైర్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు, గర్భిణీలు బాలింతలకు సంపూర్ణ పోషణ వంటి కార్యక్రమాలు చేస్తోందన్నారు. వారి భద్రతకోసం దిశ వంటి కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. మహిళలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయం సంపాదించేలా చేయూత వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం సహాయ పడుతోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలన్నీ మహిళలకు సక్రమంగా చేరేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషిచేస్తోందన్నారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాలుగా అమలు చేస్తామని చెప్పిన హామీలన్నీ అమలు చేశామని, మహిళలు స్వశక్తితో ఆర్థికంగా స్వయంశక్తి మంతులుగా నిలిచేలా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దేనని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆనందంగా ఉందన్నారు. ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకే అందించడం ద్వారా ఎలాంటి అవినీతికి, ఆశ్రీత పక్షపాతానికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్న ప్రభుత్వం ఇదొక్కటేనని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో చీపురుపల్లిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని, వంద పడకల ఆసుపత్రి కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా చీపురుపల్లి మండలంలోని 14,727 మంది స్వయంశక్తి సంఘాల మహిళలకు రూ.11.54 కోట్ల వై.ఎస్.ఆర్.ఆసరా మొత్తాలకు సంబంధించిన చెక్కును మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులు, ఉత్పత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేయగా మంత్రి, జిల్లా కలెక్టర్, జెడ్పీ ఛైర్మన్, ఎంపి తదితరులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి. రఘురాజు, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి, ఆర్.డి.ఓ. బి.శాంతి, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఎంపిపి ఇప్పిలి వెంకటనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

**విలేజ్ హెల్త్ క్లినిక్, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించిన మంత్రి**

చీపురుపల్లిలో రూ.20.80 లక్షలతో నూతనంగా నిర్మించిన వై.ఎస్.ఆర్. విలేజ్ హెల్త్ క్లినిక్ను మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్ర భవనాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీకి చెందిన 41 మంది ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలను కూడా మంత్రి పంపిణీ చేశారు.



## పద్మ విభూషణ్ వెంకయ్యనాయుడికి కంభంపాటి రామమోహన్ అభినందన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: దేశంలోనే అత్యున్నత రెండో పురస్కారం పద్మవిభూషణ్ పొందిన ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడిని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి కంభంపాటి రామమోహన రావు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నివాసానికెళ్లి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.. వెంకయ్యనాయుడికి దక్కిన ఈ అరుదైన గౌరవం ప్రతి తెలుగువాడికి దక్కిన గౌరవంగా కంభంపాటి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం నాయకుడు, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదగడం అసమాన్యం అన్నారు. ఎంపీగా, కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్ గా వెంకయ్య నాయుడు సేవలను ప్రస్తుతించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా, పట్టణాభివృద్ధి శాఖమంత్రిగా గ్రామాల్లో, పట్టణాల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి పాటుబడ్డారని కొనియాడారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయంలో రాష్ట్రపతి మినహా అనేక హోదాల్లో పనిచేసిన వెంకయ్యనాయుడు సమకాలీన రాజకీయ నేతలకు స్ఫూర్తిప్రదాత అన్నారు.

## మాజీ పిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి మృతి ముఖ్యమంత్రి సంతాపం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మాజీ పీసీసీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు.ఎంపీగా, ఎమ్మెల్యే గా, ఎమ్మెల్సీ గా ప్రజలకు ఆయన అనేక సేవలందించారని పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షులుగా, మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.ఆయన అనుభవాలు మాకు మార్గదర్శకంగా ఉండేవని,ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు.ఈ సందర్భంగా ఆయన నర్సారెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## అగ్రికల్చర్ యూనివర్సిటీని కాపాడుదాం

- విశ్వవిద్యాలయాల బలోపేతానికి, స్వతంత్రతకు, ఆస్తులు పరిరక్షణకు ఉద్యమ పథం
- భాగస్వాములై కదలడం చారిత్రక కర్తవ్యమని గుర్తించడం అవసరం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : విశ్వ విద్యాలయాల స్వతంత్రతను కాపాడేందుకు విద్యార్థులు,పౌర ప్రజాస్వామిక వాదులు,మేధావులు, జర్నలిస్టులు,లాయర్లు ఉద్యమించాలని తెలంగాణ ఉద్యమ జేఏసీ నేత సిహెచ్ రమణ చారి పేర్కొన్నారు. రాజేంద్ర నగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ భూమిపై ఇటీవల విడుదల చేసిన జీ.వో. 55 ను తక్షణం ఉపసంహరించు కునేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు చాలా యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ ల నియామకాలు పూర్తి కాలేదని,యూనివర్సిటీలు అన్నింటిలో రెగ్యులర్ స్టాఫ్ కొరత ఉందని,కాంట్రాక్ట్ అధ్యాపకులు, తాత్కాలిక నియామకాలతో సరైన బోధనా సిబ్బంది లేక బోధన కుంటుపడుతుందన్నారు. కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేస్తామన్న ఎన్నికల వాగ్దానం ఎండమావిగా మారింది. ప్రయోగశాలలు, బోధనేతర సిబ్బంది, మౌలిక వసతులు, వనరులు లేక ఉన్నతవిద్యారంగం కుంటుపడుతుంది.యూనివర్సిటీలకు ప్రాధాన్యతనిచ్చి నిధులు ఇచ్చి అభివృద్ధికి కృషి చేయాలి. అన్ని వసతులు సమకూర్చి, విద్యార్థులను ఉన్నత శ్రేణి విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది. అరకొర వసతులతో, పాలకుల ( వైస్ ఛాన్సలర్) నియామకాలు జరగక నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఇది చాలదన్నట్లు యూనివర్సిటీ లకు కేటాయించిన భూములు దురాక్రమణలతో అన్యాక్రాంతం అయినవి,ఇంకా అవుతనే ఉన్నాయి. యూనివర్సిటీ లలో ఉండాల్సిన ప్రశాంత వాతావరణం దెబ్బతింటుంది అని పేర్కొన్నారు.

ప్రస్తుత హైకోర్టుకు పార్కింగ్ సమస్య ఉన్నదని,దీనికి పరిష్కారం గా వంద ఎకరాల అగ్రికల్చర్ యూనివర్సిటీ స్థలాన్ని కొత్త హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ జీ.వో. 55 విడుదల చేసిందని , ఇదేమిటి? అంటే గత ప్రభుత్వమే కేటాయించినదని చెప్పడం విడ్డూరంగా తోస్తున్నదన్నారు.గత ప్రభుత్వ విధానాలన్నింటినీ వ్యతిరేకిస్తూ, ఈ విషయంలో మాత్రం సానుకూలత ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ భూములను, పరిశోధనా కేంద్రంగా ఉపయోగించ వలసిన అగ్రికల్చర్ యూనివర్సిటీ పాలకమండలి దీనిని ఎలా ఆమోదిస్తుందన్నది? అసలు ప్రశ్న? యూనివర్సిటీ విద్యార్థులు తమ యూనివర్సిటీ భూమిని హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం పై నిరసనలు చేస్తున్నారు.ఇది కేవలం ఆ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య మాత్రమే కాదు. ప్రస్తుత సమస్య ఉన్నత విద్యారంగ భవిష్యత్తుకు సంబంధించినది. ఇది విద్యార్థులు రాజకీయాలకు అతీతంగా ఒక్కటై ఉద్యమించి, పరిష్కరించుకోవాల్సిన సమస్య. ప్రభుత్వాన్ని నిలదీసి ప్రశ్నించి, భూమి అక్రమ కేటాయింపు రద్దుకై ఉద్యమించడం బాధ్యత కూడా.ఇంకా చెప్పాలంటే యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాలు, ఎన్నికలు నిర్వహించక పోవటం వలన విద్యారంగ సమస్యలు మరింత జటిలంగా మారుతున్నాయి.విద్యార్థులకు మద్దతుగా యూనివర్శిటీ అధ్యాపకులు విద్యార్థులకు అండగా నిలబడి పోరాడాలి. బుద్ధిజీవులు మౌనం వీడి విశ్వవిద్యాలయాల బలోపేతానికి, స్వతంత్రతకు, ఆస్తులు పరిరక్షణకు జరుగుతున్న ఉద్యమంలో భాగస్వాములై కదలడం చారిత్రక కర్తవ్యమని గుర్తించడం అవసరం అని అన్నారు.

# నంబర్ గేమ్‌పై ఉత్కంఠ





### కాక రేపనున్న రాజ్యసభ ఎన్నికలు

- కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్
- ఒక్క ఓటు దూరంలో కేసీఆర్ పార్టీ
- రెండు స్థానాలపై పాలక పక్షం కన్ను

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఫిబ్రవరిలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపై తెలంగాణ రాష్ట్రంలో సర్వత్ర ఆసక్తి నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయ సమీకరణలు సమూలంగా మారిపోయాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రాజ్యసభ సభ్యుల ఎన్నిక మరియు శాసనమండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి తరచుగా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి పార్టీల మధ్య హోరాహోరీ పోరాటం నెలకొనే పరిస్థితులు గోచరిస్తున్నాయి. ఫిబ్రవరిలో రాష్ట్రంలోని మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ,మాజీ సీఎం కేసీఆర్ రాజకీయ సమర్థతకు రాజ్యసభ ఎన్నికలు పరీక్షగా మారనున్నాయి. వచ్చే లోక్ సభ ఎన్నికల కోసం మూడు ప్రధాన పార్టీలు సిద్దం అవుతున్నాయి. ఈ సమయం లోనే రాజ్యసభ ఎన్నికలు వచ్చాయి. మూడు రాజ్యసభ స్థానాలకు జరిగే ఎన్నికల్లో నెంబర్ గేమ్ ఖాయంగా కనిపిస్తోంది. ఎంపీ ఎన్నికల వేళ ప్రత్యర్థి పార్టీలను ఆత్మరక్షణ లోకి నెట్టే వ్యూహాలు తెర మీదకు వస్తున్నాయి. దీంతో, ఈ సీట్లు ఎవరికి దక్కుతాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్ రాజ్యసభ ఎన్నికల వేళ ఏం చేయబోతున్నారు? అనేది అత్యంత ఆసక్తికరంగా మారింది.తెలంగాణ నుంచి ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్న వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్ ,జోగినపల్లి సంతోష్ పదవీ కాలం ముగియనుంది. దీంతో, వీరు ఖాళీ చేసే స్థానాల్లో కొత్త అభ్యర్దుల కోసం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో పార్టీల సంఖ్య బలం ఆధారంగా చూస్తే ఏకగ్రీవానికి అవకాశం కనిపించటం లేదు. పోటీ అనివార్యంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం కీలకంగా మారనున్నాయి. ముగ్గురు అభ్యర్దులకు జరిగే ఎన్నిక కావటంతో ఒక్కో అభ్యర్ది విజయం కోసం దాదాపుగా 40 మంది సభ్యుల మద్దతు అవసరం. ఎంఐఎం ఎటువైపు కాంగ్రెస్ కు సభలో మిత్రపక్షంతో కలిపి 65 మంది సభ్యులు ఉన్నారు. బీఆర్ఎస్ కు 39, బీజేపీకి 8, ఎంఐఎం కు 7 మంది సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బీఆర్ఎస్ ఒక సభ్యుడిని గెలవాలంటే తమకు ఉన్న సంఖ్యా బలంతో పాటుగా మరో సభ్యుడి మద్దతు అవసరం. ఎంఐఎం నుంచి సహకారం అందుతుందనే అంచనాలు ఉన్నాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ రెండు స్థానాలు గెలవాలంటే ప్రస్తుతం ఉన్న 65 మందికి మరో 15 మంది మద్దతు కావాలి.

బీజేపీ సభ్యులు కాంగ్రెస్, బీఆర్ఎస్ కు సహకరించే అవకాశం లేదని చెబుతున్నారు. దీంతో ఎంఐఎం సహకరించినా కాంగ్రెస్ క 72 మంది మద్దతు మాత్రమే దక్కుతుంది. అదే సమయంలో బీఆర్ఎస్ కు ఎంఐఎం మద్దతు ఇవ్వకపోతే ఒక్క సీటు దక్కటం కూడా అనుమానమే. ఈ సమయంలోనే బీఆర్ఎస్ కు చెందిన మెదక్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ ను కలవటం పైన పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఆ ఎమ్మెల్యేల మాత్రం తాము పార్టీ మారే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాజాగా రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సీఎం రేవంత్ తో సమావేశమయ్యారు. మర్యాదపూర్వకమని చెబుతున్నారు. ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎవరైనా క్రాస్ ఓటింగ్ చేసినా,ఎంఐఎం మద్దతు లేకపోయినా బీఆర్ఎస్ సీటు దక్కించుకోవటం కష్టమే. ఈ సమయంలో కాంగ్రెస్ రెండో సీటు గెలవటానికి ద్వితీయ ప్రాధాన్యత ఓటు కీలకంగా మారే అవకాశం ఉంది. ఎంఐఎం మద్దతు దక్కేలా కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఇటు కేసీఆర్ ఫిబ్రవరి 1 నుంచి రాజకీయంగా క్రియాశీలకం కానున్నారు. దీంతో ఈ నెంబర్ గేమ్ నడుమ రాజ్యసభ ఎన్నికలు తెలంగాణలో రాజకీయంగా ఉత్కంఠను పెంచుతున్నాయి.

# బడ్జెట్‌పై భారీ కసరత్తు




### ఫిబ్రవరి రెండో వారంలో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో బడ్జెట్ ను పెట్టనున్నది. ఆ దిశగానే భారీ స్థాయిలో ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలకు సంబంధించి పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నది. ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖలను అంచనాలను పంపించాల్సిందిగా ఆదేశించారు. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్ని శాఖల మంత్రులతో మరియు ఆయా శాఖల అధిపతులతో వరరుస సమావేశం నిర్వహిస్తున్నారు. మరోవైపు శాసనసభ బడ్జెట్ సమావేశాలను వచ్చే నెల రెండో వారంలో నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే నెల 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది.

అందులో పొందుపర్చిన అంశాల ప్రాతిపదికన రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనుండడంతో కేంద్ర ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. రాష్ట్రంలోనూ పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడమా లేదా ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టాలా అనేది ఉన్నతస్థాయిలో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయి బడ్జెట్ను ప్రవేశపెడితే.. పద్దులు, డిమాండ్లపై కూలంకషంగా చర్చ జరిగే అవకాశం ఉంది. అయితే దీనికోసం అసెంబ్లీ సమావేశాలను కనీసం రెండు వారాలైనా నిర్వహించాల్సి ఉంటుంది. ఒకవేళ ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెడితే సమావేశాలు నాలుగైదు రోజులకు మించి ఉండకపోవచ్చని తెలుస్తోంది.లోక్సభ ఎన్నికల షెడ్యూల్ ఫిబ్రవరి రెండో వారం తర్వాత ఎప్పుడైనా రిలీజ్ అవ్వొచ్చనే ప్రచారం జరుగుతుంది. దీంతో ఆలోపే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలను ముగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దఫా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. వాస్తవ రాబడుల ఆధారంగానే బడ్జెట్ను రూపొందించాలని ఇప్పటికే సీఎం రేవంతడ్డి ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆ దిశగా అన్ని శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## టెక్నికల్ టెక్స్‌టైల్స్ ప్రోత్సాహానికి సిద్ధం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృాఎతమైన పరిధిని కలిగిన టెక్నికల్ టెక్స్టైల్స్ ప్రోత్సాహానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, సమాచార సాంకేతిక శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్స్ మిషన్‌లో భాగంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ సోమవారం జాతీయ స్థాయిలో సాంకేతిక వస్త్రాల అభివృద్ధి కోసం విధాన మార్గాల రూపకల్పన ప్రధాన అంశంగా విజయవాడ వేదికగా ఒక రోజు సదస్సు నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అమరనాధ్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగ అభివృద్ధికి దేశంలోని మరే రాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లా మూడు పారిశ్రామిక కారిడార్లు, సరిపడ సహజ వనరులు, త్వరితగతంగా పరిశ్రమల ఏర్పాటు చేయుటకు క్లియరెన్స్ కోసం సింగిల్ విండో పోర్టల్ ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు అవసమైన భూమి విషయంలోనూ కొరత లేదన్నారు.

## విస్తరణపై హై కమాండ్

- అసెంబ్లీ సమావేశాలకు ముందే క్యాబినెట్‌లో ఆరుగురికి చోటు
- కసరత్తు పూర్తి చేసిన ముఖ్యమంత్రి
- అధిష్టాన వర్గం గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూపులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణ యాలు తీసుకుంటున్నారు. పార్టీ, పాలనా పరంగా వేగంగా తన ఆలోచనలను అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులు భర్తీ చేసిన రేవంత్, ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ గురించి కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. ఫిబ్రవరి ద్వితీయార్థంలో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందని అంచనా. ఈ లోగానే మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ తన మంత్రివర్గ విస్తరణకు ఇప్పటికే ముహూర్తం నిర్ణయించినట్టు సమాచారం. మొత్తం 18 మంది వరకు మంత్రివర్గంలో అవకాశం ఉంది. దీంతో, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు బెర్తులను భర్తీ చేసేందుకు కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి రెండో వారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆ తరువాతి వారంలో ఎప్పుడైనా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే ఛాన్స్ ఉంది. ఈ లోగానే పూర్తి కేబినెట్ తో పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని రేవంత్ భావిస్తున్నారు. జాబితాకు హైకమండ్ ఆమోదం కోసం వేచి చూస్తున్నారు.

అధినాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ఫిబ్రవరి తొలి వారంలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పార్టీ వర్గాల సమాచారం.ఇక, రేవంత్ మంత్రివర్గంలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం దక్కలేదు. ఇప్పుడు ఆ జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తూనే,సామాజిక సమీకరణాల ఆధారంగా కొత్త మంత్రులను ఖరారు చేయనున్నారు. అదిలాబాద్ నుంచి గడ్డం బ్రదర్స్ మంత్రివర్గంలో స్థానం ఆశిస్తున్నారు. అయితే సామాజిక సమతుల్యతలో వీరికి అవకాశాలు దక్కటం కష్టంగా మారుతోంది.

అదే జిల్లా నుంచి వెలమ వర్గానికి చెందిన ప్రేమ సాగర్ రావు, నిజామాబాద్ నుంచి మదన్ మోహన్ రావు మంత్రి పదవుల పైన ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఇదే సామాజిక వర్గం నుంచి జూపల్లి మంత్రిగా ఉన్నారు. నిజామాబాద్ నుంచి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి , రంగారెడ్డి నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఈ ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ ఖాయమని చెబుతున్నారు.

# విద్యుత్తు సరఫరాపై తప్పుడు ప్రచారం

- మానుకోకుంటే ప్రజలే బుద్ధి చెప్తారు: భట్టి విక్రమార్క
- గతేడాది కంటే ఈ ఏడాది ఎక్కువ విద్యుత్తు సరఫరా చేశాం
- రాబోయే వేసవిలో విద్యుత్తు కొరతలు లేకుండ సరఫరా చేస్తాం
- తప్పుడు వదంతులను నమ్మొద్దని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కొద్ది మంది సోషల్ మీడియా వీరులు కరెంటు సరఫరా పైన తప్పుడు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు తో పాటు ఎటువంటి కోతలు లేకుండా నిరంతరం విద్యుత్తు సరఫరా జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం చీకట్లో ఉండాలని కలలు కంటున్న బిఆర్ఎస్ సోషల్ మీడియా వీరుల ఆశలను, అసలు స్వరూపాన్నిప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల ప్రభుత్వమని, ప్రజల కలలు నిజం చేయడమే మా ధ్యేయమన్నారు. తెలంగాణలో విద్యుత్తు కోతలు ఉంటే బాగుంటుందని కలలు కంటున్నారని, వారి కలలు విఫలం కలలని, అటువంటి వారికి తెలంగాణ ప్రజలే బుద్ధి చెప్తారనన్నారు. తెలంగాణలో విద్యుత్ సరఫరా గత సంవత్సరంతో పోలిస్తే 2023 డిసెంబర్ 07 నుండి గణనీయంగా మెరుగుపడిందని వివరించారు. 2023 డిసెంబర్ నెలలో రాష్ట్రంలో ప్రతి రోజు సగటున 207.7 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామని, 2022 డిసెంబర్ లో సగటున 200 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా చేశారని చెప్పారు. 2024 జనవరి 1 నుండి 28 వరకు, రాష్ట్రంలో సగటున 242.43 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామన్నారు. గతేడాది ఇదే కాలంలో సగటున 226 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా అయ్యిందన్నారు. వచ్చె నెల ఫిబ్రవరి నుండి ఏప్రిల్ 2024 వరకు విద్యుత్తు డిమాండ్ను తీర్చడానికి తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ రాష్టాలతో జరిగిన ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం1200 మెగావాట్ల విద్యుత్తును ముందస్తుగా రిజర్వు చేసుకున్నామని చెప్పారు. ఆ రాష్ట్రాలలో విద్యుత్తు కొరత ఉన్నప్పుడు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్తు సరఫరాలో ఏలాంటి అంతరాయం లేకుండా ముందస్తుగా మెయింటేనెన్స్ పనులు కూడ చేపట్టామన్నారు. నాణ్యమైన విద్యుత్తును కోతలు లేకుండా సరఫరా చేయాడానికి కావాల్సిన చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. విద్యుత్ సరఫరా విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలు, వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2023 జనవరి కంటే 2024 జనవరిలో ఎక్కువగా విద్యుత్తు సరఫరా జరిగిందని ఇందుకు సంబంధించిన గ్రాఫ్ను విడుదల చేస్తున్నట్టు చెప్పారు.

# రేవంత్ ప్రజల సీఎం


- కేసీఆర్ ప్రజలను వాడుకంటూ డ్రామాలు
- వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- ఏఐసీసీ మీడియా ఇంచార్జ్ సునీతా పాల్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సీఎం అని ఏఐసీసీ మీడియా ఇంచార్జ్ సునీతా పాల్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ ప్రజల కోసం ఆలోచిస్తున్నారు. కేటీఆర్ మాత్రం ప్రజలని వాడుకుంటూ డ్రామాలు చేస్తున్నారు. కేసీఆర్ కుటుంబం మొన్నటి దాకా ప్రజలని దోచుకున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం అన్నారు. సర్కార్ ఏర్పడి ఇంకా 50 రోజులు కూడా కాలేదు. అప్పుడే విమర్శలు చేస్తే ఎలా? కేటీఆర్ ప్రజల్లో తిరిగితే... పది సంవత్సరాల్లో ఏం చేశారని ఆయన్ని ప్రజలు అడుగుతున్నారు. బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేస్తోంది. అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ నేతలు మతిస్థిమితం కోల్పోయారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భవాని రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ 30 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారని కవిత అబద్ధాలు చెబుతోంది.

30 లక్షల ఉద్యోగాల వివరాలు కవిత చెప్పాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలలో కుల గణన పై కనీసం నిర్ణయం తీసుకోలేదు. కవితకి ఈడీ నోటీసులు వచ్చిన ప్రతిసారీ ఢిల్లీ వెళ్లి టెంట్ వేస్తది. 2014, 2018 లో ఇచ్చిన హామీలు నెరవేర్చనే లేదు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం. కేసీఆర్ సర్కార్ పది సంవత్సరాల్లో మహిళలకు ఏం చేయలేదు మేం మహిళాభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటే తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు.

## మెదక్ ఎంపీ టికెట్ బీరయ్య యాదవ్‌కి ఇవ్వాలి

### ప్రజా సంఘాల విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రతిష్టాత్మక మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన వీరయాదవ్ ఇవ్వాలని ప్రజాసంఘాలు భారత రాష్ట్ర సమితి అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి ఉద్యమ నేత టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు అణుంగు శిష్యునిగా కొనసాగిన బీరయ్య యాదవ్ కు పార్టీ అధిష్టానం ఇంతవరకు అవకాశాలు కల్పించలేదు. అయినప్పటికీ ఉద్యమ ప్రస్థానంలో భాగంగా వీరయ్య యాదవ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ఉద్యమంలో పాల్గొన్న నాయకునిగా పదవులు ఇచ్చిన ఇవ్వకపోయినా ఆ పార్టీలోనే కొనసాగారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందున ప్రగాఢ విశ్వాసంతో తెలంగాణ రాష్ట్ర సమితిలో కొనసాగుతున్న బీరయ్య యాదవ్‌కు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధికారాన్ని కోల్పోయిన ప్రస్తుత పరిస్థితుల్లోనైనా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని గత నలభై ఏళ్లుగా బహుజన ఉద్యమాల్లో పనిచేసిన నాయకులు కార్యకర్తలు పార్టీ అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తెలంగాణ భవన్ లో మెదక్ పార్లమెంటు నియోజకవర్గం సమీక్ష సమావేశం సందర్భంగా జరిగిన సమావే శంలో బీసీ సంఘాల నేతలు కేటీఆర్ కు విజ్ఞప్తి చేశారు. దీంతో మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లోనైనా ఉద్యమ నాయకుడు బీరయ్య యాదవ్ ను వీరయ్య యాదవ్ ను గెలిపించుకోవాలన్న దృఢ సంక ల్పంతో ఉన్నారు బీసీ నేతలు. పార్లమెంట్ ఎన్నికలు టిఆర్ఎస్ కు జీవన్మరణ సమస్యగా మారిన తరుణంలో బీరయ్య యాదవ్ లాంటి నాయకునికి ఎంపీ టికెట్ ఇవ్వకపోతే టిఆర్ఎస్ ఓడిపోతాదన్న చర్చ కూడా ప్రజల్లో జరుగుతుంది.

సూర్య
విజయవాడ
మంగళవారం
30 జనవరి 2024



# సంపాదకీయం



editpage@suryaa.com

'జాతిపిత' బోధనలు, 'మహాత్ముడి' ఆచరణలు, 'మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ' జీవన విలువలు, 'బాపు' భావనలను నేటి యువత నిర్లక్ష్యం చేస్తున్నారా అనే భావన కలుగుతున్న డిజిటల్ అకాలమిది. గాంధీయిజమ్ గాయపడుతోంది. అహింస పరిహాసం పాలవుతున్నది. సత్య ధర్మాలు చతికిల పడుతున్నాయి. నీతి ఇంకిపోతోంది. మానవత్వం మంటగలుస్తోంది. సత్యాన్ని వధిస్తున్నాం, ధర్మాన్ని చెరసాలలో బంధించాం. అవినీతిపరులకు నీరాజనాలు పలుకుతున్నాం. అక్రమార్కులకు నమస్కార బాణాల మాలలు వేస్తున్నాం. గుండాయిజం గుర్రుమంటోంది. గాంధీ ఆశయాలు అనాధలవుతున్నాయి. భరతమాత డిజిటల్ విష వలయంలో చిక్కి విలవిల్లాడుతున్నది. జాతిపితను యువత మరిపోతున్నది. మన పునాదులు ఘన నాగరికత బలహీనపడుతున్నది.

02 అక్టోబర్ 1869న గుజరాత్ జన్మించిన మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ ఆంగ్లేయుల పాలన నుంచి భరతమాతను విముక్తి చేయడంలో ప్రధాన పాత్రను నిర్వహించారు. న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కోట్ల జనులను నిద్రలేపి స్వాతంత్ర్యోద్యమంలో ఘర్జించేలా ప్రేరేపించిన అసాధారణ పోరాట ధీరుడు, రచయిత, మానవీయ విలువలు మూర్తీభవించిన మహామనిషి మన ప్రియతమ గాంధీ అంతర్జాతీయ స్థాయి మహానేతగా పేరుగాంచడం ప్రతి భారతీయుడికి గర్వకారణం. సత్యం, అహింస, మానవత్వం అనే సిద్ధాంతాలకు కట్టుబడిన గాంధీ ప్రపంచ సమాజాన్ని ప్రభావితం చేయగలిగిన మహామేధావి.

## బాపు సంధించిన శక్తివంతమైన ఆయుధాలు

సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అనే పదునైన ఆయుధాలను సంధించి దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన ఘనుడు. దక్షిణ ఆఫ్రికాకు వెళ్లిన తర్వాతనే గాంధీ జీవితం కొత్త మలుపు తిరిగింది. సౌత్ ఆఫ్రికాలో నెలకొన్న అనారోగ్యకర జన విభజన, అసమానతలు, వర్ణ వివక్ష లాంటి దురాచారాలకు వ్యతిరేకంగా సమానత్వ సాధనకు కృషి చేయడం ప్రారంభించారు. శాంతియుత మార్గంలో పోరాటాలు చేయడం, స్వాతంత్ర్య సిద్ధికి ఆంగ్లేయులతో సమావేశాలు ఏర్పాటు చేయడం, వలస పాలకులను తరిమే పరిస్థితులను కల్పించడం, కోట్ల భారతీయులను తన మాటలతో కట్టడి చేయగలగడం లాంటి లక్షణాలు నేటికీ మనకు ఆచరణ-యోగ్యంగా మార్గనిర్దేశనం చేస్తున్నాయి.

30 జనవరి 1948న ఢిల్లీలోని బిర్లా నివాసం వద్ద ప్రార్థన ముగించి వెళుతున్న వేళ 'నాథూరామ్ వినాయక్ గాడ్సే' చేసిన కాల్పుల్లో 'హే రామ్' అంటూ కుప్పకూలి పోయి తుది శ్వాస విడిచారు. గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతి ఏట 30 జనవరిన దేశవ్యాప్తంగా "అమరవీరుల దినోత్సవం(మార్టిర్స్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. ఇదే రోజు 'షహీదా దివస్' కూడా పాటించుట కనిపిస్తుంది. భగత్ సింగ్, శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ తాపర్‌లు అమరత్వం పొందిన 23 మార్చిన కూడా షహీదీ దివస్ పాటిస్తున్నారు. 20వ శతాబ్దపు అత్యంత ప్రభావశీల అగ్రగణ్యుడిగా, ధైర్యశాలిగా మహాత్మాగాంధీ జీవితం భారతీయులకు నిత్య ప్రేరణగా నిలుస్తున్నది. ఐకమత్యాన్ని బోధించిన గాంధీ ముస్లిమ్‌ల పక్షాన నిలిచి దేశ విభజనకు తల ఊపడం నేటికీ కొంత వివాదాస్పదంగానే భావించబడుతున్నది. అహింసా సిద్ధాంత శక్తి సామర్థ్యాలను విశ్వ మానవాళికి రుజువు చేసిన జాతిపిత తుపాకీ తూటాలకు బలి కావడం విచారకరం. గాంధీ మరణం హింసకు ముగింపు పాఠాలను బోధించాలి.

దేశ శ్రేయస్సు, స్వాతంత్ర్య సిద్ధి, సమాజాభివృద్ధి, మానవ హక్కులు – స్వేచ్ఛ, సమన్యాయం, సమానత్వ సాధన, జాతి సమైక్యత, నిస్వార్థ సేవ లాంటి మహాయజ్ఞాల్లో సమిధలుగా మారి జీవితాలను అర్పించిన ఎందరో మహానుభావులకు నేడు నివాళులు అర్పించుట ముదావహం. వారి త్యాగాల పునాదు మీద మనం నేడు సుఖ సౌఖ్యాలతో జీవితాలను సుసంపన్నం చేయగలుగుతున్నాం. చెప్పే వందల మాటల కన్న చేసే ఒక పని మిన్న అన్న గాంధీ బోధనలు నేడు చెవిటి వాడి ముందు శంఖారావాలు అవుతున్నాయి.

భారత వీరులు ఎందరో తమ జీవితాలను తృణప్రాయంగా దేశం కోసం స్వచ్ఛందం అర్పించారు. వారందరికీ మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తూ, వారి నుండి ప్రేరణను పొందుదాం, దేశ భక్తులుగా గర్వపడదాం. దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్నే పణంగా పెట్టిన భారత జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రపంచ మానవాళికే దారి దీపంగా నిలుస్తోంది.

# ఆపరేషన్ సక్సెస్ పెషేంట్ డెడ్

■ మూడురాజధానుల ప్రస్తావన మరచిన జగన్ ■ ఉత్తరాంధ్రాకు తెచ్చిన ప్రాజెక్టుల లెక్కేంటి?
■ ఎన్నికల శంఖారావ సభలోనూ మళ్లీ పాత పాటలే ■ వాలంటీర్లు వైసిపి కార్యకర్తలేనని ఒప్పుకోలు
■ అభివృద్ధి ప్రస్తావన లేకపోవడంతో పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం

బత్తుల వెంకట రమణ
94407 40015



ఉత్తరాంధ్రలో వైసీపీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది.. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం 'సిద్ధం' పేరిట నిర్వహించిన బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.. అయితే సభలో జగన్ ప్రసంగం.. ఆపరేషన్ సక్సెస్ పెషేంట్ డెడ్ లాగా తయారైందని ఆ పార్టీ శ్రేణుల నుంచి వినిపిస్తోంది.. ఉత్తరాంధ్ర వేదికగా పూరించిన ఎన్నికల శంఖారావంలో అసలు తాను ఆ జిల్లాలకు ఏం చేశారు? ఏం ప్రాజెక్టులు తెచ్చారు? ఏం అభివృద్ధి చేశారో ముఖ్యమంత్రి చెప్పకపోవడం విపక్షాల విమర్శలకు కారణమవుతోంది.. విశాఖకు మకాం మారుస్తాం అంటున్న జగన్ విశాఖ కార్యనిర్వాహక రాజధాని ఊసే ఎత్తలేదు. ఎప్పటిలాగే చంద్రబాబుపై విమర్శలు సంధించిన జగన్, వయసు మళ్లిన నాయకుడంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. గతంలో ఒక శంకుస్థాపన కార్యక్రమంలో టెంకాయ కొట్టడానికి నడుం వంచలేకపోవడంతో రాయిని కొందరు పైకి ఎత్తి చేతుల్లో పట్టుకుని నిలబడ్డారు. దానికి విమర్శలపాలైన జగన్, అదానీ డేటా సెంటర్ శంకుస్థాపన సమయంలో కొత్తగా ట్రై చేశారు. క్రికెట్ వికెట్లను తలపించేలా ఇనుప పైపులతో కొబ్బరికాయ కొట్టడానికి ఏర్పాట్లు చేశారు. ఇప్పుడా వీడియోలు పెట్టి నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

. భీమిలి నియోజకవర్గంలో జరిగిన సిద్ధం సభలో జగన్ ప్రసంగం హాజరైన జనాలకే కాదు.. వైసీపీ శ్రేణులకు కూడా నిరాశే మిగిల్చింది.. 'సిద్ధం' అనగానే జగన్ ఏవో కొత్త వరాలతో వస్తారని అంతా సిద్ధమై వస్తే.. ఎన్నికల ప్రచార సభకు అసలు జగనే సిద్ధమై వచ్చినట్లు కనిపించలేదు.. 'ఎన్నికల ప్రచార సభకు జగన్ సిద్ధమై వచ్చినట్లే కనిపించలేదు. ప్రసంగం ప్రారంభం నుంచి చివరి దాకా ఐప్యాక్ రాసిన స్క్రిప్టును చూసి చదవడమే సరిపోయింది. జగన్ తన ప్రసంగంతో కార్యకర్తల్ని ఎన్నికలకు సన్నద్ధం చేసేందుకు పడరాని పాట్లు పడ్డట్లు తెలుస్తోంది.

ఎప్పుడూ లేని విధంగా గంటంపావు పాటు సాగిన సీఎం ప్రసంగంలో సంక్షేమ మంత్రాన్నే పదేపదే వల్లెవేశారు. నవరత్నాల్లోని సంక్షేమ పథకాలైన పింఛన్లు, విద్యార్థులకు ట్యాబ్‌లు, చేయూత అంటూ మూడుసార్లు ప్రస్తావించారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామాన్ని తీసుకున్నా చంద్రబాబు ఎలాంటి అభివృద్ధి చేయలేదని, 56 నెలల్లో ఎక్కడ చూసినా జగన్ మార్కు పాలన కనిపిస్తుందని జగన్ మార్కు పాలన కనిపిస్తుందంటూ సెల్ఫ్ ఇమేజ్ పెంచుకోవడానికి తాపత్రయపడ్డారు. ఇక్కడే ఢంకా కొట్టి ఎన్నికలకు సిద్ధమని ప్రకటించిన జగన్ ఉత్తరాంధ్ర వేదికగా పూరించిన ఎన్నికల శంఖారావంలో అసలు సీఎం ఉత్తరాంధ్రకు ఏం అభివృద్ధి చేశారో చెప్పనేలేదు.'

గంట 15 నిమిషాలపాటు మాట్లాడిన జగన్ మళ్లీ పేదలు, పెత్తందార్ల మధ్య యుద్ధం అంటూ పాతపాట పాడారు. ఈ ఎన్నికల శంఖారావంలో అసలు తాను ఉత్తరాంధ్రకు ఏం చేశారు? ఏం ప్రాజెక్టులు తెచ్చారు? ఏం అభివృద్ధి చేశారో చెప్పకపోవడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరుత్సాహం నింపినట్టు కనిపించింది.. విశాఖకు మకాం మారుస్తామని ఎప్పటికప్పుడు ముహూర్తాలు ప్రకటించే జగన్.. . 3 రాజధానులే అజెండాగా వచ్చే ఎన్నికలంటూ వైసీపీ నాయకులు గతంలో సవాళ్లు కూడా విసిరారు. అసలు ఎగ్జిక్యూటివ్ కేపిటల్ ప్రస్తావనే తేలేదు.. అలాగే సభలో విశాఖ రాజధాని, రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ వంటి కీలకాంశాల విషయంలో ప్రభుత్వ స్టాండ్ ఏంటో? సీఎం చెప్తారని వైసీపీ కేడర్ భావించింది.. కానీ సీఎం జగన్ ప్రసంగం మొత్తం నాలుగున్నర ఏళ్లలో చేసిన సంక్షేమం.. విపక్షాలపై విమర్శలకే పరిమితమైంది.

వైసీపీ నాది, నా కోటరీలో ఉండే ఆ నలుగురిదే అన్నట్లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ మోనార్క్ మనస్థత్వాన్ని చాటుతున్న జగన్, విశాఖ సభలో మాత్రం కొత్తగా వైసీపీ జగన్‌ది కాదని, మీ అందరి పార్టీ అంటూ ఊరడించే ప్రయత్నం చేశారు. తనను చూసే జనం ఓట్లు వేస్తారన్న ఫీలింగ్ జగన్‌లో ముందు నుంచీ కన్పించేది.. దానికి తగ్గట్లే ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల కంటే తాను నియమించుకున్న వాలంటీర్ల సైన్యానికి ఎక్కువ పెత్తనం ఇచ్చారన్న విమర్శలు ఉన్నాయి.. వాలంటీర్లు వైసీపీ కార్యకర్తలంటూ ప్రతిపక్షాలు మొదటి నుంచి విమర్శిస్తుంటే కొట్టిపారేశారు జగన్.. అయితే సిద్ధం సభలో జగన్ అందుకు భిన్నంగా.. వాలంటీర్లు మనవాళ్లే అని చెప్పడానికి గర్వపడుతున్నానని, మన పార్టీని అభిమానించే వాళ్లంటూ అసలు విషయాన్ని ఒప్పుకొన్నారు.. అలాగే వైసీపీ జగన్‌ది కాదని, మీ అందరి పార్టీ అంటూ వాయిస్ మార్చారు.. వైసీపీలో తగిన గౌరవం లేదని విశాఖ నేతలు వంశీ కృష్ణ యాదవ్, సీతంరాజు సుధాకర్, పంచకర్ల రమేష్‌బాబు గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో పార్టీలో కష్టపడిన వారికి అంచెలంచెలుగా పెద్దపీట వేశానని చెప్పుకొచ్చారు. మరి పార్టీ కోసం ముందునుంచి కష్టపడుతుంటే.. తమకు అవమానాలు ఎదురవుతున్నాయని పలువురు నాయకులు పార్టీ నుంచి ఎందుకు బయటకుపోతున్నారో ఆయనకే తెలియాలి..

సభకు వచ్చిన వాళ్ళు అందరూ వైసీపీ కార్యకర్తలే కావడంతో నినాదాలు హోరెత్తాయి.. దీంతో పార్టీ అధినేత సీఎం జగన్ లో కొత్త ఉత్సాహం కనిపించింది.. జగన్ ప్రసంగించినంత సేపు సొంత కేడర్ సీఎం సీఎం అంటూ నినాదాలు చేస్తూనే ఉంది.. అయితే సీఎం, వైసీపీ నాయకులు ఆశించినంత స్థాయిలో కార్యకర్తలు వచ్చారా అంటే మాత్రం సమాధానం వెతుక్కోవాల్సి వస్తుంది.

విశాఖపట్నం, విజయనగరం మధ్య వైసీపీ ఎన్నికల ప్రచారానికి తొలి సిద్ధం సభను ఏర్పాటు చేశారు.. 34 నియోజకవర్గాలు ఉన్న మూడు జిల్లాలలో దాదాపుగా మూడు లక్షల మంది కార్యకర్తలను మొబలైజ్ చేసే ప్రయత్నం చేసింది వైసీపీ.. మూడు జిల్లాల్లో ఉన్న మంత్రులకు, ఎమ్మెల్యేలకు, నాయకులకు ఆ భాద్యతలను అప్పగించింది. 10 రోజుల ముందు నుండే భారీగా ఏర్పాటు చేస్తూ సిద్ధం సభకు అన్ని నియోజకవర్గాల నుండి కార్యకర్తలు వచ్చేలా ప్లాన్ చేశారు. సభ కోసం వైసీపీ అధిష్టానం చేయాల్సిన గ్రౌండ్ వర్క్ చేసినా ఆశించిన స్థాయిలో కార్యకర్తలను సభకు తీసుకుని రావడంలో నేతలు ఫెయిల్ అయ్యారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మూడు లక్షల మంది కార్యకర్తలు వస్తారు ని వైసీపీ అంచనా వేసినా ఉత్తరాంధ్ర సిద్ధం సభకు మాత్రం లక్ష మంది లోపే వచ్చినట్లు తెలుస్తోంది.. సభా ప్రాంగణం కెపాసిటీ 50 నుంచి 60 వేల మంది మాత్రమే అవ్వడం గమనించాల్సిన విషయం.. ఒక్కో నియోజకవర్గం నుండి 10వేల మంది వచ్చేలా వైసీపీ అధిష్టానం ప్లాన్ చేస్తే.. ఆ ప్లాన్ వర్కౌట్ అయినట్లు కనిపించ లేదు.. ఒక్కో జిల్లా నుండి 25 వేల నుండి 30వేల మధ్యలో కార్యకర్తలు వచ్చినట్లు పోలీసు నిఘా వ్యవస్థ అంచనా వేస్తుంది.

ప్రతి మీటింగ్‌లో సాగినట్లే ఈ సభలోనూ జగన్ ప్రసంగం సాగడం.. కొత్తదనం కోసం ఆశించిన కార్యకర్తలకు మింగుడుపడినట్లు కనిపించలేదు.. ప్రతిపక్షాలను, ముఖ్యంగా షర్మిలను ఎదుర్కొనేలా సీఎం జగన్ దిశా నిర్దేశం చేస్తారని ఆశించిన వాళ్లకు .. ఎటువంటి దిశానిర్దేశం చేయలేకపోయారాయన.. తన సుదీర్ఘ ప్రసంగంలో ఎక్కడైనా ఆ దిశగా గైడ్ చేస్తారని చెవులురిక్కించి ఉన్న కేడర్.. సభ ముగిసిన తర్వాత పాతపాటే పాడారని గొణుక్కుంటూ వెళ్లిపోవాల్సి వచ్చింది . మొత్తంగా నవరత్నాలు తప్ప అభివృద్ధిపై చెప్పుకోవడానికి ఏమీ లేదన్నట్లు జగన్ ప్రసంగం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# షర్మిల కాంగ్రెస్‌ను కాపాడేనా?

■ ఇక్కడికి బోలేడు తేడా ■ ఆంధ్రాలో ఆదరణ తక్కువ
■ నిలదొక్కుకొనే నేతలు ఏరి? ■ కాంగ్రెస్ కు ప్లస్సా? మైనస్సా? ■ రాజకీయ వర్గాల్లో చర్చ మొదలు

బి.గౌరీ శంకర్,
94928 58395




తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ అధినాయకత్వానికి ఆంధ్రప్రదేశ్ మీదకు దృష్టి మరలింది. సహజమే కానీ.. తెలంగాణ పరిస్థితికి ఆంధ్రకు తేడా ఉంది. రేవంత్ తో షర్మిలను పోల్చి చూసే అవకాశాలు లేవు. ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ కు సరైన ఆదరణ, నిలదొక్కు గల నాయకులు లేరు. అసలు షర్మిల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ బాధ్యతలు స్వీకరించటం వెనుక తెర వెనుక కథనాలు నడిచిన సంఘటనలు ఏమిటో కూడా రాష్ట్ర ప్రజలకు వివరించి చెప్పగల నాయకగణం, కార్యకర్తల వర్గం ఎక్కడున్నారు? గతంలో 'బై బై బాబు' అని తన అన్న జగన్ కోసం 'తాను వదిలిన బాణం'గా సుడిగాలి పర్యటనలతో రాష్ట్రమంతా తిరిగిన మహిళగా ఆమెకు పేరుంది. ఓ అస్తిత్వం ప్రజలలో ఉంది. కాంగ్రెస్ ను అతిదారుణంగా గడిచిన కాలంలో నిందించిన ఆమె.. తిరిగి అదే కాంగ్రెస్ కు అధ్యక్షురాలు కావడం, గెలిపించగల వాతావరణాన్ని ఆమె క్రియేట్ చేయగలదనుకోవడం 'రాజకీయ' మహిమ అనుకోవాలి. షర్మిల రాక వలన కలిగే ప్రయోజనాలేమిటి అనే వాటికన్నా అసలు ఆమెను రాష్ట్రానికి రప్పించడం వెనుకున్న షాడో సంఘటనలేమిటో క్రమంగా ప్రజలు తెలుసుకుంటారు. ఆమె కూడా కేవలం కుటుంబపరమైన వివాదా లతో అన్న జగన్ ను ఢీకొనడానికి వచ్చారని అనుకోను వీలులేదు. రాజశేఖర రెడ్డి వారసురాలిగా ఓ డైనమిక్ లేడీ గా ఆమెకో పేరుంది. గతంలో తన అన్న తరుపున రాష్ట్రంలో పర్యటించినప్పుడు షర్మిల చేసిన ప్రసంగాలు వాటి ఫలితాలు ప్రస్తుతం జనాలకు తెలుసు. మరి ఈ నేపథ్యంలో ఆమె కాంగ్రెస్ కు ప్లస్సా? మైనస్సా? అనేది రాజకీయ వర్గాల్లో ఓ చర్చగా మారింది.

రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి 2014, 2019 ఎన్నికలలో తమ పార్టీ చేసిన అన్యాయం కారణంగా ఆంధ్రప్రదేశ్ ఓటర్లు కాంగ్రెస్ ఉనికి పూర్తిగా తుడిపేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పార్టీ స్థితి జీరో. ఈ స్థితి నుంచి తన ఉనికి కాపాడుకోగల స్థాయికి షర్మిల ఆ పార్టీని ఎత్తగలిగితే.. గొప్ప విశేషమే. అడ్డగోలుగా రాష్ట్రాన్ని విభజించి, కనీసం ఆనాటి హామీలను సహితం పట్టించుకోని అధినాయకత్వం వలన ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ తన ఉనికి కోల్పోయింది. కాస్త పలుకుబడి, ఓటు బ్యాంకున్న నాయకులు వైయస్సార్సీపీలోకి వెళ్లిపోయారు. తెలంగాణలో ఈ ఇబ్బంది లేదు. కనుకనే ఈ పది సంవత్సరాల తర్వాత అయినా నిలదొక్కుకోగలిగింది. ఇక్కడ ప్రజలు 'రాజధాని' లేని రాష్ట్రంగా మిగిలిపోయేందుకు 'కారకులెవరు' అనేది రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. రాజకీయపరమైన ఇన్ని అనుకూలతల నడుమ షర్మిల కాంగ్రెస్ బాధ్యతలను నెత్తికెత్తుకొని అతి తక్కువ సమయంలో పార్టీకి పునరుజ్జీవనమివ్వగలరా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

ప్రస్తుతంలోకి వస్తే.. రాష్ట్రంలో వైయస్సార్సీపీ ఈ ఎన్నికలలో మ-రోసారి గెలవాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నది. ఇంకొక వైపు టిడిపి, జనసేన కూటమి సహితం సర్వ శక్తులు ఒడ్డి అధికార పార్టీని ఓడించేందుకు అంతే సుదీర్ఘంగా ప్రణాళికలు వేసుకుంటున్నది. అయోధ్య రామ మందిరం ప్రతిష్టతో బి.జె.పి. సహితం తమ ఉనికి కోసం ప్రయత్నాలు చేస్తున్నది.

ఇక ఎవరైనా సరే ఓటర్లు ముందుకు వెళ్లే ముందు తమవంతుగా 'మేనిఫెస్టో'ను, ముఖ్యమంత్రి అభ్యర్థిని, 175 స్థానాలలో పోటీ చేసేందుకు అభ్యర్థులను ఎన్నుకోవాలి. కాంగ్రెస్ మేనిఫెస్టో ఏమిటో షర్మిల చూచాయిగా అయినా చెప్పగలగాలి. గతంలో రాష్ట్రానికి అన్యాయం చేసిన పార్టీగా ఊరు, వాడా ప్రచారం చేసిన షర్మిల ఈరోజు అదే పార్టీని 'గొప్పదని' ప్రజలకు మేలు చేస్తుందని నమ్మితే ప్రజలు నమ్మేస్థితి ఉందా? తన అన్న మరోసారి తాను నిలబడి ఎందుకు తెరవెనుక 'వ్యూహం' గా ఆమెను తీసుకువచ్చారని, వారంతా ఒకే తాను ముక్కలని ఓటర్లు ప్రగాఢంగా విశ్వసిస్తే దానిని త్రిప్పి కొట్టగల ఆయుధాలు ఆమె దగ్గర ఏమున్నాయో భవిష్యత్తు చెబుతుంది. కానీ.. ముందుగా ఎన్నికలు తరుముకొస్తున్న సమయంలో ఆమె కార్యచరణ ఏమిటి తాను నిలబడాలి. పార్టీని నిలబెట్టాలి.. ప్రజలలో పార్టీ పట్ల పోయిన 'నమ్మకమును' తిరిగి పొందగలరా? నాయకత్వ లోపంతో కుదేలైన కాంగ్రెస్ ను రాష్ట్రంలో మరలా జవసత్వాలు కలిగే రీతిలో ఆమె నిలపగలదా.. అనేది ఆసక్తికరమైన ప్రశ్న. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు నడుమ అద్భుతాలేమి జరిగి తిరిగి కాంగ్రెస్ అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చే స్థితయితే లేదు. అంటే ఈ ఎన్నికలు కాంగ్రెస్ కు, షర్మిలకు కేవలం ట్రయిల్స్ గానే భావించాలనేది కొంతమంది విశ్లేషకుల మనోగతం. ప్రస్తుత పరిస్థుల్లో అధికారం లోకి రాలేమని తెలిసి కోట్లు ఖర్చు చేసి, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కాంగ్రెస్‌కు లభ్యమయ్యేనా? ఆ దిశగా ఆమె దగ్గర ప్రణాళిక ఉందా?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు భిన్నమైనవి. జనసేన, తెలుగుదేశం కూటమి తమదైన కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్నది. గడిచిన నాలుగేళ్లుగా నిత్యం ప్రజలలో ఏదో ఒక కార్యక్రమంతో తమ వాణి, బాణి వినిపిస్తున్నాయి. కార్యకర్తలకు వివిధ సందర్భాల్లో ఆర్థిక, హార్దిక భరోసాలను కల్పిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉండి, రాష్ట్రం ఎదగాలని మరోవైపు బి.జె.పి తమ వంతు ప్రయత్నాలను చేస్తున్నది. ఎంతవరకు సఫలమవుతాయో తెలియదు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అపజయం మూటకట్టుకొని, రాష్ట్ర ప్రజల నుంచి కొంత వ్యతిరేకతను ఎదుర్కొంటున్న అధికార పార్టీ ప్రస్తుత రాజకీయ దృశ్యాలివి. ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో కాంగ్రెస్ షర్మిలకు బాధ్యతలు అప్పగించి ఏమి ప్రయోజనం పొందాలనుకుంటున్నారు. పార్టీ పగ్గాలు అందుకొని 'ఆమె' ఏం సాధించాలనుకుంటున్నారు. ప్రజలు 'కాంగ్రెస్' కోసం అసలు 'ఆలోచిస్తున్నారా!?' ఆ పార్టీని ఇంత త్వరగా అక్కున చేర్చుకుంటారా? ఆదరిస్తారా అనేవి భేతాళ ప్రశ్నలు. ఆమె ద్వారా రాష్ట్ర ప్రజలకు తాము చేసిన అన్యాయం గురించి కాంగ్రెస్ ఏం చెప్పాలనుకున్నది. ఆమె ఓట్ కట్టరా? ఓట్ స్ప్లిట్టరా? ముందున్న కాలం నిర్ణయిస్తుందనుకోవాలి. ఆమె పార్టీకి, పార్టీ ఆమెకు ఏ విధంగా సహాయపడగలవో రాజకీయ తెరపైన చూడాలి.

# నైట్రోజన్ హైపోక్సియాతో తొలి ఉరితీత

జనవరి 25, 2024న అలబామా నైట్రోజన్ హైపోక్సియాను ఉపయోగించి కెన్నెత్ స్మిత్‌ను ఉరితీసింది. ఇది అమెరికన్ చరిత్రలో మొదటిది. ఈ పద్ధతి సెకన్లలో అపస్మారక స్థితికి కారణమవుతుందని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టులకు హామీ ఇచ్చినప్పటికీ నైట్రోజన్ వాయువు ప్రారంభమైన తర్వాత మిస్టర్ స్మిత్ చాలా నిమిషాలపాటు మేల్కొని కనిపించినట్లు అతను మరో కొన్ని నిమిషాల పాటు గట్టిగా ఊపిరి పీల్చుకునే ముందు కనీసం రెండు నిమిషాలు వణుకుతున్నట్లు, మెలితిప్పినట్లు సాక్షులు నివేదించారు. మిస్టర్ స్మిత్ అలబామాలోని జెఫెర్సన్ కౌంటీలో 1988లో ఎలిజబెత్ సెన్నెట్ హత్యకు పాల్పడి దాదాపు 34 సంవత్సరాలుగా మరణశిక్షలో ఉన్నాడు. యు.యస్ లో ఉరి, విద్యుదాఘాతం, గ్యాస్ ఛాంబర్, ఫైరింగ్ స్క్వాడ్ మరియు ప్రాణాంతకమైన ఇంజెక్షన్ వంటివి అమలు చేయడానికి ప్రాథమిక సాధనాలు. సాధారణంగా ప్రాణాంతక ఇంజెక్షన్లలో ఉపయోగించే మందులను అందించడానికి ఔషధ తయారీదారుల ప్రతిఘటన కారణంగా కొన్ని దేశాలు ఇప్పుడు ప్రాణాంతక ఇంజెక్షనుకు బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుమతిస్తున్నాయి. లెథల్ ఇంజెక్షన్ అనేది అమలులో అత్యంత విస్తృతంగా ఉపయోగించే పద్ధతయినా కూడా మిగిలిన విధానాలను అమలుచేస్తున్నాయి. యునైటెడ్ స్టేట్స్‌లో గురువారం రాత్రి ఒక ఖైదీని ఉరితీయడం పట్ల యు యన్ మానవ హక్కుల చీఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం ప్రకారం స్మిత్‌కు నైట్రోజన్ అస్ఫిక్సియేషన్ ద్వారా ఉరిశిక్ష విధించడం హింస, క్రూరమైన, అమానుషమైన శిక్షగా పరిగణించబడుతుందని ఈ పద్ధతి ద్వారా అమలు చేయడానికి ముందు అలబామా మత్తు కోసం ఎటువంటి ఏర్పాటు చేయలేదని అమెరికన్ వెటర్నరీ మెడికల్ అసోసియేషన్ ఈ పద్ధతిలో అనాయాసంగా ఉన్నప్పుడు పెద్ద జంతువులకు కూడా మత్తుమందు ఇవ్వాలని సిఫార్సు చేస్తోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రతినిధి రవీనా శందసాని అన్నారు . ప్రతి సంవత్సరం, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ మునుపటి సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షల వినియోగంపై నివేదికను రూపొందిస్తుంది. 2022లో మరణశిక్షకు సంబంధించిన కీలక సంఖ్యలు మరియు గణాంకాలు ఇలా ఉన్నాయి. 2022లో మొత్తం 883 మరణశిక్షలు నమోదయ్యాయి. చైనా ప్రపంచంలోనే అగ్రగామిగా ఉరితీసింది. చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, ఈజిప్ట్ మరియు యుఎస్ఎ 2022లో అత్యధికంగా నమోదైన మినహాయింపులు కలిగిన దేశాలు. సౌదీ అరేబియాలో నమోదైన 196 మరణశిక్షలు ఈ దేశంలో 30 ఏళ్లలో అత్యధిక వార్షిక మరణశిక్షలు. ఇరాన్‌లో నమోదైన ఉరిశిక్షలు 2021లో 314 నుండి 2022లో 576కి పెరిగాయి. 2022 చివరి నాటికి 28,282 మందికి మరణశిక్ష విధించబడింది. 2017 నుండి ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో న్యాయపరమైన ఉరిశిక్షలు నమోదయ్యాయిసౌదీ అరేబియాలో ఒక్కరోజే 81 మందికి ఉరిశిక్ష అమలు చేశారు. 20 దేశాలు ఉరిశిక్షలను అమలు చేశాయి ఆరు దేశాలు మరణశిక్షను పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేశాయి. 2022లో నమోదైన ఉరిశిక్షలు ఐదేళ్లలో అత్యధిక స్థాయికి చేరుకున్నాయి, మిడిల్ ఈస్ట్ మరియు నార్త్ ఆఫ్రికాలోని అత్యంత అపఖ్యాతి పాలైన ఉరిశిక్షకులు హతమార్చారు, మరణశిక్షపై వార్షిక సమీక్షను విడుదల చేస్తూ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. 20 దేశాల్లో మొత్తం 883 మందికి మరణశిక్ష విధించబడింది, ఇది 2021 కంటే 53% పెరుగుదలను సూచిస్తుంది. గత ఏడాది చైనాలో అమలు చేయబడిన వేలాది మందిని చేర్చని ఉరిశిక్షలలో ఈ పెరుగుదల దేశాలు నాయకత్వం వహించాయి. మధ్యప్రాచ్యం మరియు ఉత్తర ఆఫ్రికాలో, నమోదు చేయబడిన గణాంకాలు 2021లో 520 నుండి 2022లో 825కి పెరిగాయి. ఇరాన్‌లో నమోదైన ఉరిశిక్షలు 2021లో 314 నుండి 2022లో 576కి పెరిగాయిబీ సౌదీ అరేబియాలో గణాంకాలు మూడు రెట్లు పెరిగాయి, 2021లో 65 నుండి 2022లో 196కి- 30 ఏళ్లలో ఆమ్నెస్టీ నమోదు చేసిన అత్యధికం. అయితే ఈజిప్ట్ 24 మంది వ్యక్తులను ఉరితీసింది. 2022లో ఐదు దేశాల్లో – ఆఫ్ఘనిస్తాన్, కువైట్, మయన్మార్, పాలస్తీనా మరియు సింగపూర్ – ఉరిశిక్షలు మళ్లీ ప్రారంభించబడ్డాయి. 2021తో పోల్చితే 2022లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించబడిన వారి సంఖ్య రెండింతలు పెరిగింది. డ్రగ్-సంబంధిత ఉరిశిక్షలు అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించాయి. ఉరిశిక్షల్లో దాదాపు 40% మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలకు సంబంధించినవే. ముఖ్యముగా, తరచుగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారు ఈ కఠినమైన శిక్ష ద్వారా అసమానంగా ప్రభావితమవుతారు అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ అన్నారు. ఉరిశిక్షలు కొనసాగుతున్నప్పటికీ వ్యక్తులపై విధించిన మొత్తం మరణశిక్షల సంఖ్య అలాగే ఉంది, 2021లో 2,052 నుండి 2022లో 2,016కి స్వల్పంగా తగ్గింది. ఈ దుర్భరమైన నేపథ్యంలో ఆరు దేశాలు మరణశిక్షను పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేశాయి.

జనక మోహన రావు దుంగ, 8247045230

# విప్లవ కమ్యూనిస్ట్ పార్టీల విలీనం చారిత్రాత్మకం

భారతదేశంలో మొట్టమొదటగా భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పడి వచ్చే ఏడాది చివరి నాటికి సరిగ్గా వంద వసంతాలు కానుంది. ఈ వందేళ్ల కాలంలో 'సమసమాజ స్థాపన' అనే అసలు లక్ష్యం దారి తప్పిపోవడం మినహా పెద్దగా సాధించింది మరేమీ లేదు. నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్ట్ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తుంటే భారతదేశంలో కమ్యూనిస్ట్ పార్టీ అనేక ముక్కలుగా చీలిపోవడాన్ని మహావిషాదంగా పేర్కొనవచ్చు. నాడు కాలక్రమంలో 1964 లో మొట్టమొదటగా చీలిక ఏర్పడి సి.పి.ఐ (ఎం) పార్టీ ఏర్పడింది. మళ్ళీ కొన్నేళ్లకు ఈ సి.పి.ఐ ( ఎం ) లో చీలిక సంభవించి 1969 లో సి.పి.ఐ. ( ఎం-ఎల్) పార్టీ ఏర్పడింది. ఇక ఆ తర్వాతి నుండి ఆయా కమ్యూనిస్ట్ పార్టీలలో అనేకంగా చీలికలు సంభవించి చివరకు సిద్దాంత వర్గ విబేధాలతో అనేక కమ్యూనిస్ట్ పార్టీలు ఏర్పడ్డాయి. 2013 లో సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నుండి చీలిక వచ్చి సి.పి.ఐ ( ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ( చంద్రన్న ) పార్టీ ఏర్పడిన విషయం విదితమే. చివరిసారిగా 2022 లో ఈ పార్టీ నుండి సి.పి.ఐ ( ఎం-ఎల్ ) ప్రజాపంథా పార్టీ ఆవిర్భవించింది. సైద్ధాంతిక వర్గ విబేధాల కారణంగా కమ్యూనిస్ట్ పార్టీ అనేక చీలికలకు గురి కావడం తద్వారా సమసమాజ స్థాపన అందుకోలేనంత సుదూరం చెదిరిపోయి కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం కావడం విచారకరం. నేడు దేశంలో అధికారం కోసం శత్రువులంతా తమతమ సిద్ధాంతాలను పక్కకు పెట్టి ఏకం అవుతున్నా కూడా కమ్యూనిస్టు పార్టీలు మాత్రం చీలిపోతుండటం కడు విచారకరం. 'కమ్యూనిస్టుల ఐక్యత వర్ధిల్లాలి' అని సభలు – సమావేశాలలో గొప్ప గొప్ప నినాదాలు చేసే కమ్యూనిస్టులు ఆచరణలో ఏమాత్రం ఆయా నినాదాల అమలుకు నోచుకోకపోవడాన్ని చాలా సునిశితంగా గమనించవచ్చు. అలాగే 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి – పోరాడితే పోయేదేమి లేదు' అనే కార్ల్ మార్క్స్ నినాదాన్ని తరచూ ఉటంకించే కమ్యూనిస్టులు తాము మాత్రం ఏకం కాకపోవడం చాలా విచిత్రంగా ఉండడాన్ని గమనించవచ్చు. కమ్యూనిస్ట్ పార్టీలు చీలిపోవడం వలన నేడు దేశంలో విజృంభిస్తున్న మతతత్వ శక్తుల వల్ల సామాన్య మానవులు బతుకులు దుర్భరంగా మారుతున్నాయి. బూర్జువా పార్టీలు పెట్టుబడిదారీ – సామ్రాజ్యవాద శక్తులకు ఊడిగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని మరింతగా అపహాస్యం చేస్తూ పీడిత ప్రజానీకాన్ని మరింతగా తీవ్ర దుర్భర స్థితిలోకి నెట్టివేస్తుండడాన్ని సమసమాజ స్వాప్నికులను తీవ్రంగా కలిచివేస్తుంది.

భారతదేశంలో కమ్యూనిస్ట్ పార్టీలలో అనేక చీలికలు సంభవించి అనేక కమ్యూనిస్ట్ పార్టీలుగా రూపాంతరం చెందుతున్న ఈ క్రమంలోనే ఇటీవల సి.పి.ఐ (ఎం-ఎల్) ప్రజాపంథా, పి.సి.సి సి.పి.ఐ (ఎం-ఎల్ ) మరియు సి.పి.ఐ (ఎం-ల్) రివల్యూషనరీ ఇన్షియేటివ్ మొదలైన మూడు విప్లవ పార్టీలు కలిసి సి.పి.ఐ (ఎం-ల్) మాస్‌లైన్ పార్టీగా ఆవిర్భావం కావడం గొప్ప ఊరటని కలిగించడమే కాకుండా చారిత్రక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ విలీనాన్ని ఒక గొప్ప ముందడుగుకు నాందీగాను పేర్కొనవచ్చు. అందువలన మారుతున్న ఆయా రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా నేడు దేశంలోని అన్ని కమ్యూనిస్ట్ పార్టీలు తమతమ సైద్ధాంతిక వర్గ విభేదాలను విడనాడి ఒకే కమ్యూనిస్ట్ పార్టీగా మరలా రూపాంతరం చెంది సమసమాజ స్థాపన దిశగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనది.

– జె.జె.సి.పి. బాబూరావు 94933 19690.

## ఎన్వాఫోలిమాబ్ లైసెన్స్ కోసం మూడు సంస్థల ఒప్పందం

ముంబై : భారతదేశం, ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికా, రష్యా, సిఐఎస్ మరియు లాటిన్ అమెరికాలో ఎన్వాఫోలి మాబ్కు లలో గ్లెన్మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ గ్లెన్మార్క్ స్పెషాలిటీ ఎస్ఏ జైన్సు ఆల్ఫామాబ్ బయోఫార్మాస్యూటికల్స్ కం.లి మరియు ఆల్ఫా 3తో లైసెన్స్ ఒప్పందంపై సంతకం చేస్తున్నట్లు ప్రకటించింది ఈ ఒప్పందం నిబంధనల ప్రకారం, భూభాగంలో ఆంకాలజీ సూచన కోసం ఎన్వాఫోలిమాబ్ను అభివృద్ధి చేయడానికి, నమోదు చేయడానికి, వాణిజ్యీకరించడానికి, జియాంగ్సు ఆల్ఫామాబ్ మరియు 3డి మెడ్ నుండి జిఎస్ఎపిప్రత్యేక లైసెన్సు పొందుతుంది ఒప్పందం పొడవునా విక్రయాల పనితీరు ఆధారంగా అదనపు ట్రిపుల్ డిజిట్ మిలియన్ యుఎస్డాలర్ మైలురాయి చెల్లింపులు మరియు సింగిల్-టుకు రాయల్టీ రుసుము -నికర అమ్మకాల స్థాయిని బట్టి రెండంకెల శాతం. గ్లెన్మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గ్లెన్ సల్దాన్హా మాట్లాడుతూ గ్లెన్మార్క్కి ఇది ఓమైలురాయి, ఈ ఒప్పందం ద్వారా, మేము ప్రపంచవ్యాప్తంగా సబ్-క్యూ సూత్రీకరణలో పిడి-ఎల్1కి వ్యతిరేకంగా మొదటి రీకాంబినెంట్ హ్యూమనైజ్డ్ సింగిల్ డొమైన్ యాంటీబాడీకి ప్రాప్యతను పొందుతాము.

## హైదరాబాద్లో గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్



హైదరాబాద్: యునెస్కో చేత క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రోనమీగా ఎంపిక చేయబడిన హైదరాబాద్లోని భోజన ప్రియులను ఆకట్టుకుంటూ గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్ గుజరాత్ టూరిజం నిర్వహించింది. ఈ ఫెస్టివల్ లో ప్రామాణికమైన గుజరాతీ వంటకాలను నగర వాసులు ఆస్వాదించారు. హోటల్ మేరిగోల్డ్లో నిర్వహించిన ఈ ఫుడ్ ఫెస్టివల్ గుజరాత్ యొక్క మహోన్నత పాక శాస్త్ర వారసత్వంలోకి అతిథులను తీసుకువెళ్లింది. అసలైన గుజరాతీ వంటకాల రుచిని అందించింది. గుజరాతీ ఆహార సంస్కృతిని ప్రతిబింబించే రీతిలో ఆకట్టుకునే ప్రదర్శనలతో హోటల్ ను అలంకరించారు. ఫుడ్ ఫెస్టివల్ లో అతిథులుగా పర్యాటక మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ప్రభాకర్ పసిపాటి, శ్రీశాంతి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, ప్రిన్సిపల్ నరేంద్ర, టాట్ సెక్రటరీ శ్రీనివాస్ , ఎస్ కె ఐ ఎల్ సెక్రటరీ మోహన్ , యుఎఫ్ టి సి చైర్మన్ సిరాజ్ ఉన్నారు.మినీ హాండ్వో, పత్రా, ఖాండ్వీ, ధోక్లా, ఖమాన్, ఫుల్వాడి, బటాటా వాడా మరియు మెథినా గోటా వంటి సాంప్రదాయ గుజరాతీ స్నాక్స్ని అందించడంతో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభమైంది. . అతిథులు కోబిజ్ నో సంభారో, సెవ్ తమేత ను షాక్, లసానియా బతక, రింగన్ నో ఓలో, వాల్, మగ్ నీ లచ్కో దాల్, భరేలీ దుంగలి ను షాక్, గుజరాతీ కాఢీ, రాజ్వాడి కాఢీ, భత్, ఫుల్కా రోటీ, బజ్రి నో రోట్లో, వఘారేలో రొట్లో, కచుంబర్, పాపడ్, మసాలా ఛష్ మరియు అథాను వంటి వంటకాలను సంతోషకరమైన సంభాషణల మధ్య, ఆస్వాదించారు. అతిథులు చుర్మా నా లడు, లాప్సి, అంగూరి బాసుంది, రాజ్భోగ్ మాహో, దూధి నో హాల్వో మరియు సుఖీ వంటి సాంప్రదాయ గుజరాతీ డెజర్ట్లను కూడా అందించారు. ఆకర్షణీయమైన వీడియోలు ప్రతి వంటకం యొక్క క్లిష్టమైన తయారీని ప్రదర్శించాయి.

### ఫిబ్రవరి 10, 2024న
## వివో ఇగ్నైట్ 2023 గ్రాండ్ ఫినాలే




విశ్వసనీయ గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో 'వివో ఇగ్నైట్: టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డ్స్ 2023'కు అపూర్వ స్పందనను ప్రకటించడానికి థ్రిల్లింగ్ గా ఉంది, 8-12 తరగతుల విద్యార్థుల నుండి 19,000 కి పైగా రిజిస్ట్రేషన్లు మరియు 4,000 కి పైగా వినూత్న ప్రాజెక్టులు పాల్గొన్నాయి. 'టెక్ ఫర్ గుడ్' థీమ్ కింద దేశవ్యాప్తంగా విద్యార్థులు వ్యక్తిగత/ గ్రూప్ ఎంట్రీలను సమర్పించి, సానుకూల సామాజిక ప్రభావాన్ని చూపడానికి వారి సమస్యా పరిష్కార విధానాన్ని ప్రదర్శించారు.

8-12 తరగతులకు ప్రారంభమయ్యే ఈ పోటీలు రెండు దశలుగా, గ్రాండ్ ఫినాలేగా జరుగుతాయి. ఫేజ్ 2 లో, టాప్ 200 జోనల్ విజేతలను లాట్ నుండి షార్ట్ లిస్ట్ చేశారు మరియు ప్రాజెక్ట్ డిస్ప్లే బోర్డుతో పాటు వారి ప్రోటోటైప్/ వర్కింగ్ మోడల్ యొక్క వీడియోను సమర్పించాల్సి ఉంటుంది.

మొదటి బహుమతి విజేతకు రూ.7 లక్షల నగదు బహుమతి, నలుగురు రన్నరప్లు రూ.14 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నారు. అవార్డుల సీజన్ నవంబర్ 25, 2023 న ప్రారంభమైంది మరియు ఇది ఫిబ్రవరి 10, 2024 న గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది.

## ఓలా 'యూనిటీ హెరిటేజ్ రైడ్'



బెంగళూరు : ఓలా ఎలక్ట్రిక్ 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఓలా యూనిటీ హెరిటేజ్ రైడ్ బ్యానర్తో భారీ కమ్యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించింది. రైడ్లో భాగంగా, ఓలా కమ్యూనిటీకి చెందిన వందలాది మంది సభ్యులు భారతదేశ వారసత్వం మరియు సంస్కృతిని ప్రోత్సహించడానికి విద్యుద్దీకరణ స్ఫూర్తి మరియు దేశభక్తి ఉత్సాహంతో దేశంలోని 26 నగరాల్లోని వారి సమీప వారసత్వ ప్రదేశానికి వెళ్లారు.

ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగాఈవీకి మారడానికి మరియు భారతదేశ ఈవీ విప్లవంలో చేరడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని అందజేస్తూ, ఓలా ఎలక్ట్రిక్ తన స్కూటర్ లైనప్పై రూ 25,000 వరకు విలువైన ఆఫర్లను అందించింది. జనవరి 31 వరకు చెల్లుబాటులో ఉంటుంది, కస్టమర్లు పొడిగించిన వారంటీపై భారీ 50% తగ్గింపు మరియు ఎస్1 ప్రో మరియు ఎస్1 ఎయిర్ మోడల్లపై రూ 2,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ను పొందవచ్చు. కొనుగోలుదారులు ఎంచుకున్న క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లపై రూ 5,000 వరకు తగ్గింపులను పొందవచ్చు, అయితే ఇతర ఫైనాన్స్ ఆఫర్లలో జీరో డౌన్ పేమెంట్, జీరో-ప్రాసెసింగ్ ఫీజు మరియు 7.99% తక్కువ వడ్డీ రేట్లు వంటి ఇతర డీల్లు ఉంటాయి. అదనంగా, ఎస్1 ఎక్స్+ ఫ్లాట్ రూ 20,000 తగ్గింపుతో రూ 89,999 వద్ద అందుబాటులో ఉంటుంది.

## సౌదీ అరేబియాకు స్వాగతం ప్రచారాన్ని ప్రారంభించిన సౌదీ టూరిజం



న్యూఢిల్లీ సౌదీ జాతీయ పర్యాటక బ్రాండ్ సౌదీ వెల్కమ్ టు అరేబియా ఫుట్బాల్ లెజెండ్ మరియు సౌదీ టూరిజం అంబాసిడర్ లియోనెల్ మెస్సీని కలిగి ఉన్న మరో గ్లోబల్ మార్కెటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది.

ఐరోపా, భారతదేశం మరియు చైనాలోని కీలకమైన లక్ష్య మార్కెట్లలో ప్రారంభించబడిన, గో బియాండ్ వాట్ యు థింక్ ప్రచారం వినియోగదారుల అంతర్దృష్టులపై ఆధారపడింది, ఇది గమ్యం గురించి ఇప్పటికీ సాధారణ అపోహలను వెల్లడించింది మరియు జరుగుతున్న అద్భుతమైన మరియు శక్తివంతమైన సాంస్కృతిక పరివర్తనను అనుభవించడానికి ప్రేక్షకులను ఆహ్వానిస్తుంది. సౌదీ అంతటా. సౌదీ గురించి తెలిసిన వారు టిక్టాక్ మరియు సోషల్ ఛానెల్లలో షేర్యువర్సౌదీ మరియు అరబిక్లో షేర్యువర్సౌదీ మరియు అరబిక్లో సానుకూల అనుభవాలు మరియు జ్ఞాపకాలను పంచుకోమని ప్రోత్సహించబడ్డారు.

తాజా సౌదీ వెల్కమ్ టు అరేబియా బ్రాండ్ ప్రచారం మూడు నెలల వ్యవధిలో యాక్టివేట్ చేయబడిన టీవీ, సోషల్, డిజిటల్ మరియు ఓటిపి వ్యూహాల కలయిక. సౌదీ టూరిజం దృక్కోణాలను విస్తృతం చేయడానికి మరియు పర్యాటకం ద్వారా సంస్కృతులను పెంపొందించడానికి చేపట్టిన కార్యక్రమాల శ్రేణిలో ఇది తాజాది.

ఈ ప్రచారం 2023 సెప్టెంబర్లో రియాద్లో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రారంభించబడిన యుఎన్ టూరిజం, 'టూరిజం ఓపెన్స్ మైండ్స్' ఇనిషియేటివ్కు ప్రాణం పోసింది, ఇది ప్రయాణీకులకు క్షితిజాలను విస్తరించడానికి మరియు ప్రపంచంలోని నిర్దేశించని మూలలను అన్వేషించడానికి బలవంతపు ఆహ్వానాన్ని అందిస్తుంది. ప్రభుత్వాలు మరియు పరిశ్రమలకు ప్రత్యేక ప్రతిజ్ఞ అందించారు, కొత్త మరియు తక్కువ ప్రశంసించబడిన గమ్యస్థానాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు, అయితే వినియోగదారులు 'కొత్త సంస్కృతులు మరియు గమ్యస్థానాలకు ఓపెన్ మైండ్తో ఉండాలని, ప్రయాణిస్తున్నప్పుడు హృదయపూర్వకంగా ఉంటారని' ప్రతిజ్ఞ చేశారు.

## జమ్మూ స్మార్ట్ సిటీలో టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బస్సులు



జమ్మూ : భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ లిమిటెడ్ జమ్ము స్మార్ట్ సిటీ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జమ్మూ స్మార్ట్ సిటీ లిమిటెడ్కి అత్యాధునిక అల్ట్రా ఈవిఎయిర్ కండిషన్డ్ ఎలక్ట్రిక్ బస్సులను డెలివరీ చేసినట్లు ప్రకటించింది. , టాటా మోటార్స్ గ్రూప్ కంపెనీ. జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ నేతృత్వంలోని చొరవ, జమ్మూలో పర్యావరణపరంగా స్థిరమైన ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్గార రహిత టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బస్సులు భారతదేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తయారు చేయబడ్డాయి, అధునాతన సౌకర్యాలను కలిగి ఉంటాయి మరియు అత్యాధునిక విద్యుత్ శక్తి వ్యవస్థల ద్వారా శక్తిని పొందుతాయి. దీని డిజైన్ భద్రత, సౌకర్యం మరియు సౌలభ్యంపై దృష్టి పెడుతుంది, జమ్మూ నివాసితులకు నమ్మదగిన మరియు జీరో-ఎమిషన్ ఇంట్రా-సిటీ కమ్యూటింగ్ సొల్యూషన్లను అందిస్తోంది. జమ్మూ మరియు శ్రీనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ల కోసం 12 సంవత్సరాల కాలానికి శ్రీనగర్లో 100 ఎలక్ట్రిక్ బస్సులు మరియు జమ్మూలో 100 ఎలక్ట్రిక్ బస్సులను సరఫరా చేయడానికి, నిర్వహించడానికి మరియు ఆపరేట్ చేయడానికి ఎలక్ట్రిక్ బస్సుల డెలివరీ దాని పెద్ద ఆర్డర్ అందుకుంది.

భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే , గౌరవ లెఫ్టినెంట్ సమక్షంలో హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈ నౌకాదళాన్ని ఫ్లాగ్-ఆఫ్ చేసారు. జమ్మూ కాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన పార్లమెంట్ సభ్యుడు జుగల్ కిషోర్ శర్మ మరియు గులాం అలీ ఖతానా, అజయ్ భల్లా (ఐఎఎస్), భారత ప్రభుత్వ హోం శాఖ కార్యదర్శి, అటల్ దుల్లూ (ఐఎఎస్), జమ్మూ కాశ్మీర్ ప్రధాన కార్యదర్శి సహా గౌరవనీయ ప్రముఖులు పాల్గొన్నారు. , శ్రీమతి మన్దీప్ కౌర్ (ఐఎఎస్), కమీషనర్ సెక్రటరీ తో పాటు జమ్ము కాశ్మీర్ ఇతర అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు మునిసిపల్ కార్పొరేషన్ జమ్మూ, జమ్మూ స్మార్ట్ సిటీ లిమిటెడ్ మరియు టాటా మోటార్స్ ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జమ్మూ స్మార్ట్ సిటీ లిమిటెడ్ సిఈఓ రాహుల్ యాదవ్ (ఐఎఎస్) మాట్లాడుతూ జమ్మూ స్మార్ట్ సిటీ లిమిటెడ్ ఎలక్ట్రిక్ బస్సుల పరిచయంతో జమ్మూలో రవాణాను మెరుగుపరచడానికి కట్టుబడి ఉంది. మాస్ మొబిలిటీని పెంపొందించడం, ప్రయాణీకులకు ఎక్కువ యాక్సెస్ మరియు సౌలభ్యంతో పాటు భద్రత మరియు స్థిరత్వాన్ని పెంచడం. ఈ అధునాతన బస్సులు కఠినమైన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా నగరం యొక్క గాలి నాణ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో కూడిన సామూహిక కార్యక్రమాలకు కూడా దోహదపడతాయి. టాటా మోటార్స్ యొక్క ఎలక్ట్రిక్ బస్సును ఫ్లాగ్ ఆఫ్ చేయడం కార్బన్ పాదముద్రను తగ్గించడానికి మరియు పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి జమ్మూ స్మార్ట్ సిటీ యొక్క నిబద్ధతకు అనుగుణంగా ఉందన్నారు

## గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ పొందిన ఎల్జి ఎలక్ట్రానిక్స్ఇండియా




భారతదేశపు ప్రముఖ వినియోగదారు మన్నికైన బ్రాండ్ ఎల్జి ఎలక్ట్రానిక్స్,, ఇది భారతదేశంలో పని చేయడానికి గ్రేట్ ప్లేస్ ఎగా ధృవీకరించబడిందని ప్రకటించింది. ఈ ధృవీకరణ నిజంగా సానుకూల మరియు విశ్వసనీయమైన కార్యాలయాన్ని పెంపొందించడంలో కంపెనీ యొక్క తిరుగులేని నిబద్ధతను హైలైట్ చేస్తుంది.

గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ అనేది తమ ఉద్యోగుల కోసం అత్యుత్తమ పని వాతావరణాన్ని సృష్టించడంలో రాణిస్తున్న సంస్థలకు ప్రతిష్టాత్మకమైన గుర్తింపు. గ్రేట్ ప్లేస్ టు వర్క్ ట్రస్ట్ ఇండెక్స్ ఎంప్లాయీ సర్వేను కలిగి ఉన్న సమగ్రమైన రెండు-దశల ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా దీనిని సాధించింది, ఉద్యోగులు తమ కార్యాలయాన్ని ఎలా చూస్తారో మరియు కఠినమైన సంస్కృతి ఆడిట్ని, ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా ఎలా చూస్తారో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ మార్గం.

ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా ఎమ్డి హాంగ్ జు జియోన్ మాట్లాడుతూ మా ఉద్యోగులు వ్యక్తిగతంగా మరియు వృత్తిపరంగా అభివృద్ధి చెందే వాతావరణాన్ని పెంపొందించడానికి మా నిబద్ధతను ధృవీకరిస్తూ, గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ను అందుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ సర్టిఫికేషన్ ఉద్యోగి-కేంద్రీకృత కార్యక్రమాల పట్ల మా నిబద్ధతకు ప్రాధాన్యత ఇవ్వడానికి మా కొనసాగుతున్న ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది, సానుకూల కార్యాలయ సంస్కృతిని పెంపొందించడంలో నిరంతర ప్రయత్నాలను నిర్ధారిస్తుందన్నారు.

ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా ఎక్స్యూట్ హెచ్ఆర్ హెడ్ జ్యానం కిమ్-మాట్లాడుతూ ఈఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్లు, ఇది ఉద్యోగిని మాత్రమే కాకుండా వారి కుటుంబాలు మరియు సమాజాన్ని కూడా గౌరవిస్తుంది అని వ్యాఖ్యానించారు. మా లక్ష్యం స్పష్టంగా ఉంది - ఎల్జి ఎలక్ట్రానిక్స్ను భారతదేశంలో అత్యంత ఇష్టపడే బ్రాండ్గా మార్చడం మరియు దానిని సాధించడం కోసం మేము ఉద్యోగుల సంతృప్తిని పెంపొందించడానికి మరియు భారతీయ సమాజానికి అర్థవంతమైన సహకారాన్ని అందించడానికి నిరంతరం కృషి చేస్తాము అని ఆయన అన్నారు.

### వింగ్స్ ఇండియా 2024లో ఏరోస్పేస్ ఎక్సలెన్స్ను మరింత మెరుగుపరచిన
## వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్



గ్లోబల్ ఏవియేషన్ మరియు ఏరోస్పేస్ పరిశ్రమలో కీలకమైన కార్యక్రమం, వింగ్స్ ఇండియా 2024. ఆవిష్కరణ మరియు సహకారాన్ని ప్రదర్శిస్తూ జనవరి 18 నుండి 21 వరకు ఇది హైదరాబాద్ లో జరిగింది. వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, క్రెసెండో వరల్డ్వైడ్ భాగస్వామ్యంతో, ఈ కార్యక్రమం ను మహోన్నత శిఖరాలకు తీసుకువెళ్ళింది.

వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్లో బిజినెస్ డెవలప్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ రాడి సిమియోనోవా మాట్లాడుతూ భారతదేశం-వాషింగ్టన్ సంబంధాలు మరియు వింగ్స్ ఇండియా 2024 యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. వాషింగ్టన్ స్టేట్ యొక్క ఏరోస్పేస్ హబ్ బలాలను ప్రదర్శించడం తో పాటుగా యుఎస్ విస్తరణ అవకాశాల గురిం చి భారతీయ వ్యాపారాల నుండి నేర్చుకోవడం పట్ల రాడి హర్షం వ్యక్తం చేశారు. యునైటెడ్ స్టేట్స్లో తమ ప్రవేశాన్ని మరియు వృద్ధిని ఎలా సులభతరం చేయగలదో అర్థం చేసుకోవడంలో భారతీయ వ్యాపారాలకు సహాయం చేయడానికి క్రెసెండో వరల్డ్వైడ్తో భాగస్వామ్యాన్ని ఆయన నొక్కిచెప్పారు. సియాటిల్లో మొదటి భారతీయ కాన్సులేట్ను ప్రారంభించడం ద్వారా మెరుగైన ఆర్థిక మరియు సాంస్కృతిక సంబంధాల కోసం వాషింగ్టన్ స్టేట్ మరియు భారతదేశం మధ్య ప్రత్యక్ష మార్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా 2024లో దౌత్య సంబంధాలను బలోపేతం చేసే ప్రణాళికలను కూడా రాడి ప్రస్తావించారు.

వింగ్స్ ఇండియా 2024లో గ్లోబల్ ఏవియేషన్ పరిజ్ఞానం బోయింగ్ మరియు ఎయిర్బస్ వంటి పరిశ్రమ దిగ్గజాల నుండి రాబోయే ప్రాజెక్ట్లను వెల్లడించారు.

క్రెసెండో వరల్డ్వైడ్ మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ జాదవ్, ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ సహకారాలలో యునైటెడ్ స్టేట్స్ మరియు ఇండియాల మధ్య అంతర్గత సహకారాన్ని నొక్కి చెప్పారు. భారతదేశంలో రెండవ అతిపెద్ద ఇంజనీరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సదుపాయాన్ని బోయింగ్ ఇటీవల ప్రారంభించడాన్ని ఆయన వెల్లడించారు. రెండు దేశాల నుండి చిన్న మరియు మధ్య తరహా సంస్థల మధ్య సహకారం, వాషింగ్టన్, సియాటెల్కు భారతీయ ఏరోస్పేస్ కంపెనీల ప్రతినిధి బృందం పర్యటనను సులభతరం చేయడానికి జాదవ్ ప్రణాళికలను కూడా వివరించారు.

## గిఫ్ట్ వార్ మత్ 200,000 దుప్పట్లను పంపిణీ

గురుగ్రామ్ : 'గిఫ్ట్ వార్మ్త్' యొక్క 9వ ఎడిషన్ను ప్రారంభించినట్లు ప్రముఖ డీకార్బనైజేషన్ సొల్యూషన్స్ కంపెనీ అయిన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ పీఎల్సీ తెలిపింది. తట్టుకోలేని చలికాలంలో ఇది సమాజం లోని అట్టడుగు వర్గా లకు మద్దతు ఇచ్చే ప్రయత్నమే ఈ కార్యక్రమం. ఈ సంవత్సరం, దిల్లీ ఎన్సీఆర్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఉత్తరాఖండ్తో సహా దేశమంతటా వివిధ రాష్ట్రాలలో 200,000 దుప్పట్లను పంపిణీ చేయడానికి రెన్యూ స్థానిక పరిపాలన సంస్థలతో చేతులు కలిపింది. చలి ఎక్కువగా ఉండే సమయంలోనూ, పేదలపై ఈ కార్యక్రమం ప్రభావం గరిష్ఠంగా ఉండేలా చూసేందుకు దుప్పటి పంపిణీ కార్యక్రమం జనవరి వరకు కొనసాగుతుంది. ఈ సంవత్సరం, రెన్యూ ఈ ప్రాంతంలో 19,000 దుప్పట్లను పంపిణీ చేసింది.సస్టైనబిలిటీ సహ వ్యవస్థాపకురాలు, చైర్పర్సన్ వైశాలి నిగమ్ సిన్హా మాట్లాడుతూ, శీతోష్ణస్థితి సంక్షోభం ఇటీవలి సంవత్సరా లలో చలి గాలుల తీవ్రతను అధికం చేసింది. తీవ్రమైన శీతోష్ణస్థితి హెచ్చుతగ్గుల కారణంగా లక్షలాది మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కమ్యూనిటీలకు తిరిగి ఇవ్వడాన్ని రెన్యూలో మేం ఎల్లప్పుడూ విశ్వసిస్తున్నాం. అన్నారు

## సూచీల బిగ్ జంప్
### సెన్సెక్స్ 1240 పాయింట్లు, నిఫ్టీ 385 పాయింట్లు లాభం



ముంబయి: గతవారం డీలాపడిన మన మార్కెట్లు.. ఈ వారం బౌన్స్ బ్యాక్ అయ్యాయి. సోమవారం నాటి ట్రేడింగ్లో భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ కౌంటర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ఊతమిచ్చింది. గత వారం తీవ్ర అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్న హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్ షేర్లు రాణించాయి. దీంతో సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 21,700 మార్కు ఎగువన ముగిసింది.

ఉదయం సెన్సెక్స్ 70,968.10 (క్రితం ముగింపు 70,700.67) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 72,010.22 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1240.90 పాయింట్ల లాభంతో 71,941.57 వద్ద ముగిసింది. నిఫ్టీ 385.00 పాయింట్ల లాభంతో 21,737.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.14గా ఉంది. సెన్సెక్స్లో ఐటీసీ, ఇన్ఫీ, జేఎస్డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ 83.35 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం ధర 2027 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపరుల విక్రయాలు, క్రూడాయిల్ ధరలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి.

## మహీంద్రా ఆటోమోటివ్ డ్రైవర్స్ ఆఫ్ చేంజ్




ముంబై : దేశవు ప్రముఖ ఎస్యూవి తయారీదారు మహీంద్రా మహీంద్రా లిమిటెడ్, ఇండియా టుడే గ్రూప్తో కలిసి, మహీంద్రా రైజ్ డ్రైవర్స్ ఆఫ్ చేంజ్ కార్యక్రమాన్ని సగర్వంగా ఫ్లాగ్ చేసింది. గణతంత్ర దినోత్సవం 2024 కోసం 'విక్షిత్ భారత్' థీమ్కు అనుగుణంగా. ఈ కార్యక్రమం 'నారీ శక్తి' యొక్క స్వరూపులుగా వారి పాత్రను జరుపుకుంటూ, అభివృద్ధి చెందిన మరియు సమగ్ర సమాజం వైపు భారతదేశం యొక్క పురోగతిలో చోదక శక్తిగా మహిళలపై దృష్టి సారించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం పురోగతి మరియు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వివిధ రంగాలకు చెందిన మహిళల సహకారాన్ని ఈ చొరవ గౌరవిస్తుంది. ఈ అసాధారణ మహిళలు మహీంద్రా యొక్క రైజ్ ఫిలాసఫీ యొక్క ప్రధాన స్తంభాలతో వారి సమలేఖనం ఆధారంగా ఎంపిక చేయబడ్డారు – మరింత సమాన ప్రపంచం కోసం ఎదగండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండండి మరియు విలువను సృష్టించడానికి ఎదగండి, సానుకూల మార్పును నడిపించే నిబద్ధతతో. ఈ మహిళలు అడ్డంకులను సవాలు చేయడమే కాకుండా ఈ ప్రక్రియలో ఇతరులను శక్తివంతం చేయడం ద్వారా సమాజంలో మార్పును కూడా తెచ్చారు. ఈ మహిళలు రక్షణ, క్రీడలు, సంగీతం, పోలీస్ ఫోర్స్, సామాజిక మరియు పర్యావరణ కార్యకర్తలు వంటి విభిన్న రంగాలకు చెందినవారు ఉన్నారు..

**fincare** Small Finance Bank | **Registered Office:** 301-306, 3rd Floor, ABHIJEET -V, Opp. Mayor's Bungalow, Law Garden Road, Mithakhali, Ahmedabad - 380006, Gujarat. **www.fincarebank.com**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from Fincare Small Finance Bank Ltd ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **05 February 2024 between 11:00 AM - 03:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://gold.samil.in)**

**ADDANKI** - 23660001147985 | **AKIVIDU** - 23660000643509 | **ALLAGADDA** - 23660000616481 23660000649258 23660000742003 23660000749210 23660000990964 23660001044829 23660001596179 23660001596379 23660001607811 23660001640667 | **AMALAPURAM** - 23660000590967 23660001237496 | **ANAKAPALLE** - 23660000966251 23660001175932 23660001567764 23660001628901 | **ANANTHAPUR** - 23660000538087 23660000579859 23660000616131 23660000616531 | **ATMAKUR** - 23660001158184 | **BADVEL** - 23660000652032 | **BHAVANIPURAM-VIJAYAWADA** - 23660001558752 23660001649311 | **BOBBILI** - 23660000564167 23660000576954 23660000581774 23660000619385 23660000630213 23660001140818 | **CHIRALA** - 23660000564777 23660000712760 | **DARSI** - 23660000540783 23660001562383 | **GIDDALUR** - 23660000606480 23660001034828 | **GUDIVADA** - 23660000606240 | **GUNTAKAL** - 23660000554466 23660000584139 23660000607458 23660000650745 23660000652402 23660001181520 | **GUNTUR ARUNDALPET** - 23660000602407 23660001034078 23660001224391 23660001602340 | **JANGAREDDIGUDEM** - 23660001634019 | **KADAPA** - 23660001237336 | **KAKINADA SURYARAO PETA** - 23660000632570 23660001532371 | **KALYANDURG** - 23660000617239 | **KANIGIRI** - 23660000555224 | **KAVALI** - 23660000610822 | **KOVUR** - 23660001028360 23660001720037 | **KURNOOL** - 23660000545613 23660000643709 23660000653820 23660001197290 23660001631314 | **MACHILIPATNAM** - 23660001230909 23660001630616 | **MADANAPALLI -CTM ROAD** - 23660000562591 23660000563179 23660000597774 23660000597854 23660000741664 23660001001261 23660001006992 23660001259154 | **MARKAPUR** - 23660000546742 23660000565315 23660001542692 | **MURALI NAGAR-VISAKHAPATNAM** - 23660001213752 23660001231967 23660001618270 | **NAIDUPETA** - 23660000615423 23660001572774 | **NANDIGAMA** - 23660000592303 | **NANDIKOTKUR** - 23660000596356 23660001195013 | **NANDYAL** - 23660001595511 23660001659342 | **NARASANNAPETA** - 23660000551312 23660001524536 | **NELLORE-BV NAGAR** - 23660001654091 | **ONGOLE** - 23660001054760 23660001676859 | **PALACOLE** - 23660000620203 23660001238584 23660001334343 | **PEDDAPURAM** - 23660000597104 | **PIDUGURALLA** - 23660000608586 | **PONNUR** - 23660000602767 23660001201854 | **RAJAM** - 23660000529654 23660000791429 23660000860830 23660000921786 23660001251599 | **RAJAMPET** - 23660000550943 23660000584169 | **RAJANAGARAM** - 23660000560514 23660001629509 | **SUJATHA NAGAR-ONGOLE** - 23660000614444 23660001560927 | **TADEPALLIGUDEM** - 23660000588022 23660000588522 23660000707760 | **TADPATRI** - 23660000652272 23660000928983 | **TANUKU** - 23660001534077 | **TIRUPATI - RC ROAD** - 23660001557883 | **TIRUVURU** - 23660001566936 23660001632713 | **TUNI** - 23660000603425 23660000637831 23660000992431 23660001011222 23660001011592 23660001248095 23660001578533 23660001607431 | **VIJAYAWADA PATAMATA** - 23660000535863 23660000548488 23660000574698 23660000579339 23660000639917 23660000692585 23660000692745 23660001140738 | **VISAKHAPATNAM DWARAKANAGAR** - 23660000571093 23660000583841 23660001045247 23660001175962 23660001666458 23660001700235 | **VIZIANAGARAM** - 23660000613496 23660000636963 23660001691390 | **YEMMIGANUR** - 23660000536201 23660000988129 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
Fincare Small Finance Bank



# మాల్దీవుల అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం!

మాల్దీవులు.. మాల్దీవుల అధికారపార్టీ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ పై తీవ్రమైన అసమ్మతి పెరుగుతోంది. దీంతో దేశ రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. తాజాగా మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుకు చెందిన అధికార పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్పై ప్రతిపక్ష మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీ అభిశంసన తీర్మానం ప్రవేశపట్టడానికి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ దేశ మీడియా సోమవారం పలు కథనలు ప్రచురించింది. ప్రతిపక్ష మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీ(ఎండీపీ), మరో భాగస్వామ్య పార్టీకి చెందిన ఎంపీలందరితో అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతానికి ప్రతిపక్ష ఎండీపీ అభిశంసన తీర్మానాన్ని ఇంకా పార్లమెంట్లో సమర్పించలేదు.

అయితే ఆదివారం మల్దీవుల పార్లమెంట్లో అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానం ఘర్షణకు దారితీసింది. తీర్మానం ఓటింగ్ను ప్రతిపక్ష ఎంపీలు అడ్డుకున్నారు. అక్కడితో ఆగకుండా స్పీకర్ను వ్యతిరేకంగా నిరసనకు దిగారు. దీంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

అధికార, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పార్లమెంట్లోనే తన్నుకున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రతిపక్ష పార్టీలు అన్ని మహ్మద్ మొయిజ్జు ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం ప్రవేశపట్టడానికి సిద్ధమైనట్లు సమాచారం.

# మీతో మీరే పోటీ పడండి- ఇతరులతో కాదు

● పరీక్షా పే చర్చ కార్యక్రమంలో విద్యార్థులకు మోడీ సలహా ● రోజుకు 15 గంటలు చదవాలని ఒత్తిడి చేయడం మంచిది కాదు ● పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని తల్లిదండ్రులకు సూచన ● విద్యార్థులపై మూడు రకాల ఒత్తిడులుంటాయి ● ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని ఉపాధ్యాయులకు పిలుపు



న్యూఢిల్లీ : పరీక్షల సమయంలో విద్యార్థులపై తల్లిదండ్రులు ఒత్తిడి పెంచకూడదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టును వారి విజిటింగ్ కార్డులుగా తల్లిదండ్రులు పరిగణించకూడదని పేర్కొన్నారు. వివిధ పరీక్షలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. దిల్లీలోని భారత్ మండపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు మోదీ. విద్యార్థులు తమతో తామే పోటీ పడాలని, ఎదుటివారితో కాదని స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులు చూడాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు ప్రతిసారి వారి పిల్లలకు తోటి విద్యార్థుల గురించి ఉదాహరణలు ఇస్తుంటారు. ఎప్పుడూ ఇతరుల గురించి చెబుతుంటారు. దయచేసి తల్లిదండ్రులు ఈ విషయాల నుంచి దూరంగా ఉండండి. కొందరు తల్లిదండ్రులు జీవితంలో సఫలీకృతం కానప్పటికీ, వారి విజయాల గురించి ప్రపంచానికి చెప్పడానికి ఏమీ లేనప్పటికీ పిల్లల రిపోర్ట్ కార్డులను విజిటింగ్ కార్డుగా మారుస్తారు. ఎవరినైనా కలిస్తే పిల్లల గురించి చెబుతారు. ఈ తరహా విధానం వల్ల పిల్లల మనస్సులో తామే తల్లిదండ్రులకు అన్నీ అనే భావన ఏర్పడుతుంది.

రోజుకు 15 గంటలు చదవాలని ఒత్తిడి చేయడం మంచిది కాదు. పరీక్షల ఒత్తిడి అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ సొంత పద్ధతులు పాటించాలి. ఎలాంటి ఒత్తిడినైనా మనం ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోగలగాలి. ఏదైనా చల్లని ప్రదేశానికి వెళ్తే అక్కడి పరిస్థితులకు తగ్గట్టుగా మనల్ని మనం మార్చుకుంటాం. అదే విధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలి. చదివే సమయాన్ని క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలి. రాత్ర నిద్ర పోకుండా చదవడం వల్ల ఒత్తిడి మరింత పెరుగుతుంది. పిల్లలను వారి స్నేహితులతో పోల్చి ఇబ్బంది పెట్టడం సరికాదు. చిన్న చిన్న లక్ష్యాలు పెట్టుకుని ముందుకెళ్లాలి. అని , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సాధారణంగా విద్యార్థుల్లో మూడు రకాల ఒత్తిడి నెలకొంటుందని ప్రధాని పేర్కొన్నారు. పెద్దల నుంచి, తల్లిదండ్రుల నుంచి వచ్చే ఒత్తిడికి తోడు విద్యార్థులు తమపై స్వయంగా ఒత్తిడి పెంచుకుంటున్నారని తెలిపారు. చిన్న చిన్న లక్ష్యాలు పెట్టుకుంటే ఒత్తిడి ఉండదని వారికి సూచించారు మోదీ. క్రమంగా ప్రదర్శనను మెరుగుపర్చుకుంటూ వెళ్తే పరీక్షల సమయానికి పూర్తిగా సన్నద్ధం కావొచ్చని పేర్కొన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు నిర్దేశిస్తారని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులు గతం కంటే ఎక్కువగా సృజనాత్మకతతో ఆలోచిస్తున్నారని తెలిపారు. మొబైల్కు రీఛార్జ్ అవసరమైనట్టే శరీరానికి కూడా రీఛార్జ్ చాలా ముఖ్యమని మోదీ పేర్కొన్నారు. శరీర ఆరోగ్యానికి నిద్ర చాలా కీలకమని చెప్పారు. 'పడుకునే సమయాన్ని రీల్స్ చూడటానికి ఉపయోగించకండి. నేను బెడ్పై వాలిపోయిన 30 సెకన్లలోనే నిద్రలోకి జారుకుంటాను. మెలకువగా ఉంటే 100 శాతం ఏకాగ్రతతో పని చేస్తాను. నిద్రతో పాటు పోషకాహారం కూడా చాలా ముఖ్యం. అవసరమైన న్యూట్రిషన్ ఉండే ఆహారం తీసుకోవాలి. సమతుల్యమైన ఆహారం తీసుకుంటూ వ్యాయామం చేస్తూ ఉండాలి' అని మోదీ సలహా ఇచ్చారు.

**'విద్యార్థులతో మమేకం కావాలి'**

విద్యార్థులతో ఉపాధ్యాయుల సంబంధాలు స్కూల్లో తొలి రోజు నుంచి పరీక్షల వరకు కొనసాగాలని మోదీ పేర్కొన్నారు. అప్పుడే విద్యార్థులకు పరీక్షల్లో ఒత్తిడి ఉండదని చెప్పారు. సిలబస్ వరకే పరిమితం కాకుండా విద్యార్థులతో మమేకం కావడం ముఖ్యమని తెలిపారు. అప్పుడే విద్యార్థులు తమ చిన్న చిన్న సమస్యలను కూడా ఉపాధ్యాయులతో చెప్పుకోగలుగుతారని అన్నారు. వారి సమస్యలను శ్రద్ధగా విని పరిష్కారం చూపిస్తేనే విద్యార్థులు పైకి ఎదుగుతారని చెప్పారు.



## అనర్హత పిటిషన్లపై స్పీకర్‌కు
# సుప్రీంకోర్టు డెడ్‌లైన్

● పార్టీ చీలికలపై ఎన్సీపీ శరద్ పవార్ వర్గం వేసిన పిటిషన్
● ఎన్సిపి అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు
● ఫిబ్రవరి 15వ తేదీని తాజా గడువుగా నిర్ణయించిన అత్యున్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లకు సంబంధించి నిర్ణయం తీసుకునేందుకు మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్కు సుప్రీంకోర్టు గడువు పొడిగించింది. ఫిబ్రవరి 15వ తేదీని తాజా గడువుగా నిర్ణయించింది. ఎన్సీపీ శరద్ పవార్ వర్గం వేసిన పిటిషన్పై తొలుత జనవరి 31వ తేదీని గడువుగా అత్యున్నత న్యాయస్థానం విధించింది. అయితే మరింత గడువు కావాలని స్పీకర్ నార్వేకర్ విజ్ఞప్తి చేయడంతో కోర్టు మరోసారి గడువును పొడిగించింది. అజిత్ పవార్ వర్గంపై అనర్హత వేటు వేసే విషయంలో కచ్చితమైన నిర్ణయం తీసుకునేలా స్పీకర్ను ఆదేశించాలని సుప్రీంకోర్టు శరద్ పవార్ వర్గం అభ్యర్థించింది. దీనిపై స్పీకర్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదన వినిపిస్తూ, ఎన్సీపీ వ్యవహారాన్ని పరిష్కరించే పనిలోనే స్పీకర్ ఉన్నారని, సమగ్రంగా సమీక్షించి సముచిత నిర్ణయం తీసుకునేందుకు మరో మూడు వారాలు గడువు పొడిగించాలని కోరారు. శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ నుంచి అజిత్ పవార్ సారథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఇటీవల ఫిరాయింపులకు పాల్పడ్డారు. బీజేపీతోనూ, మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ షిండే సారథ్యంలోని శివసేనతోనూ పొత్తు పెట్టుకున్నారు. దీంతో అజిత్, 8 మంది ఎమ్మెల్యేలపై శరద్ పవార్ ఎన్సీపీ అనర్హత పిటిషన్లు వేసింది. అయితే మెజారిటీ ఎన్సీపీ ఎమ్మెల్యేలు తనతోనే ఉన్నందున తమదే నిజమైన ఎన్సీపీ అని అజిత్ పవార్ వాదిస్తున్నారు. ఎన్సీపీ పేరు, ఎన్నికల గుర్తు తమదేనంటూ అజిత్ వర్గం దాఖలు చేసిన పిటిషన్పై భారత ఎన్నికల కమిషన్ కూడా ప్రస్తుతం విచారణ జరుపుతోంది.

# ఈడీ విచారణకు లాలూ

## ఎన్డీఏ సర్కార్ ఏర్పాటైన మరుసటి రోజే



పట్నా... బిహార్లో ఎన్డీఏ సర్కార్ కొలువుదీరిన మరుసటి రోజే ఆసక్తికర పరిణామం జరిగింది. ల్యాండ్ ఫర్ జాబ్ కేసులో ఈడీ విచారణకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ హాజరయ్యారు. పట్నాలోని ఈడీ కార్యాలయానికి లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమార్తె మిసా భారతితో కలిసి వచ్చారు. ఈడీ విచారణకు లాలూ– ఎన్డీఏ సర్కార్ ఏర్పాటైన మరుసటి రోజే పట్నా... బిహార్లో ఎన్డీఏ సర్కార్ కొలువుదీరిన మరుసటి రోజే ఆసక్తికర పరిణామం జరిగింది. ల్యాండ్ ఫర్ జాబ్ కేసులో ఈడీ విచారణకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ హాజరయ్యారు. పట్నాలోని ఈడీ కార్యాలయానికి లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమార్తె మిసా భారతితో కలిసి వచ్చారు. ఆ సమయంలో ఈడీ కార్యాలయానికి ఆర్జేడీ కార్యకర్తలు, లాలూ మద్దతుదారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. లాలూకు అనుకూలంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. లాలూ ప్రసాద్ యాదవ్ విచారణ నిమిత్తం ఈడీ ఎదుట హాజరుకావడంపై ఆయన కుమార్తె, ఆర్జేడీ ఎంపీ మిసా భారతి మీడియాతో మాట్లాడారు. 'ఇది కొత్త విషయం కాదు.

తమతో(బీజేపీని ఉద్దేశించి) రాని వారికి ఈ శుభాకాంక్షల కార్డు పంపుతోంది. ఏదైనా ఏజెన్సీ మా కుటుంబాన్ని పిలిచినప్పుడల్లా మేము అక్కడికి వెళ్లి వారికి సహకరిస్తాం. వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తాం. అని తెలిపారు. భూములు తీసుకుని బదులుగా రైల్వే ఉద్యోగాలు కట్టబెట్టారన్న ఆరోపణలతో లాలూ, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్కు మనీ లాండరింగ్ కేసులో ఇటీవల ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో లాలూ ప్రసాద్ యాదవ్ పట్నా కార్యాలయంలో ఈడీ విచారణకు సోమవారం హాజరయ్యారు.

# ప్రజలే నీతీశ్‌కు బుద్ధి చెబుతారు

## నీతీశ్ కుమార్‌పై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మండిపాటు



ముంబయి: బిహార్లో మహాకూటమికి వీడ్కోలు పలికిన నీతీశ్ కుమార్ భాజపాతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడంపై విమర్శలు తలెత్తుతున్నాయి. దీనిపై ఎన్సీపీ అధినేత శరద్పవార్ స్పందిస్తూ నీతీశ్ చర్యపై మండి పడ్డారు. ఆదివారం జరిగిన ఓ సమావేశంలో ఆయన విమర్శలు గుప్పించారు. ఇంతకాలం భాజపాకు వ్యతిరేకంగా మాట్లాడిన నీతీశ్ కుమార్కు ఒక్కసారిగా ఏం జరిగిందో తెలియట్లేదు. భాజపా మినహా మిగిలిన పార్టీలతో బిహార్లో సమావేశం ఏర్పాటుచేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. పట్నాలో ఏం జరిగినా.. రోజుల వ్యవధిలో ఇలాంటి పెనుమార్పు ముందెన్నడూ చూడలేదు. ఆయన భాజపాతో చేతులు కలుపుతారని అసలు ఊహించలేదు. మళ్లీ ఎన్డీయేతో పొత్తు పెట్టుకోవడంపై ఆయనకే స్పష్టత లేదు. దీనికి బదులుగా భవిష్యత్తులో ప్రజలు నీతీశ్కు తగిన గుణపాఠం చెబుతారు. మరోవైపు నీతీశ్ కుమార్ చర్యపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడుతోంది. భారత్ జోడో న్యాయ్ యాత్ర నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే రాజకీయ నాటకం ఆడుతున్నారని పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ అన్నారు. కొందరు ప్రతిరోజూ ఎన్నో రంగులు మారుస్తున్నారు. దీంతో ఊసరవెల్లి కూడా కొత్త రంగుల కోసం వెతుకోవాల్సి వస్తోంది అని ఎక్స్ (ట్విటర్) వేదికగా ఎద్దేవా చేశారు. నీతీశ్ కుమార్ తమకు ద్రోహం చేశారని.. సరైన సమయంలో బిహార్ ప్రజలు ఆయనకు బుద్ధి చెబుతారని అన్నారు.

# మూడో ప్రపంచయుద్ధం అంచున ఉన్నాం

● అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక ● బైడెన్ విదేశీ విధానంపై తీవ్ర విమర్శలు



వాషింగ్టన్ ... జోర్డాన్లోని తమ దేశ సైనిక స్థావరంపై డ్రోన్ దాడుల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోవడాన్ని అమెరికా తీవ్రంగా పరిగణించింది. వీటికి దీటుగా స్పందిస్తామని అధ్యక్షుడు జో బైడెన్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ పరిణామాలపై స్పందించిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్రరాజ్యానికి ఇదో భయంకరమైన రోజు అన్నారు. బైడెన్ విదేశీ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. అమెరికా బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నామని హెచ్చరించారు. తాను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటి ఘటనలు చోటుచేసుకునేవి కాదన్నారు. బైడెన్ ప్రభుత్వ బలహీనత కారణంగా ఈ విషాదం చోటుచేసుకుంది. నేను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటిది సంభవించే అవకాశమే లేకపోయేది.

ఉక్రెయిన్ యుద్ధం కూడా జరిగేది కాదు. ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనేది. దీనికి విరుద్ధంగా.. ప్రస్తుతం మనం మూడో ప్రపంచ యుద్ధం (   ) అంచున ఉన్నాం అని సొంత సామాజిక మాధ్యమం ట్రూత్లో డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను పదవి నుంచి దిగిపోయే సమయానికి ఇరాన్ చాలా బలహీనంగా ఉండేదన్నారు. కానీ, బైడెన్ వచ్చిన తర్వాత ఆ దేశానికి వేలకోట్ల డాలర్లు వెళ్తున్నాయని, తద్వారా మధ్యప్రాచ్యంలో రక్తపాతానికి కారణమవుతోందని ఆరోపించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను బైడెన్ ప్రభుత్వం తిప్పికొట్టింది. జాతీయ భద్రతను రాజకీయం చేయాలని ప్రయత్నిస్తోన్న వారి మాటలు అశాస్త్రీయంగా ఉన్నాయని పేర్కొంది. అంతేకాకుండా ఇటువంటివి దేశ భద్రతకు హానికరమని పేర్కొంది. ఇదిలాఉంటే, సిరియా సరిహద్దులోని ఈశాన్య జోర్డాన్లో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఆ ఘటనలో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోగా.. 34 మంది గాయపడ్డారు. వీరిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ గ్రూపులు ఈ దాడికి పాల్పడినట్లు అమెరికా భావిస్తోంది. వీటిని ఖండించిన ఇరాన్.. ఇందులో తమ ప్రమేయం లేదని తెలిపింది.

# ప్రొఫెసర్ కోదండరాం ఉద్యమ నేత

● ఆయనపై విమర్శలు అంటే ఉద్యమ ద్రోహమే ● సూర్యుడి మీద ఉమ్మేస్తే మీ మీదనే పడుతది ● టీజేఎస్ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు పీఎల్ విశ్వేశ్వర్ రావు



తెలంగాణ,బ్యూరో ప్రతినిధి: టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం పై విమర్శలు చేయడం అంటే సూర్యుడు పైనే ఉమ్ము వేయడమని ప్రొఫెసర్ సి ఎల్ సీఎల్ విశ్వేశ్వరరావు అన్నారు. నియంతృత్వ ప్రభుత్వాన్ని కుల్చటం కొరకు మేం అసెంబ్లీ ఎన్నికల లో కాంగ్రెస్ కామన్ అంగీకారంతో మద్దతు ఇచ్చాం సీట్లు కెటాయించడంలో వాళ్లకు వున్న ఇబ్బందుల కారణంగా మాకు ఇవ్వలేకపోయారు మా పార్టీకి ఎమ్మెల్సీ లు పలు కార్పొరేషన్ లు ఇస్తామన్నారు ఆ ఒప్పందంలో భాగంగా మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ సకల జన సేనాని కోదండరాం కు ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పేరునే వదులుకున్న టిఆర్ఎస్ కు తెలంగాణ ఉద్యమ నాయకులు చట్టసభలో కి వస్తే తెలంగానా అస్తిత్వం ఎక్కడ బతుకుతుందో అనే భయంతో కేటీఆర్ అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. కేటీఆర్ శ్రీకాంత చారీ తల్లి శంకరమ్మకు టిఆర్ఎస్ మోసం చేసిందని, దాసోజు,కాసోజులను మీరు మీ నాయకులు ఎంతక్షోభకు గురిచేశారు అనేది తెలంగాణ సమాజంకు తెలుసు మీ రాజకీయ పబ్బం కోసం దాసోజును పావుగా ఉపయోగించు కోవద్దని హితో పలికారు టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం సార్ ను విమర్శించే స్తాయి కానీ కనీస నైతిక అర్హత కానీ నీకే గాదు నీ అయ్యకు కూడా లేదన్నారు. కోదండరాం ఉద్యమపథం ఎంచుకున్నప్పుడు నీ అయ్యనే రాజకీయ తెరమీదలేడు. అవినీతి,అక్రమాలు, కుట్రలు కుతంత్రా ల రాజకీయాలకు కు కేరాఫ్ అడ్రెస్స్ బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామిక విలువలతో కూడిన రాజకీయాలకు కేరాఫ్ అడ్రెస్స్ కోదండరాం నాడు ఉద్యమ క్రమంలో మీరు వ్యవహరించిన అపసవ్య విధానాలపై మేం నోరు విప్పితే తెలంగాణ ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు. జయశంకర్ సార్, కేశవరాజ్ జాదవ్, కొండా లక్ష్మణ్ బాపూజీ, గద్దర్ ల రాజకీయ విలువలకు వారసులం తెలంగాణ ను కాపాడుకొనుటకు ఎంతటి యుద్ధానికైన సిద్ధం అని స్పష్టం చేశారు. మీరు నిరుద్యోగులను నిండా ముంచి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని, విభజన హామీలను సాధించడంలో విఫలమయ్యారు, ఉద్యమకారులను మోసం చేసారన్నారు.మీ ప్రభుత్వం లో కాంట్రాక్టు కమిషన్ ల కోసం పని చేసి తెలంగాణ ఖజానాను ఆగం చేసి అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు. తెలంగాణ రక్షణ కొరకు ప్రొఫెసర్ కోదండరాం నిలబడ్డారని, అన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శులు ధర్మార్జున్, నిజ్జన రమేష్ ముదిరాజ్, బైరి రమేష్, నిజ్జన రమేష్, పల్లె వినయ్ కుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య, హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిమిపై నిషేధాన్ని మరో ఐదేళ్లు పొడిగింపు

● కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం ● యూఏపీఏ కింద చట్టవిరుద్ధమైన సంఘంగా నిర్ణయం ● హోం మంత్రిత్వ శాఖ కార్యాలయం ఎక్స్ వేదిక వెల్లడి

న్యూఢిల్లీ... ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సోమవారం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. యూఏపీఏ కింద చట్ట విరుద్ధమైన సంఘంగా పేర్కొంటూ.. స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్మెంట్ ఆఫ్ ఇండియా (సిమి)పై నిషేధాన్ని మరో ఐదేళ్లపాటు పొడిగించింది. ఈ విషయాన్ని హోం మంత్రిత్వ శాఖ కార్యాలయం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఉగ్రవాదాన్ని ఉపేక్షించకూడదన్న ప్రధాని మోదీ దృక్పథాన్ని బలపరుస్తూ.. యూఏపీఏ కింద సిమిని మరో ఐదేళ్లపాటు చట్టవిరుద్ధమైన సంఘంగా ప్రకటించబడిందని తెలిపింది. భారత సార్వభౌమత్వం, భద్రత, సమగ్రతకు ముప్పు కలిగించేలా ఉగ్రవాదాన్ని రెచ్చగొట్టడం.. శాంతి, మతసామరస్యానికి భంగం కలిగించడంలో సిమి ప్రమేయం ఉన్నట్లు తేలిందని హోం మంత్రిత్వ శాఖ కార్యాలయం పేర్కొంది. స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్మెంట్ ఆఫ్ ఇండియా (సిమి)ని మొదటిసారిగా 2014 ఫిబ్రవరి 1వ తేదీన భారత ప్రభుత్వం నిషేధించింది. ఈ నిషేధాన్ని 2019లో మరో ఐదేళ్ల పాటు పొడిగించడం జరిగింది. 1977లో ఉత్తరప్రదేశ్లోని అలీఘర్లో స్థాపించబడిన ఈ సంస్థ.. భారతదేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చే అజెండాలో పనిచేస్తుంది. 2001లో మొదటిసారిగా సిమిని చట్టవిరుద్ధమైన సంస్థగా ప్రకటిస్తూ నిషేధం విధించారు. అప్పటి నుంచి ఈ నిషేధాన్ని హోం మంత్రిత్వ శాఖ ఎనిమిదిసార్లు పొడిగిస్తూ వచ్చింది. ఇప్పుడు తొమ్మిదోసారి కూడా నిషేధాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. 2014లో భోపాల్ జైల్ బ్రేక్, 2014లో బెంగళూరు పేలుళ్లు, 2017లో గయా పేలుళ్లతో సహా దేశంలో జరిగిన అనేక ఉగ్రదాడుల్లో సిమి సభ్యులు ఉన్నట్లు తేలింది.

## గృహ నిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రాష్ట్ర సచివాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి ఆరా తీశారు. పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

● తెలుగు రాష్ట్రాల్లో ఆరు సీట్లు ఖాళీ ● ఏపినుంచి ముగ్గురు, తెలంగాణ నుంచి ముగ్గురు సభ్యుల పదవీకాలం ఏప్రిల్ నెలలో పూర్తి

ఢిల్లీ: దేశంలోని 15 రాష్ట్రాల్లోని 56 రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలను ప్రకటించింది. ఈ అన్ని స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. పోలింగ్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనుంది. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాల నుంచి ఆరు స్థానాలకు ఎన్నిక జరగనుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు, తెలంగాణ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ నెలలో ముగియనుంది. రాజ్యసభ సభ్యుల నియామకం కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 8వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయనుంది. రాజ్యసభ సభ్యుల ఎన్నిక పరోక్ష పద్ధతిలో జరుగుతుంది. మరోవైపు బిహార్లో నితీష్ కుమార్, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి పోటీ ఎదుర్కొననుంది. వాస్తవానికి దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఏప్రిల్తో ముగియనుంది. వీరిలో బీహార్కు చెందిన ఆరుగురు ఎంపీలు కూడా ఉన్నారు. ఎన్నికల ప్రకటన విడుదలైంది. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఎన్నికల సంఘం తన వెబ్సైట్లో కూడా పంచుకుంది. ఆంధ్రప్రదేశ్లో 3, బీహార్లో 6, ఛత్తీస్గఢ్లో 1, గుజరాత్లో 4, హర్యానాలో 1, హిమాచల్ప్రదేశ్లో 1, కర్ణాటకలో 4 , మధ్యప్రదేశ్లో 5 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మహారాష్ట్రలో 6 సీట్లు, తెలంగాణలో 3 సీట్లు, ఉత్తరప్రదేశ్లో 10 సీట్లు, ఉత్తరాఖండ్లో 1 సీటు, పశ్చిమ బెంగాల్లో 5 సీట్లు, ఒడిశాలో 3 సీట్లు, రాజస్థాన్లో 3 సీట్లు ఉన్నాయి. ఇక రాజ్యసభ సభ్యుల నియామకం కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 8వ తేదీన నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్లకు దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 15, అభ్యర్థుల ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 20, ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి 27న సాయంత్రం 5 గంటలకు మొదలవుతుంది. రాజ్యసభ శాశ్వత సంస్థ. సభ్యులలో మూడింట ఒక వంతు మంది ప్రతి రెండు సంవత్సరాలకు పదవీ విరమణ చేస్తారు.



## వైఎస్ షర్మిలతో వివేకా కుమార్తె సునీత భేటీ

కడప, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో మాజీ మంత్రి వివేకానందరెడ్డి కుమార్తె సునీత ఇడుపులపాయలో భేటీ అయ్యారు. దాదాపు 2 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆమె కాంగ్రెస్లో చేరతారన్న ప్రచారం ద్యాఎష్ట్యా ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టిన అనంతరం సునీత ఆమెను కలవడం ఇదే తొలిసారి. సమావేశానంతరం వారిద్దరూ కలిసి వైఎస్ సమాధి వద్ద నివాళులర్పించారు. ఈ భేటీలో సునీత రాజకీయ ప్రవేశంపై చర్చ జరిగినట్లు సమాచారం. తన తండ్రి హత్యపై సునీత తొలి నుంచి గట్టి పోరాటమే చేస్తున్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించి సీబీఐ విచారణ కోరడం.. ఆ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి రావడం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే పలువురు అరెస్టు కూడా అయ్యారు. కడప ఎంపీ అవినాష్రెడ్డి, ఆయన తండ్రి భాస్కరరెడ్డి ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. భాస్కరరెడ్డితో పాటు ఇతరులు చంచల్గూడ జైలులో రిమాండు ఖైదీలుగా ఉండగా.. అవినాష్రెడ్డి బెయిల్ తెచ్చుకున్నారు. దీనిపై సునీత సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నారు. ఇది చేస్తూనే తన తండ్రిని హత్య చేసిన వ్యక్తులను రాజకీయంగా ఎదుర్కోవాలని సునీత భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# 72 రోజుల తర్వాత అమరావతే రాజధాని

● జగన్ లాంటి మారీచుడిని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం ● కేజీఎఫ్‌ను మరిపించేలా పొన్నూరు గ్రావెల్ ఫీల్డ్ చేపట్టారు ● జగన్ కక్షతో సంగం డెయిరీపైనా దాడి ● పొన్నూరు రా... కదలిరా సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
● 98 శాతం హామీలు అమలు చేశానన్న జగన్ వ్యాఖ్యలకు కౌంటర్‌గా వీడియో ప్రదర్శన



పొన్నూరు : టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర రాజధానిగా అమరావతే ఉంటుంది. ఒక్క ఛాన్స్ తో అధికారంలోకి వచ్చిన జగన్ రాజధానిని నాశనం చేశాడు. అమరావతికి తప్పకుండా మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తాం. అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తనది విజన్ అయితే..జగన్ ది పాయిజన్ అని, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తానని హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా, పొన్నూరులో సోమవారం రా.. కదలిరా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ప్రజల్ని మాయ చేయడానికి జగన్ మారీచుడిలా రకంకాల వేషాలేస్తున్నాడు. ఎన్నికలకు ముందు ముద్దులు పెట్టి, నెత్తిన చెయ్యి పెట్టి హామీలిచ్చి అధికారంలోకి రాగానే మాట మార్చాడు. ఇప్పుడు మరోసారి సిద్ధం అంటూ కథలు చెబుతున్నాడు. ఇలాంటి మారీచుల్ని తరిమికొట్టేందుకు ప్రజలంతా సిద్ధం కావాలి. యువత ఎటువైపు ఉంటే విజయం వారిదే. పొన్నూరులో ఏడుసార్లు టీడీపీని గెలిపించి కంచుకోటగా నిలిపారు. అలాంటి పొన్నూరు పొగరు చూపించాల్సిన సమయమొచ్చింది. జగన్ అనే సైకో, ఊరికో సైకోను తయారు చేశాడు. వీరందరినీ అణచివేయడం తథ్యం. రాష్ట్ర, ప్రజల భవిష్యత్తు కాపాడటానికి ముందుకొచ్చాను. జగన్ పాలనలో ఏ బిడ్డకైనా ఉద్యోగాలొచ్చాయా?

**జగన్ మార్క్ నయవంచన**

జగన్ కొత్త డ్రామా ప్రారంభించాడు. ఇదీ నా మార్క్ అంటూ వెర్రి కథలు చెబుతున్నాడు. ఏది జగన్ రెడ్డీ నీ మార్క్? టీడీపీ హయంలో రూ.200 వచ్చే కరెంటు బిల్లు రూ.1000 చేయడం నీ మార్కా.? క్వార్టర్ రూ.60 ఉన్న మద్యం రూ.200 అమ్మి ప్రజల ఇళ్లూ, ఒళ్లూ గుల్ల చేయడం మార్కా?. పెట్రోల్, డీజిల్ ధరల్లో దేశంలోనే ఏపీని అగ్రస్థానంలో నిలపడం నీ మార్కా. నిరుద్యోగంలో 24 శాతంతో దేశంలోనే ఏపీని అగ్రస్థానంలో నిలపడం నీ మార్కా. ఉచితంగా అందే ఇసుకను కేజీల లెక్క అమ్ముకోవడం నీ మార్కా. దళితుల్ని చంపి డోర్ డెలివరీ చేయడం, బీసీ బిడ్డని పెట్రోల్ పోసి తగులబెట్టడం నీ మార్కా.? పరదాలు కట్టుకు తిరగడం, వెళ్లిన ప్రతి చోటా పచ్చని చెట్లు నరికించడం జగన్ మార్క్. రివర్స్ పేరుతో రాజధాని, పోలవరం నాశనం, గంజాయి సరఫరాలో ఏపీని దేశానికి కేపిటల్ చేయడం...ఇదీ జగన్ నీ మార్క్. ప్రతి గ్రామంలో కిలోమీటర్కు ఒక ఎలిమెంటరీ స్కూల్, మూడు కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, 5కి.మీలకు ఒక హైస్కూల్ ఇది నా మార్క్. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు నా మార్క్. నాలెడ్జ్ ఎకానమీ, 11 డీఎస్సీలతో 1.50 లక్షల టీచర్ ఉద్యోగాల భర్తీ నా మార్క్. పేద పిల్లలకు విదేశీ విద్య, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, పొదుపులో దేశానికి ఆదర్శంగా మార్చడం, ఆడబిడ్డలకు నాయకత్వం ఇవ్వడం మార్క్. దీపం పథకంతో ఉచితంగా గ్యాస్ సిలిండర్లివ్వడం నా మార్క్. దేశ ప్రగతిని మార్చే పాలసీలు, రోడ్ల నిర్మాణం, సంపద సృాష్టి నా మార్క్. బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు నా మార్క్. దళిత బిడ్డలు బాల యోగిని లోక్సభ స్పీకర్గా, మృాణాళినిని అసెంబ్లీ స్పీకర్గా చేయడం నా మార్క్. అబ్దుల్ కలాంని రాష్ట్రపతిని చేయడం నా మార్క్.

**నాది విజన్.. జగన్ ది పాయిజన్**

నేను ఐటీని ప్రోత్సహించి కంపెనీలు తెస్తే.. జగన్ రెడ్డి ఐదువేలకు వాలంటీర్ ఉద్యోగాలిచ్చాడు. ఫిష్ మార్టులు, మటన్ కొట్లు, మద్యం కొట్లలో వ్యాపారం అంటూ యువత జీవితాలను చిత్తు చేస్తున్నాడు. చంద్రన్న బీమా, పండుగ కానుకలు, పెళ్లి కానుకలు లాంటి దాదావు 130 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. అధికారం కోసం శవం ముందు సంతకాలు సేకరించిన పార్టీ జగన్ రెడ్డిది. ఆత్మవిశ్వాసంతో ఏదైనా సాధించాలనే లక్ష్యంతో నేను ముందడుగేశా. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆత్మవిశ్వాసం పెంచడం ద్వారా సంపద సృాష్టించా. సైబరాబాద్ నిర్మించడంతో దేశంలోనే టాప్ 10 రిచెస్ట్ సిటీల్లో ఒకటగా హైదరాబాద్ నిలిచింది. అదే స్థాయిలో అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టాను. కానీ జగన్ రెడ్డి సర్వ నాశనం చేశాడు. ప్రపంచంలో ఎక్కడా ఎప్పుడూ ఎవరూ చేయని సాహసం అమరావతి రైతులు చేశారు. 35 వేల ఎకరాల భూమి స్వచ్ఛందంగా ఇచ్చారు. అలాంటి అమరావతిపై కులం ముద్ర వేశాడు, మూడు ముక్కలాట ఆడుతూ రాజధాని నాశనం చేశాడు. నేను శాశ్వతం కాదు.. జగన్ శాశ్వతం కాదు..రాష్ట్రం శాశ్వతం. లక్షల మందికి ఉపాధినిచ్చే అమరావతిని నాశనం చేశాడు. అమరావతిలో అసెంబ్లీ, సెక్రటేరియేట్, హైకోర్టు అన్నీ కట్టాం. విట్, ఎస్.ఆర్.ఎం, అమృాఎత్ లాంటి యూనివర్శిటీలు అమరావతికి తీసుకొచ్చా. దేశంలో టాప్ వర్శిటీలు, స్కూల్స్, కాలేజీలు, ఆస్పత్రులు ఇక్కడకు రావాలని కలలుకన్నా. ఇది దేవతల రాజధాని. మనం కట్టిన ఇళ్లకు రంగులేసుకున్నాడే తప్ప..పేదలకు అందించలేదు. జగన్ వచ్చాక దొంగలంతా కలిసి రోడ్లలోని గ్రావెల్ కూడా ఎత్తుకెళ్లిపోతున్నారు.

**ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టేందుకు ప్రజలు ఏకమవ్వాలి**

జగన్ పార్టీ ఫ్యాన్ మూడు రెక్కలు విరగ్గొట్టేందుకు ప్రజలంతా ఏకమవ్వాలి. బాదుడే బాదుడు రెక్కను ఉత్తరాంధ్ర వాళ్లు విరగ్గొట్టాలి. విధ్వంసాల రెక్కను రాయలసీమ వాసులు విరగ్గొట్టాలి. హింసా రాజకీయాలను కోస్తా వాసులు విరగ్గొట్టాలి. రెక్కల్లేని ఫ్యాన్ తాడేపల్లిలో కూర్చోబెట్టాలి. యువతకు ఉద్యోగాలొచ్చే పరిస్థితి రాష్ట్రంలో లేదు. జాబు రావాలంటే తిరిగి బాబు రావాల్సిందేని యువత చెప్తోంది. మన పిల్లలకు ఉద్యోగాలు రావాలన్నా.. వారి భవిష్యత్ బాగుండాలన్నా టీడీపీ రావాలి. యేడాదికి 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చే బాధ్యత తీసుకుంటా. పెట్టుబడులు, పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తా. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృాఎతిగా నెలకు రూ.3000 ఇస్తా. ఒకప్పుడు ఉద్యోగం చేయాలంటే ఎక్కడెక్కడికో వెళ్లాలి. కానీ ఇప్పుడు వర్క్ ఫ్రం హోం విధానంలో ఉద్యోగాలు పొందవచ్చు. మండల కేంద్రాల్లో వర్క్ స్టేషన్లు కట్టించి అక్కడే కలిసి పని చేసుకునే సదుపాయం కల్పిస్తా. పల్లెల్లో ఉండే వారు కూడా ప్రపంచంతో అనుసంధానమై పని చేసుకునే పరిస్థితి భవిష్యత్తులో చూస్తాం.

రాష్ట్ర విభజనతో అప్పులు తప్ప ఆదాయం లేదు. అయినా తెలంగాణ కంటే ఒకశాతం ఎక్కువగా 43% ఫిట్ మెంట్ ఇచ్చాను. డీఏ, పెన్షన్ అన్నీ ఇచ్చాను. వారంలో సీపీఎస్ రద్దు అంటూ హామీ ఇచ్చిన జగన్ చేతులెత్తేశాడు. సీపీఎస్ ఎలాగో లేదు.. కనీసం నెలవారీ జీతాలిస్తే చాలు అనే స్థితికి ఉద్యోగుల్ని తీసుకొచ్చాడు. ఒకప్పుడు జీతాలు పెరగాలని పోరాటాలు చేసిన వారు ఇప్పుడు సకాలంలో జీతాలొస్తే చాలు అనే పరిస్థితి. ఈ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.20 వేల కోట్ల బకాయింది. కాంట్రాక్టర్లకు రూ.95 వేల కోట్ల బకాయిలున్నాయి. ఉపాధ్యాయుల్ని మద్యం షావుల ముందు కాపలా పెట్టారు. పోలీసులతో ఉపాధ్యాయులపై కేసులు పెట్టారు. పోలీసులు కూడా తప్పుని సమర్ధించొద్దు. తప్పు చేసిన వారు ఎవరైనా ఒకేలా వ్యవహరించాలి. ఏకపక్షంగా వ్యవహరించే వారికి ఇబ్బందులు తప్పవు. దేశంలో తొలిసారిగా స్థానిక సంస్థల్లో మహిళలకు 8% రిజర్వేషన్లు ఇచ్చింది ఎన్టీఆర్. మహిళా సాధికారత ప్రారంభమైంది టీడీపీతోనే. ధరలు తగ్గించి, ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాను. జగన్ రెడ్డి రూ.10 ఇచ్చి రూ.1000 దోచేస్తున్నాడు. నిత్యావసరాలు, పన్నులు, ఛార్జీల్లో దోచుకుంటున్నాడు. రూ.10 ఇస్తా..దాన్ని రెట్టింపు చేసుకునేందుకు మార్గాలు చూపిస్తా. విశ్వసనీయత అంటూ జగన్ డైలాగులు చెబుతున్నాడు. ప్రత్యేక హోదా, మద్యం నిషేధం, వారంలో సీపీఎస్ రద్దు, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పోలవరంపై మాట మార్పు, బీసీ సబ్ ప్లాన్, బీసీలకు 139 కార్పొరేషన్లు, పంట వేసే ముందే మద్దతు ధర, గిట్టుబాటు ధర, అమరావతి రాజధాని, కాపు కార్పొరేషన్ నిధులు, వివేకా హత్య, కరెంటు ఛార్జీలు, 2024 నాటికి మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతా అని చెప్పావు..ఒక్కటైనా అమలు చేశావా.? ఏది నీ విశ్వసనీయత? జగన్ రెడ్డి మీ బిడ్డ కాదు..రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ.

**సామంతుల రాజ్యంలో.. సామాజిక న్యాయమెక్కడ?**

సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం నిన్న జగన్ రెడ్డి, వారి ముఠా ఆగడాలను ప్రశ్నించాడు. నా నియోజకవర్గంలో మీ పెత్తనమేంటని నిలదీశాడు. మట్టి అమ్ముకుంటూ, భూములు కబ్జాలు చేస్తున్న సొంత వర్గం నేతలపై నోరెత్తకుండా తనకు సీటు దూరం చేయడంపై తిరుగుబాటు చేశాడు. ఇదేనా సామాజిక న్యాయం? 175 మంది ఎమ్మెల్యేల్లో 68 మందిని మార్చాడు. అందులో 49 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే. టీడీపీ గేట్లు తెరిస్తే.. జగన్ రెడ్డి పార్టీ ఖాళీ అవడం తథ్యం. రాతి యుగాన్ని పారదోలి..స్వర్ణయుగాన్ని సాధించుకుందాం అని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

రాయలసీమలోని
# అన్ని సీట్లలో విజయమే లక్ష్యం

● అనంతపురంలో ఎన్నికల సమాయత్త సమావేశం ● సీఎం వైయస్ జగన్ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తారు ● వచ్చే నెల 10 లేదా 11వ తేదీల్లో జరిగే అవకాశం ● రాష్ట్రంలోనే ఈ సభ అతి పెద్దదిగా నిర్వహించ బోతున్నాం ● ఎన్నికలకు సిద్ధం సభపై పోస్టర్ విడుదల ● గత ఎన్నికల్లో కోల్పోయిన మూడు సీట్లను కూడా గెలుచుకుంటాం ● మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి



తిరుపతి, సూర్య బ్యూరో ప్రతినిధి : అనంతపురంలో వచ్చేనెలలో ఎన్నికల సమాయత్తంపై వైయస్ఆర్ సిపి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ, శాస్త్ర-సాంకేతిక, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి తెలిపారు. ఈ బహిరంగసభకు సంబందించి సోమవారం తిరుపతిలోని పిఎల్ఆర్ కన్వెన్షన్ లో రాయలసీమకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనంతపురంలో వచ్చే నెల 10 లేదా 11వ తేదీల్లో భారీ బహిరంగసభను ఏర్పాటు చేస్తున్నాం. బహిరంగ సభ జరిగే తేదీని పార్టీ ఖరారు చేసి ప్రకటిస్తుంది. సీఎం వైయస్ జగన్ ఈ సభలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేస్తారు. రాష్ట్రంలోనే ఈ బహిరంగ సభ అతి పెద్దదిగా ఉండబోతోంది. దాదావు అయిదు లక్షల మంది కార్యకర్తలు, అభిమానులు హాజరవుతారని అంచనా. కీలకమైన ఈ సభకు ఒక ప్రత్యేకత ఉంది. గత ఎన్నికల్లో రాయలసీమలో మూడు స్థానాలు మినహా మిగిలిన అన్ని స్థానాల్లోనూ వైయస్ఆర్ సిపి విజయం సాధించింది. రాబోయే ఎన్నికల్లో ఈ మూడు స్థానాలను కూడా గెలుచుకోబోతున్నాం. ఈ సభకు ప్రధాన్యత ఇస్తూ జనసమీకరణ, సమావేశం విజయవంతం కోసం ఎమ్మెల్యేలతో, ఇతర కీలక నేతలతో చర్చించడం జరిగింది. ఈ బహిరంగసభకు సంబంధించిన పోస్టర్ ను కూడా ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఎమ్మెల్యే ఆదిమూలం చేసిన విమర్శలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను. నన్ను లక్ష్యంగా చేసుకుని చంద్రబాబు చేసిన అవినీతి ఆరోపణలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదు. నేను ఎలాంటి వ్యక్తిని అనేది జిల్లా ప్రజలకు తెలుసు. ఈ సమావేశంకు ముగ్గురు ఎమ్మెల్యేలు హాజరుకాలేదు. వారు ముందుగానే దీనిపై సమాచారం ఇచ్చారు. సమావేశంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## స్పీకర్ విచారణకు హాజరైన వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అనర్హత పిటిషన్లపై స్పీకర్ వద్ద విచారణకు హాజరైనట్లు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు తెలిపారు. తాము ఇదివరకే లేఖలో రాసిన విధంగా నాలుగు వారాల సమయం కావాలని కోరినట్లు ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి తెలిపారు. న్యాయ నిపుణులతో సంప్రదించేందుకు వీడియో, పేపర్ క్లిప్పింగుల వాస్తవ నిర్ధారణకు సమయం అవసరమని స్పష్టం చేశారు. సహజ న్యాయసూత్రాల ప్రకారం తాము కోరిన వెసులు బాటు కల్పించాలని స్పీకర్కు విన్నవించినట్లు చెప్పారు. తమపై దాఖలైన పిటిషన్లపై వివరణ ఇచ్చేందుకు సమయం ఇవ్వాలని స్పీకర్ను కోరామని, అందుకు ఆయన నిరాకరించారని అందుకే నేరుగా వెళ్లి కలిశామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్రెడ్డి చెప్పారు.

# సామాజిక సాధికార యాత్ర చరిత్రాత్మకం

● సమాజంలో అసమానతలు పోవాలంటే మరొకసారి వైసీపీ ప్రభుత్వం రావాలి ● ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ● పేద, బడుగు బలహీన వర్గాలకు పెత్తందార్లకు మధ్య జరుగుతున్న పోరాటమే 2024 ఎన్నికల సంగ్రామం ● వైసీపీ ఎంపి విజయ సాయిరెడ్డి





చిలకలూరిపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర చరిత్రాత్మకమైనదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. చిలకలూరిపేటలో ఆయన మంత్రి విడుదల రజని, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, కుంభ రవిబాబులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సమాజంలో అసమానతలు పోవాలంటే మరొకసారి వైసీపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శ్రమిస్తున్నారని చెప్పారు. 2024 ఎన్నికల సంగ్రామం పెత్తందారులుకు, పేద, బడుగు బలహీన వర్గాలకు మధ్య జరుగుతున్న పోరాటమేనని అన్నారు.

పేదలను ధనిక వర్గాలతో సమానం చేసేందుకు కృాఎషి చేస్తున్న జగన్ కు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ ఐదేళ్లలో చేసిన దానికి మించి.. వచ్చే ఐదేళ్లలో ఎన్నో మంచి పథకాలు అమలు చేయనున్నారని ఆయన చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చిలకలూరిపేట వైఎస్ఆర్ సిపి అభ్యర్థిగా మల్లెల రాజేశ్ నాయుడు అని స్పష్టం చేశారు. విడదల రజనీకి 2019లో ఏ విధంగా సహకారం అందించారో ఆదేవిధంగా ఇప్పుడు రాజేష్ ని కూడా సహకరించాలని కోరారు.

చంద్రబాబుపై చట్ట ప్రకారం కేసులు నమోదయ్యాయని, కోర్టులో విచారణ కొనసాగుతోందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్కు చేసిన ద్రోహం క్షమించరానిదన్న ఆయన ఆ పార్టీ చరిత్ర వుటల్లోకి చేరిపోయిందని, దానికి ఏపీలో భవిష్యత్తు లేదని తెలిపారు. ఏపిని విభజన చేసిన కాంగ్రెస్ పార్టీని ఇప్పటి తరమే కాదు రాబోయే తరం కూడా క్షమించదని విజయసాయిరెడ్డి అన్నారు.

# విపక్షాల కూటమి అప్పుడే విచ్ఛిన్నం

● కాంగ్రెస్ హయాంలో అన్నీ కుంభకోణాలే
● బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోదు
● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః విపక్షాలు పెట్టుకున్న ఇండియా కూటమి అప్పుడే విచ్ఛిన్నం అవుతోందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నాడు శక్తి వందన్ వర్క్ షాప్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మహిళా రుణాలు, ముద్రా యోజన లోన్లపై అవగాహన కల్పించారు. ఒక్కో జిల్లా నుంచి 15మంది ప్రతినిధులను బీజేపీ నాయకత్వం నియమించింది. ఈ కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో అనేక కుంభకోణాలు జరిగాయని.. ఆ కుంభకోణాల వల్లే కేంద్రంలో అధికారానికి దూరం అయిందని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై విసిగి పోయిన ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని తెలిపారు. సమర్థవంతంగా కరోనాను మోదీ ఆధ్వర్యంలో ఎదుర్కొన్నామని చెప్పారు. స్వయంగా ప్రధాని వచ్చి వ్యాక్సిన్ తయారు చేసే కంపెనీలను సందర్శించి వారికి ధైర్యం ఇచ్చారన్నారు. మోదీని విమర్శించే ధైర్యం విపక్షాలకు లేదన్నారు. ఏదో ఓ రకంగా మోదీపై కొన్ని పార్టీల్లోని నేతలు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి అవినీతి లేకుండా మోదీ పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాలలో కనీసం రోడ్లు కూడా ఉండేవి కావని.. ఇప్పుడు పెద్ద ఎత్తున జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో 32జిల్లాలకు జాతీయ రహదారులను అనుసంధానం చేసినట్లు తెలిపారు. భారతీయులు అంటే గతంలో అవమానించే వారని.. ఇప్పుడు భారత్ పాస్‌పోర్టు ఉంటేనే పెద్దఎత్తున గౌరవం దక్కుతుందన్నారు. కేసీఆర్ కుటుంబం అహంకారంతో సిగ్గు లేకుండా మాట్లాడుతుందని దుయ్యబట్టారు. దేశంలో ఏ నాయకులు కేసీఆర్ కుటుంబం మాదిరి మాట్లాడరని విమర్శించారు. బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా బీజేపీ పరిపాలిస్తుందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో 7లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను ఎలా అమలు చేస్తుందనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశముందని తెలిపారు. గతంలో తెలంగాణలో ఏప్రిల్ 11వ తేదీన ఎన్నికలు జరిగాయని చెప్పారు. గత ఎన్నికలకు వారం అటూ ఇటూగా ఎన్నికలు జరగవచ్చని... అందరూ సిద్ధంగా ఉండాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు

# బిల్వ స్వర్గం గుహలను ప్రారంభించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

**బేతంచర్లలోని కేకే కొట్టాల గ్రామంలో రూ.2.5 కోట్లతో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి**



నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేందర్నాథ్ బేతంచర్ల మండలంలో బిల్వ స్వర్గం గుహలను ప్రారంభించారు. రూ.2.5 కోట్లతో కనుమకిందికొట్టాల ప్రాంతంలో గుహలను అభివృాఎద్ధి చేసి సంబంధిత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రకృాఎతి నుంచి సహజసిద్ధంగా ఏర్పడిన గుహలను గుర్తించి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు. తేనెటీగలకు, అపరిశుభ్రతకు నివాసంగా ఉన్న ఎర్రజాల గుహలు ఇకపై పర్యాటకులను ఆకర్షిస్తాయన్నారు. మంత్రి బుగ్గన ఆదేశాల ప్రకారం గుహలలో నడవడానికి వీలుగా ఫ్లోరింగ్, గుహలను లోతుగా చూసే వీలుగా మెట్లు, పర్యాటకులను ఆకర్షించే రంగురంగుల విద్యుత్ కాంతులను ఏర్పాటు చేసినట్లు టూరిజం అధికారులు వివరించారు. బిల్వ స్వర్గం గుహల సమీపంలో ఏర్పాటు చేసిన రెస్టారెంట్ ను ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి మంత్రి బుగ్గన ప్రారంభించారు.

అనంతరం అక్కడ కిచెన్, టాయిలెట్లు, డైనింగ్ ప్రాంతాలను సందర్శించారు. ఆ తర్వాత పర్యాటకులు, కేకే కొట్టాల గ్రామ ప్రజలతో కలిసి కాఫీ తాగారు. రోడ్డు లేక ఎవరూ రావడానికి ఇష్టపడని గ్రామాన్ని పర్యాటకులు సైతం వచ్చేలా గుహలను అభివృాఎద్ధి చేసినందుకు గ్రామస్థులు మంత్రి బుగ్గనకు కృాఎతజ్ఞతలు తెలిపారు. గుహలకు సంబంధించి ఫోటోలతో ఒక పెద్ద హోర్డింగ్ ను ఏర్పాటు చేయాల్సిందిగా పర్యాటక శాఖ జిల్లా అధికారులను మంత్రి బుగ్గన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● బీసీలకు మంత్రివర్గంలో 50% వాటా కల్పించాలి ● డిప్యూటీ సీఎంతో పాటు 5గురికి మంత్రి పదవులు ఇవ్వాలి ● కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో పాటు సీఎం రేవంత్‌కు వినతి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మంత్రివర్గ విస్తీర్ణంలో ఉపముఖ్యమంత్రి పదవితోపాటు ఐదు మంత్రి పదవులు బీసీలకు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఈ మేరకు ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశారు. రాహుల్ బీసీలకు అనేక వాగ్దానాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేశాయి. ముఖ్యమంత్రి ఈ వాగ్దానాలు అమలు చేస్తారనే ఆశాభావాన్ని కృష్ణయ్య వ్యక్తం చేశారు. సోమవారం బీసీ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షత వహించిన సమావేశానికి తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత మంత్రి వర్గ నిర్మాణంలో బీసీల ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. వచ్చే విస్తీర్ణంలో బీసీలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు. అదేవిధంగా త్వరలో భర్తీ చేయబోయే కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు చైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలలో ఇతర నామినేటెడ్ పోస్టులలో బీసీలకు జనాభా ప్రకారం 50 శాతం పదవులు ఇవ్వాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృాఎష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీలో సమర్థులైన బీసీ నాయకులున్నారు. వారి ప్రతిభ సేవలు గుర్తించి ఇవ్వాలని కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీసీలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇచ్చారు. గత ప్రభుత్వ బిఆర్ఎస్ హయంలో బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరిగింది. బి.సి కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వలేదు. పంచాయితీ రాజ్ సంస్థలలో రిజర్వేషన్లు 34 శాతం నుంచి 20 శాతంకు తగ్గించాలి. ప్రేవేటు యునివర్సిటిలలో బీసీ/ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్లు ఎత్తివేశారు.. ఫీజు రియంబర్స్ మెంట్ కు బడ్జెటు ఇవ్వలేదు ఇలా బి.సి.లకు పెద్ద యెత్తున అన్యాయం జరిగిందనే కోపంతో బిఆర్ఎస్ పార్టీపై కోపంతో పెద్ద యెత్తున ఉద్యమాలు చేశాం ఎన్నికలలో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చారు. గతంలో బీసీలకు జరిగిన అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ చెయ్యద్దని హితవు చెప్పారు.

రాహుల్ గాంధీ బి.సి.లకు చేసిన వాగ్దానాలు, ఉదయపూర్ డిక్లరేషన్లు అమలు చేయాలని కోరారు. ఇటీవల నలుగురు ప్రభుత్వ సలహాదారులలో ఒక్కరూ కూడా బి.సి.లు లేరు. బి.సి సంక్షేమ శాఖలో కమిషనర్ లేక కుంటు పడుతుంధన్నారు. ఈ సమావేశంలో బీసీ నేతలు సుధాకర్, నందగోపాల్, వేముల రామకృష్ణ, రమాదేవి, శివ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య సినిమా

# అన్ కండిషనల్ లవ్‌తో
# నా సామిరంగకు ఘన విజయం
## కింగ్ నాగార్జున అక్కినేని

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్టైనర్ నా సామిరంగ. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకునిగా పరిచయమైన ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్తో నిర్మించారు. పవన్ కుమార్ సమర్పించారు. నాగార్జునకు జోడిగా అషికా రంగనాథ్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో అల్లరి నరేష్, రాజ్ తరుణ్, మిర్న మీనన్, రుక్సర్ ధిల్లాన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి పర్ఫెక్ట్ సంక్రాంతి సినిమాగా ఘన విజయాన్ని సాధించి సంక్రాంతి బ్లాక్ బస్టర్ గా అలరిస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ గా బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ని నిర్వహించింది. ఈ వేడుకలో కింగ్ నాగార్జున చేతులు మీదగా చిత్ర యూనిట్ కి సక్సెస్ షీల్డు ని అందించారు.

నా సామిరంగ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ లో కింగ్ నాగార్జున అక్కినేని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అన్ కండీషనల్ లవ్ ఇచ్చిన అక్కినేని ఫ్యాన్స్ కి, తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. సినిమా జయాపజయాలతో నిమిత్తం లేకుండా మీరు ఎప్పుడూ ప్రేమని పంచుతూనే వుంటారు. నేను కనిపించగానే ఆనందంతో నవ్వుతూవుంటారు. వారి చిరునవ్వే నాకు ధైర్యం. ఎంతో పాజిటివ్ గా ఉంటూ మాకు థియేటర్స్, రిలీజ్ ఇచ్చిన డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ థాంక్స్. మా యూనిట్ ని ప్రతి క్షణం మిస్ అవుతున్నాను. కానీ నా టీం మొహాల్లో మాత్రం ఆ నమ్మకం వుంది. మా నమ్మకం నిజమైయింది. విజయవంతంగా విడుదల చేశాం. అనుకున్న సమయానికి పూర్తి కావడానికి కీరవాణి గారు ఒక ప్రధాన కారణం. ఆయన ఒక టైం టేబుల్ వేసి మా అందరినీ ప్రోత్సహించారు. అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. కీరవాణి గారికి ధన్యవాదాలు. చంద్రబోస్ గారు



చక్కని పాటలు రాశారు. టీం లో అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. చాలా పాజిటివ్ గా మా గురించి రాసిన మీడియా మిత్రులందరికీ థాంక్స్. సీ యూ నెక్ట్స సంక్రాంతి" అన్నారు.

ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి మాట్లాడుతూ.. నిర్మాత శ్రీనివాస్ గారు సంక్రాంతి విడుదల చేయాలనీ నిర్ణయించుకున్నారు. అనుకున్న పని సాధించారు. వారికి అభినందనలు. ఫాస్టెస్ట్ ప్రాజెక్ట్ ఈ చిత్రాన్ని చేసి విజయం సాధించిన దర్శకుడు విజయ్ కి అభినందనలు. కొత్త ప్రతిభని నమ్ముతూ టీం వర్క్ ని నమ్మి ఇంత ఫ్రీడం ఇచ్చిన నాగార్జున గారికి ధన్యవాదాలు" అన్నారు

హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. డీవోపీ శివ సంక్రాంతి అల్లుడు. ఈ సంక్రాంతి హనుమాన్, నా సామిరంగ విజయాలు అందు కున్నాడు. చోటా ప్రసాద్ గారితో వర్క్ చేయడం మంచి అనుభూతి. కీరవాణి గారు, చంద్రబోస్ గారిది విడదీయరాని బంధం. ఎప్పుడూ ఇలానే ఉంటూ మరింత మంచి సంగీతం అందించాలని కోరుకుంటున్నాను.

ఈ సినిమాకి చాలా సపోర్ట్ చేశారు. టీం అందరికీ థాంక్స్. నాగార్జున గారితో కలసి నటించడానికి ఎప్పుడూ సిద్ధంగా వుంటాను"అన్నారు.

దర్శకుడు విజయ్ బిన్నీ మాట్లాడుతూ.. సినిమా విడుదలై సక్సెస్ మీట్ షీల్డు అందుకోవడం చాలా అరుదుగా జరుగుతుంది. నా తొలి చిత్రానికి ఇలా జరగడం చాలా అదృాఎష్టంగా భావిస్తున్నాను. నా డైరెక్షన్ టీం అందరికీ ధన్యవాదాలు. నాగార్జున గారు లాంటి హీరో దొరకడం అదృాఎష్టం. ఆయన చాలా గొప్పగా మార్గనిర్దేశం చేస్తారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. మమ్మల్ని ఇంత గొప్పగా ఆదరించిన అందరికీ ధన్యవాదాలు' తెలిపారు

హీరోయిన్ అషికా రంగనాథ్ మాట్లాడుతూ.. నా సామిరంగ జర్నీని చాలా ఎంజాయ్ చేశాను. దర్శకుడు విజయ్ చాలా హార్డ్ వర్క్ చేశారు. ఆయన కష్టానికి తగిన ఫలితం ఈ సినిమా విజయంతో వచ్చింది. టీంలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. కీరవాణి గారితో వర్క్ చేయడం చాలా అనందంగా వుంది. నిర్మాతలకు ధన్యవాదాలు. అందరూ నన్ను వరాలు పేరుతో పిలవడం చాలా అనందంగా వుంది. నాగార్జున గారు ఈ సినిమాకి మెయిన్ పిల్లర్. నాగార్జున గారితో నటించడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

# 200 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప రూల్స్ బిగిన్
## స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15న పుష్ప-2 రిలీజ్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప-2 ద రూల్ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఎప్పుడెప్పుడు ఈ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు చిత్ర యూనిట్ ఇటీవల ఈ చిత్రం విడుదల తేదీనీ ప్రకటించి అభిమానులకు, ప్రేక్షకులకు గుడ్ న్యూస్ అందించిన విషయం తెలిసిందే. అయితే మేకర్స్ సోమవారం మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ను ఇచ్చారు. మరో రెండొందల రోజుల్లో పుష్ప రూల్ బిగిన్ కాబోతుందని, విడుదల తేదీని మరోసారి కన్ఫర్మ్ చేస్తూ 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం పుష్ప-2 శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ రాబోతున్నాయి.

# మ్యూజికల్ టీనేజ్ డ్రామాగా మ్యాజిక్



యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ ఎప్పుడూ ముందు ఉంటుంది. గతేడాది ఎందరో కొత్త వారిని పరిచయం చేస్తూ 'మ్యాడ్' చిత్రాన్ని రూపొందించి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు మరోసారి అలాంటి మ్యాజిక్ ని చేయడానికి సిద్ధమవుతోంది.'జెర్సీ' వంటి క్లాసికల్ సినిమా తర్వాత, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి పలువురు కొత్తవారిని ప్రధాన పాత్రలలో పరిచయం చేస్తూ 'మ్యాజిక్' అనే సెన్సిబుల్ టీనేజ్ డ్రామాతో ముందుకు రావాలని నిర్ణయించుకున్నారు.

ఈ కథ, త్వరలో జరగబోయే తమ కాలేజీ ఫెస్ట్ కోసం ఒక ఒరిజినల్ సాంగ్ ను కంపోజ్ చేయడానికి నలుగురు టీనేజర్లు చేసే ప్రయత్నం చుట్టూ తిరుగుతుంది. ఈ సినిమాలో ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యే ఎన్నో అంశాలు ఉన్నాయి. గౌతమ్ తిన్ననూరి యొక్క తాజా చిత్రం కోసం జాతీయ అవార్డులు గెలుచుకున్న సాంకేతిక నిపుణులు సైతం పనిచేశారు. చిత్ర నిర్మాణంలో పాల్గొన్న ప్రతి టెక్నీషియన్కు ఈ చిత్ర కథాంశం అత్యంత ఆకర్షణీయమైన అంశంగా మారింది. ప్రముఖ సాంకేతిక నిపుణులు వారి బిజీ షెడ్యూల్ల మధ్య కూడా ఈ చిత్రాన్ని అద్భుతంగా రూపొందించారు. ఈ చిత్రానికి గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ అందించారు. ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు అవినాష్ కొల్లా చూసుకున్నారు. ఎడిటర్ గా నవీన్ నూలి, కాస్ట్యూమ్ డిజైనర్ గా నీరజ కోన వ్యవహరించారు. వీటన్నింటికీ మించి, ఈ మ్యూజికల్ జానర్ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషనల్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించడం ప్రత్యేక ఆకర్షణ. భాషతో సంబంధం లేకుండా తన సంగీతంతో ఎందరో అభిమానులను సొంతం చేసుకున్న అనిరుధ్, మరోసారి తన మ్యూజిక్ తో మ్యాజిక్ చేస్తాడని మేకర్స్ బలంగా నమ్ముతున్నారు.

# ట్రూ లవర్ టీజర్ లాంచ్

మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా ట్రూ లవర్. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్ పై స్టార్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ప్రెజెంటర్స్ గా వ్యవహరిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 9న ట్రూ లవర్ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఇవాళ ఈ సినిమా టీజర్ ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా

ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ - నేను, మారుతి డబ్బింగ్ సినిమాలతో కెరీర్ స్టార్ట్ చేశాం. ప్రేమిస్తే, మహా అనే మూవీస్ రిలీజ్ చేశాం. ఇప్పుడు మారుతి పాన్ ఇండియా మూవీ చేసే డైరెక్టర్ సాబ్ గా ఎదిగాడు. మారుతి ఇప్పటికీ రిలీజ్ అయినవి, కానివీ ఇతర భాషల సినిమాలు చూస్తుంటాడు. అప్డేట్ గా ఉంటాడు. అలా ట్రూ లవర్ సినిమా ఫస్ట్ కాపీ చూసి నన్ను రమ్మని పిలిచాడు. ఈ సినిమా చూస్తున్నంత సేపు మా బేబీ మూవీ చూస్తున్నంత ఎగ్జైట్మెంట్ కలిగింది. తెలుగులో మనమే రిలీజ్ చేద్దామని మారుతి అన్నారు. దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ కాంటెంపరరీగా ట్రూ లవర్ సినిమాను రూపొందించారు. ఫస్ట్ సినిమాకే ఫిలింమేకర్ గా తన ప్రతిభ చూపించాడు. ఈ సినిమా తమిళంతో పాటు తెలుగు ,కన్నడ అన్ని భాషల్లో హిట్ అవుతుంది. హిందీ రీమేక్ రైట్స్ కూడా మీ దగ్గరే పెట్టుకోవాలని సూచిస్తున్నా. హీరో మణికందన్ రైటర్ గా మొదలై..యాక్టర్ గా మారారు. ఆయనకు సినిమా మీద మంచి అవగాహన ఉంది. తెలుగు అమ్మాయి శ్రీ గౌరి ప్రియ. నేను మారుతి దాదాపు ఆరేడుగురు తెలుగు అమ్మాయిలను పరిచయం చేశాం. తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేయాలని చెప్పడం వేరు చేయడం వేరు. మేము ఆచరణలో చూపిస్తున్నాం. శ్రీ ఇందులో రిలేషన్ షిప్ లో ఉన్న జంట మధ్య ఎలాంటి ఒడిదొడుకలు వచ్చాయి అనేది హార్ట్ టచింగ్ గా తెరకెక్కించారు. అన్నారు.



డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ - నా ఫ్రెండ్ ఉదయ్ ట్రూ లవర్ సినిమాకు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేస్తూ నాకు ఫోన్ చేసి ఈ సినిమా ట్రైలర్ బాగుంది చూడమని పంపాడు. అది నచ్చి మూవీ కూడా చూశాను. సినిమా చూస్తుంటే ఎంత రియలిస్టిక్ గా మూవీ చేశారనిపించింది. హీరోకు ప్రేమ కావాలి, అతని చుట్టూ ఉన్న పరిస్థితులకు సర్దుకుపోవడం కావాలి. ఈ రెండింటి మధ్య అతను పడే కాన్ ఫ్లిక్ట్ ఎంతో టచింగ్ గా ఉంటుంది. హీరోయిన్ శ్రీ గౌరి తెలుగు అమ్మా యి. ఆమె తమిళ్ డైలాగ్స్ చెప్పడం చూసి..ఎవరు ఈ అమ్మాయి అనుకున్నా. తెలుగు అమ్మాయి అని తెలుసి సర్ ప్రైజ్ అయ్యా. ఇప్పుడు వీళ్ల సినిమానే రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. తమిళంలో రిలీజ్ అవుతున్న ఫిబ్రవరి 9నే ట్రూ లవర్ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. అన్నారు.

### ఇండస్ట్రీ, ప్రింట్, వెబ్, టెలివిజన్ మీడియా కలిసి
# ఒకటిగా పని చేయాలి
## తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ - తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్



సంక్రాంతి సినిమాల విడుదలపై ఇప్పటికి కూడా కొనసాగుతున్న కొన్ని అంశాల గురించి అదేవిధంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు గిల్డ్ నుంచి కొంతమంది ప్రొడ్యూసర్ సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి ఇండస్ట్రీ గురించి చర్చించిన విషయాలు గురించి మాట్లాడటం జరిగింది. ఈ సమావేశంలో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్ రాజు గారు, తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ గారు, తెలుగు ఫిలిం ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్ గారు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టి. ప్రసన్నకుమార్ గారు, వై వి ఎస్ చౌదరి గారు, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సునీల్ నారంగ్ గారు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వివేక్ కూచిబొట్ల గారు మరియు ఏ కే ఎంటర్టైన్మెంట్స్ నుంచి రాజేష్ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్ రాజు గారు మాట్లాడుతూ : ఈరోజు ఈ ప్రెస్ మీట్ పెట్టడానికి కారణం ముఖ్యమైన విషయాలు మీడియా షేర్ చేద్దామని. సంక్రాంతి సినిమాల బరిలో నుంచి ఛాంబర్ కోరగానే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి టీ. జీ. విశ్వప్రసాద్ గారు వివేక్ గారు హీరో రవితేజ గారు ముందుకొచ్చి తమ రిలీజ్ డేట్ ని ఫిబ్రవరి 9కి మార్చుకో వడం జరిగింది. ఇప్పుడు అదే ఫిబ్రవరి 9కి భైరవకోన తమ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ముందు ఈ విషయం ఛాంబర్ నోటీస్ కి రాలేదు వచ్చిన వెంటనే ఏ కాంటైన్మెంట్స్ అనిల్ సుంకర గారితో, రాజేష్ గారితో మాట్లాడటం జరిగింది. వారు కూడా ఛాంబర్ వినతిని మన్నించి తమ డేట్ ని ఒక వారం రోజులు అంటే 16 ఫిబ్రవరికి మార్చుకోవడం జరిగింది. సంక్రాంతి అప్పుడు చాంబర్ వినతిని మన్నించి తమ డేట్ ని మార్చుకున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారికి ఇప్పుడు కూడా తమ డేట్ ని మార్చుకొని ఛాంబర్ వినితిని మన్నిస్తున్న ఏ కె ఎంటర్టైన్మెంట్స్ వారికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు. ఫిబ్రవరి 9కి రిలీజ్ అవుతున్న ఈగల్ కి ఎక్కువ శాతం థియేటర్స్ వచ్చేలాగా చూడడం జరుగుతుంది. అదే డేట్ కి యాత్ర 2 వాళ్ళు కూడా రిలీజ్ పెట్టుకున్నారు పొలిటికల్ ఇష్యూస్ మీద డేట్ ముందే ఫిక్స్ చేసుకోవడం వల్ల వాళ్లు డేట్ చేంజ్ చేసుకోవడానికి ఒప్పుకోలేదు. అదేవిధంగా ఒక తమిళ్ సినిమా రజనీకాంత్ గారి గెస్టోలు ఆక్ట్ చేసిన లాల్ సలాం కూడా రిలీజ్ అవుతుంది. ఇదే విషయాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వాళ్ళతో చర్చించినప్పుడు పర్లేదండి మా సినిమాతో రెండు సినిమాలు రావడం పెద్ద ఇబ్బంది కాదు అని చెప్పి వాళ్ళు అనడం చాలా ఆనందం అనిపించింది. ఫిబ్రవరి 9 కి ఈగల్ మేజర్ థియేటర్స్ లో రిలీజ్ అవుతుంది. ఇక రెండో విషయం తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ గిల్డ్ నుంచి కొంతమంది ప్రొడ్యూసర్స్ నిన్న సీఎం రేవంత్ రెడ్డి గారిని కలవడం జరిగింది. దాదావు 1. 15 నిమిషాలు సీఎం గారితో ఇండస్ట్రీ గురించి, ఇండస్ట్రీలో ఉన్న సమస్యలు గురించి చర్చించడం జరిగింది. దానికి సీఎం రేవంత్ రెడ్డి గారు సమస్యలే కాదు సమస్యల పరిష్కారాలు కూడా మీరే తీసుకురండి ప్రభుత్వాన్ని నుంచి ఏం సహాయం కావాలన్నా చేయడానికి మేము రెడీగా ఉన్నాము అని చెప్పడం చాలా ఆనందంగా అనిపించింది. ఉన్న సమస్యలన్నిటిమీద ఎల్లుండి ఈ సీ మీటింగ్ పెట్టుకుని దాంట్లో సమస్యలు అన్నిటికి పరిష్కారాలను తీసుకుని మళ్ళీ అతిత్వరలో సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి దీని గురించి వివరించడం జరుగుతుంది. సీఎం రేవంత్ రెడ్డి గారు స్పందించిన విధానం చాలా పాజిటివ్గా అనిపించింది. సీఎం రేవంత్ రెడ్డి గారు స్పందించిన విధానానికి ఆయనకు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలువుకుంటున్నాము. ఎల్లుండి ఈ సీ మీటింగ్ లో ఈ విషయాల గురించి అన్నిటిని చర్చించి ఫ్యూచర్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫ్యూచర్ జనరేషన్స్ కి ఒక మంచి బ్రిడ్జి వేయడానికి నిర్ణయించుకున్నాము అన్నారు.

### థియేటర్ నుంచి స్మైల్ తో బయటకు తెచ్చే
# హ్యాపీ ఎండింగ్
### నిర్మాత అనిల్ పల్లాల



యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్. ఈ చిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శక త్వం వహించారు. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్ గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా సినిమా హైలైట్స్‌ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు నిర్మాత అనిల్ పల్లాల.

- సిల్లీ మాంక్స్ అనేది కంటెంట్ క్రియేటింగ్ కంపెనీ. మేము 24 కిస్సెస్ సినిమా ద్వారా ప్రొడక్షన్ లోకి వచ్చాము. ఆ సినిమా యూత్ ఫుల్ మూవీ అయినా మంచి మెసేజ్ ఉంటుంది. అలాగే హ్యాపీ ఎండింగ్ సినిమాలోనూ యూత్ నచ్చేలా ఉంటూనే మెసేజ్ ఓరియెంటెడ్ గా నిర్మించాం. మిగతా ఇండస్ట్రీస్ లా సినిమా పరిశ్రమ ఒక ఇండస్ట్రీగా బయట ఇన్వెస్టర్స్ గుర్తించడం లేదు. మనం ఫిలిం ఇండస్ట్రీ అని పిలుచుకుంటాం. ఇక్కడ ఏటా 600 సినిమాలు రిజిస్టర్ అయితే మనకు 150 సినిమాలు మాత్రమే తెలుస్తుంటాయి. మిగతా 450 సినిమాలు ఏమవుతున్నాయనేది పెద్ద ప్రశ్న. ఈ సినిమాలన్నీ మేకింగ్ మీద అవగాహన లేకుండా థర్డ్ పర్సన్స్ ను నమ్మి నిర్మిస్తున్నారు. ఒక కొత్త హీరోపై కోటి రూపాయల్లో తీద్దామనుకునే సినిమా మూడు కోట్ల రూపాయల దాకా బడ్జెట్ వెళ్తోంది. దీని వల్ల ఆ సినిమా సక్సెస్ అయినా ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఇలా ఏటా 400 నుంచి 500 కోట్ల రూపాయలు కొత్త ప్రొడ్యూసర్స్ ఇక్కడ అవగాహన లేని కారణంగా నష్టపోతున్నారు. మా సంస్థ ఇలాంటి ప్రొడ్యూసర్స్ కు ప్రొడక్షన్ నుంచి రిలీజ్ వరకు ఒక బ్రిడ్జిలా ఉండేలా పనిచేస్తున్నాం. మేము నేషనల్, ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్ కు వెళ్తుంటాము. అక్కడ సినిమాలను గమనిస్తుంటాం. మేకింగ్, డిస్ట్రిబ్యూషన్, బిజినెస్ ఎలా చేస్తున్నారనే అంశాలపై స్టడీ చేశాం. సినిమాలకు ప్రమోషన్ యాక్టివిటస్ తో పాటు డిస్ట్రిబ్యూషన్ చేశాం. మా వింతగాథ వినుమా, జార్జిరెడ్డి సినిమాలు చేశాం. ఇప్పుడు హ్యాపీ ఎండింగ్ మూవీ ప్రాజెక్ట్ సెట్ చేసి అనుకున్న బడ్జెట్ లో కంప్లీట్ చేశాం. ఈ సినిమాకు ప్రీ రిలీజ్ బిజినెస్ ఉండదని మాకు అవగాహన ఉంది. కొత్త హీరో కాబట్టి రిలీజ్ తర్వాత మూవీకి వచ్చే రెస్పాన్స్ ను బట్టి బిజినెస్ చేయాలనుకున్నాం. 24 కిస్సెస్ సినిమాకు థియేట్రికల్ గా మాకు పెద్దగా వర్కవుట్ కాలేదు. కానీ యూట్యూబ్ లో మిలియన్స్ ఆఫ్ వ్యూస్ వచ్చాయి. మేము ఇతర భాషల్లో డబ్ చేస్తే అక్కడ కూడా చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రతి సినిమాకు ఒకే రకమైన ఆదాయం ఉండదు. ఒక్కో సినిమాకు ఒక్కోలా ప్రొడ్యూసర్స్ సేఫ్ అయ్యేలా ప్లాన్ చేయాలి.

### అంబాజీపేట మ్యారేజి బ్యాండులో
# ప్రతి క్యారెక్టర్ బ్యూటిఫుల్
### - హీరోయిన్ శివానీ నాగరం

సుహాస్ హీరోగా నటిస్తున్న అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయం అవుతోంది శివాని నాగరం. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 2న థియేటర్స్ ద్వారా గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీ హైలైట్స్ చెప్పింది హీరోయిన్ శివాని నాగరం.



- అంబాజీపేట మ్యారేజి బ్యాండు లాంటి మంచి మూవీతో టాలీవుడ్ లో అడుగుపెడుతుండటంఅదృాఎష్టంగా భావిస్తున్నా. ఒక పెద్ద బ్యానర్ లో మంచి టీమ్ ఉన్న సినిమాతో పరిచయం కావడం హ్యాపీగా ఉంది. ఎగ్జైటింగ్ గా, నెర్వస్ నెస్ కూడా ఫీలవుతున్నా. నేను ఈ సినిమా చూశాను కాబట్టి కాన్ఫిడెంట్ గా ఉన్నా... మీరంత చూసి ఇచ్చే రెస్పాన్స్ కోసం ఎగ్జైటింగ్ గా ఎదురుచూస్తున్నా. ఒక పెద్ద సినిమాలో యాక్టర్స్ గా మాకూ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. ఆ బాధ్యతతో నెర్వస్ నెస్ అనిపిస్తోంది. మా టీమ్ అంతా పూర్తిగా పాజిటివ్ గా ఉన్నాం. మాది హైదరాబాద్. ఈ సినిమా కోసం ఫస్ట్ టైమ్ మరో ఊరికి వెళ్లాను. షూటింగ్ అంతా హ్యాపీగా జరిగింది. 75 రోజుల పాటు అమలాపురం, అంబాజీపేట ..ఆ ప్రాంతంలో ఉన్నాం. ఈ మూవీలో నా క్యారెక్టర్ కు స్పెషల్ గా యాస ఏదీ ఉండదు. మామూలు తెలుగులోనే మాట్లాడుతుంటా. ఒక్కడో ఒక దగ్గర స్లాంగ్ తో డైలాగ్ చెప్పమనేవారు.
- ఈ సినిమాలో అవకాశం నాకు ఆడిషన్ ద్వారానే వచ్చింది. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు. నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటు న్నాం అని చెప్పారు. ఫస్ట్ డే షూట్ చేసే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయాను. ఒక మంచి స్క్రిప్ట్ తో హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తుండటం లక్కీగా అనిపించింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండులో నా క్యారెక్టర్ పేరు లక్ష్మి. ఇందులో కొన్ని ఎమోషనల్ సీన్స్ చేయడం ఛాలెంజింగ్ గా ఉండేది. అయితే మేము షూటింగ్‌కు ముందు నెల రోజుల పాటు బాగా ప్రిపేర్ అయ్యాను. ప్రతి డైలాగ్ నేర్చుకున్నా. సీన్స్ ఇంకా పర్ఫెక్ట్ గా చేయాలని ఉండేది. ఈ ప్రిపరేషన్ వల్ల సెట్ లో నటించడం కష్టమనిపించలేదు. రియల్ లైఫ్ లో నేను కూచిపూడి డ్యాన్సర్ ని. పిల్లలకు సంగీతం నేర్పిస్తుంటా. అయితే ఈ సినిమాలో పాట పాడటం, డ్యాన్సులు చేయడానికి అవకాశం దొరకలేదు. నెక్ట్ ఫిలింలో ట్రై చేస్తా. యాక్టింగ్ గురించి మొదట్లో తెలియదు. ట్రైనింగ్ తీసుకున్నా.
- సుహాస్ కలర్ ఫోటో మూవీకి నేషనల్ అవార్డ్ దక్కింది. ఆయనతో వర్క్ చేయడం హ్యాపీగా, కంఫర్ట్ గా ఉండేది. కో యాక్టర్స్ చేసే పర్ ఫార్మెన్స్ మన మీద కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. అలా సుహాస్ ను చూసి మేము ఇంకా బాగా నటించేవాళ్లం. నాకు డెబ్యూ మూవీ కాబట్టి సుహాస్ నుంచి మంచి సపోర్ట్ దొరికింది మన టాలీవుడ్ లో తెలుగు అమ్మాయిలకు ఇంకా గుర్తింపు దక్కుతుంది. ఇప్పుడు చాలా మంది వస్తున్నారు. తెలుగు అమ్మాయిలు తెలుగు సినిమాల్లో నటిస్తే చాలా అడ్వాంటేజెస్ ఉంటాయి. ఒక డైలాగ్ మార్చి సెట్ లో నాకు ఇస్తే భాష తెలుసు కాబట్టి వెంటనే చెప్పగలను. డైరెక్టర్ దుశ్యంత్ గారు అంబాజీపేట మ్యారేజి బ్యాండు కథలో ప్రతి ఒక్కరి క్యారెక్టర్ కు ఇంపార్టెన్స్ ఇచ్చారు. ఇందులో సుహాస్ తో పాటు నేను చేసిన లక్ష్మి క్యారెక్టర్ కు ఇంపార్టెన్స్ ఉంటుంది. అలాగే శరణ్య గారి పాత్ర బాగుంటుంది. ఈ కథ గురించి నేను ఎక్కువగా రివీల్ చేయలేను. సినిమాలోనే చూడాలి.
- హీరోయిన్ గానే కాదు కథలో కీలకంగా ఉండి నటిగా ప్రతిభ చూపించే అవకాశం ఉండే క్యారెక్టర్స్ కూడా చేయాలనుకుంటున్నాను. అవి కథలో అలా వచ్చి వెళ్లేవి కాకుండా ఇంపాక్ట్ ఉండే రోల్స్ అయితే ఓకే చెప్తా. ఏపీలో అంబాజీపేట మ్యారేజి బ్యాండు ప్రమోషనల్ టూర్ చేశాం. వైజాగ్, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి వంటి ప్రాంతాలకు వెళ్లాం. అక్కడి ప్రజలు చూపించిన అభిమానం మర్చిపోలేము. ఎంతో లవ్ చూపించారు. మా సినిమా టీజర్ కు వచ్చిన రెస్పాన్స్ చూసి ట్రైలర్ బాగా కట్ చేయాలనే ప్రెజర్ ఉండేది. ట్రైలర్ కు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. 4.4 మిలియన్ వ్యూస్ అంబాజీపేట మ్యారేజి బ్యాండు ట్రైలర్ దక్కించుకుంది. ట్రైలర్ రిలీజ్ లో ఆడియెన్స్ నా మీద చూపించిన అభిమానం నమ్మలేకపోయా. సినిమాలో నేను చేసిన లక్ష్మి క్యారెక్టర్ కు మంచి పేరు వస్తుందని ఆశిస్తున్నా.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.